


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పారు

- నర్సీపట్నం పర్యటన విఫలం
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి

8

# ఎమ్మెల్సీలకు మాస్టర్ ప్లాన్





- మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన
- రైతుసేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించండి
- భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రియ సాగు
- రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునీకరించండి
- రైతుకు లాభం.. ప్రజలకు ప్రయోజనం కల్పించాలి
- వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

2



3

## దార్శనికుడు రతన్ టాటా

❑ వర్ధంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి

## నెల్లూరు జిల్లాకు నేడు సీఎం

❑ విశ్వసముద్ర ఎథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్ ప్రారంభోత్సవం

3

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

- ❑ నవంబర్‌లో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో పరీక్ష
- ❑ డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కండి
- ❑ 11 జవహర్ నవోదయ విద్యాలయాల పనుల ప్రారంభానికి కార్యాచరణ
- ❑ విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు

4



❑ పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్



## మనమంతా టీడీపీ కుటుంబ సభ్యులం

- ◆ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం
- ◆ పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో వీరోచితంగా పోరాడిన నంబూరి శేషగిరిరావు
- ◆ ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేష్ హామీ
- ◆ కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి

3

ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు..

# త్వరలో పెండింగ్ రాయితీలు చెల్లింపు

- ◆ స్టార్టప్‌ల్లో దేశంలోనే అగ్రస్థానంలో రాష్ట్రం నిలవాలి
- ◆ నేడు కేబినెట్ ముందుకు క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ
- ◆ వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వెయ్యి సేవలు
- ◆ క్లస్టర్ వారీగా పరిశ్రమల స్థాపనపై దృష్టి
- ◆ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

3



ఓంక్యాప్ ద్వారా..

## లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు

- అదే మన లక్ష్యం
- అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి
- ఐటీఐల అభివృద్ధికి మిషన్ మోడ్‌లో చర్యలు
- స్కిల్ డెవలప్‌మెంట్ సమీక్షలో మంత్రి లోకేష్

3

## జగన్‌కు నిరసన సెగ!

- గో బ్యాక్ అంటూ దళితసంఘాల ఆందోళన
- డాక్టర్ సుధాకర్ మృతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- వైసీపీ నెవ్వర్ ఎగైన్ అంటూ ఫ్లెక్సీలు
- ఉత్తరాంధ్రలో జగన్ ఉత్తరకుమార ప్రగల్భాలు
- మొండిగోడల ముందు నిలబడి మాట్లాడి నవ్వులపాలు
- జనం లేక పర్యటన వెలవెల, జగన్‌లో తీవ్ర నిస్పృహ
- ఆయన పర్యటన రోజునే టీడీపీలోకి నర్సీపట్నం వైసీపీ నేతలు

7

50శాతం మెడికల్ సీట్లు..

## ప్రైవేటుకు కేటాయించింది జగన్ ప్రభుత్వమే

- పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా పెరుగుతాయి
- వాస్తవాలు వక్రీకరించి జగన్ దుష్ప్రచారం
- జగన్ పాలనలో మెడికల్ కాలేజీలు పునాదులకే పరిమితం
- పీపీపీ విధానంలో రెండేళ్లలోనే పూర్తి, విద్యార్థులకు అందుబాటులోకి 1750 సీట్లు
- ప్రజల ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సవాల్

5

## రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకి జగన్

- ❑ స్వార్థ రాజకీయం కోసం రాష్ట్రాన్ని, ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు
- ❑ డాక్టర్ కావాలనే పేద విద్యార్థుల కలలకు అడ్డుగా నిలుస్తున్నాడు
- ❑ ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా ఖర్చు చేయని జగన్
- ❑ ప్రైవేట్ కోటాకు 50శాతం మెడికల్ సీట్లు కేటాయించింది జగన్ ప్రభుత్వం కాదా?
- ❑ మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం

5

చైతన్యరథం

# ఎమ్సీలకు మాస్టర్ ప్లాన్

- మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన
- రైతుసేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించండి
- భూసారం పెంపుతో లాభసాటిగా సేంద్రీయ సాగు
- రాష్ట్రంలో రైతు బజార్లను ఆధునీకరించండి
- రైతుకు లాభం.. ప్రజలకు ప్రయోజనం కల్పించాలి
- వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈమేరకు రాష్ట్రంలోని 218 మార్కెట్ కమిటీల స్థలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గురువారం సచివాలయంలో వ్యవసాయశాఖ, అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సేద్యం మంత్రి కె అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ కార్పొరేషన్ ఛైర్మన్లు, ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఖరీఫ్ సాగు, రబీ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్ల తదితర అంశాలపై సమీక్ష జరిగింది. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో గ్రాస్ వాల్యూ అడిషన్‌పై సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే ఈనెల 11న ప్రధాని మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనపైనా సమీక్షలో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "రైతులకు లాభం రావాలి. వినియోగదారునికి ప్రయోజనం కలగాలి. ఈ విషయంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. రైతు బజార్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. పత్తికొండలో ఇటీవలికాలంలో టమాటో పంటకు ధర తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ పంటను రైతు బజార్లకు తరలించి.. వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలి. కోల్డ్ చైన్‌లాంటి వ్యవస్థలను ఉపయోగించుకుని టమాటో పంటలకు ధర తగ్గకుండా చూసుకోవాలి. రైతు బజార్లను ఆధునీకరించాలి. అర్బన్ ప్రాంతాల్లో రైతు బజార్ల ఆధునికీకరణకు భూమి ఎంతవరకు అవసరమవుతుందో అంచనా వేయాలి. రైతు బజార్లకు అనుసంధానంగా మొబైల్ రైతు బజార్లను ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించండి. మార్కెట్ కమిటీలను, రైతు బజార్లను అనుసంధానించే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. దీనిద్వారా నిధుల సమీకరణ చేపట్టి... వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన జరిగేలా చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఖాళీగావున్న స్థలాలను సద్వినియోగం చేసుకుంటూ కోల్డ్ చైన్, అగ్రి ప్రాసెసింగ్‌వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలి" అని సీఎం ఆదేశించారు.

## ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన

"రైతు సేవా కేంద్రాలను పునర్వ్యవస్థీకరించేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలి. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ఆధారపడిన రైతులకు సేవలందించేలా రైతుసేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి. రైతులకు వివిధ రకాల ప్రభుత్వ సేవలు అందించే విషయంలో రైతుసేవా కేంద్రాలే కీలక పాత్ర పోషించాలి. ఎక్కువ యూరియా వేస్తే ఎక్కువ పంట వస్తుందని..ఆదాయం వస్తుందని రసాయనఎరువులు, పురుగు మందులు ఎక్కువ వాడేస్తున్నారు. తద్వారా భూసారం క్షీణించడంతోపాటు వ్యాధులు సంక్రమిస్తున్నాయి. రసాయన ఎరువులు అధికంగా ఉపయోగించిన ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. మంచి పోషక విలువలు అందించటం ద్వారా భూసారం పెంచాలి. దాని ద్వారా ఉత్పాదకత పెంచాలి. 2026 ఖరీఫ్ సీజన్లో సేంద్రీయ సాగు పెంచేలా, ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణంతోపాటు ఆరోగ్య పరంగా, ఆర్థికంగా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఎలాంటి మార్పులు జరగాలన్నా... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తిస్థాయి అవగాహన ఉండేలా చూడాలి. భూసారం పెంచే పోషకాల విషయంలో లోపాలను సవరించి తదుపరి ప్రణాళికలు చేసుకోవాలి. దశలవారీగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి" అని సీఎం సూచించారు.

## రబీ సీజన్‌కు పక్కా ప్రణాళిక

"రబీ సీజన్ కోసం 23 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని సమీక్షలో అధికారులు వివరించారు. ఇప్పటికే జిల్లాలకు 41 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేశామన్నారు. పోర్టుల్లో 79,527 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలున్నాయన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."రబీ సాగు కోసం భూసార పరీక్షలు నిర్వహించి... డేటా ప్రకారం మైక్రో న్యూట్రియంట్స్ వేసుకునేలా రైతును ప్రోత్సహించండి. వచ్చే సీజన్‌కు భూసార పరీక్షలపై ఓ ప్రామాణిక విధానాన్ని రూపొందించండి. దుకాణాలు, రైతుసేవా కేంద్రాల వారీగా రికార్డులు నవీకరణ చేపట్టాలి. భూసార పరీక్షల రిపోర్టుల ఆధారంగా ఎకరాకు ఎంత ఎరువు వినియోగించాలో రైతులకు దిశా నిర్దేశం చేయాలి. యూరియా ఎవరు తీసుకున్నారనే విషయాన్ని పూర్తిస్థాయిలో రికార్డులు నిర్వహించాలి. రైతులు, కౌలు రైతులకు ఎంత యూరియా సరఫరా చేశారన్న అంశంపై రికార్డులు పక్కాగా ఉండాలి. సాగు విస్తీర్ణం ప్రకారం ఎరువుల సరఫరా జరగాలి. యూరియాను డైవర్ట్ చేసిన ఉదంతాలు ఇటీవల కాలంలో చూశాం. ఆధార్ ఆథంటికేషన్ చేసి ఎరువులసరఫరా జరగాలి. ఈ ఏడాది 90.91 లక్షల మెట్రిక్ టన్నులమేర పంట ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. 51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ లక్ష్యం. ఇది గత ఏడాదితో పోలిస్తే 44 శాతం అధికం. టార్పాలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలి" అని చంద్రబాబు చెప్పారు.

## ధన-ధాన్య కృషీ యోజన కింద రైతులకు కలిగే లాభాలపై అధ్యయనం

"హెడ్డీ బర్లీ పొగాకును రైతులు తక్కువ ధరకే అమ్ముకోకుండా చూడాలి. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు రైతులకు రూ.96 కోట్లు చెల్లింపు చేశాం. హెచ్డీ బర్లీ పొగాకు పంటకు మార్కెట్ ఉండేలా చూడాలి. దీనికోసం పంటను కూడా అవసరమైన మేరకు నియంత్రించుకోవాల్సిన అవసరముంది. నాలుగు జిల్లాల్లో పొగాకుకు క్రాప్ హాలిడే ప్రకటించండి. త్వరలో ప్రధాని ప్రారంభించబోయే ధన-ధాన్య కృషీ యోజన కింద ఏ పంటకు ఎక్కువ లాభం వస్తుందో చూసుకుని ఆ పంటలను ప్రోత్సహించాలి. పప్పు దినుసుల విషయంలో వందశాతం కొనుగోళ్లు చేస్తామని కేంద్రం చెబుతోంది. ఈ పథకంపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలి. రైతులకు ఎంతవరకు లబ్ధి చేకూరుతుందో చూడండి. గతంలో ఏపీకంటే కర్ణాటకలో సెరీకల్చర్ సాగు తక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు కర్ణాటక రాష్ట్రం... ఏపీకంటే 8 రెట్లు అధికంగా సెరీకల్చర్ రంగంలో ఉత్పత్తి చేస్తోంది. ఎందుకు ఈ స్థాయిలో గ్యాప్ వచ్చిందో విశ్లేషించండి. సిల్క్ ఉత్పత్తికి సంబంధించి యంత్రాలను ఎంఎస్ఎంఈలో పెట్టి.. వాటిని సబ్సిడీమీద సరఫరా చేసేలా చూడండి. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో అగ్రిటెక్‌పై కూడా పని చేస్తున్నాం. సెరీ కల్చర్ విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకోండి. పట్టు పురుగుల సాగు ఉండేచోట ఇతర పంటల సాగులో ఎరువుల వినియోగం తక్కువగా ఉండేలా చూడండి. వ్యవసాయ -సెరీకల్చర్ శాఖలు సమన్వయంతో పని చేయాలి. ప్రతీ పంటపైనా వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలి. రైతులకు వచ్చే పంట ఆదాయం, ఇతర ప్రత్యామ్నాయాలపై రీ-ఓరియంటేషన్ జరగాలి" అని ముఖ్యమంత్రి సూచించారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ప్రోత్సాహం

"ఉల్లి, టొమాటో, మిర్చి, మామిడి పంటల విషయంలో సాగు ఖర్చులు ఎంతవరకు ఉన్నాయో ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలి. ఆయా పంటలకు ధరలు తగ్గకుండా ప్రణాళికలు చేసుకోవాలి. టేబుల్ వెరైటీతోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పంపితే అసలు ధరలు పడిపోయి నష్టం వాటిల్లే అవకాశం ఉండదు. స్థానిక అవసరాలు, ఎగుమతులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఎంతమేర పంపించాలన్న దానిపై ముందస్తు ప్రణాళికలు ఉండాలి. అరటి పంటకు దేశీయంగానూ, విదేశాల్లోనూ పెద్దఎత్తున వినియోగం ఉంది. ఉద్యాన పంటలను దేశీయ మార్కెట్లతోపాటు ఎగుమతులు చేసేందుకు, లాజిస్టిక్స్ సవాళ్లు లేకుండా చూసుకోవాలి.వ్యవసాయ రంగంలో అనుబంధ ఉత్పత్తులుగా వచ్చే పుట్టగొడుగుల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలి. సర్క్యులర్ ఎకానమీలోకి పుట్ట గొడుగుల సాగును తీసుకురావాలి. రాష్ట్రంలో ఉన్న ఆవుల విసర్జితాలతో జీవామృతం తయారు చేసి ప్రకృతి వ్యవసాయానికి అనుసంధానించాలి. ఆవు పేడను దుబాయ్ దేశంలో ఖర్జూరపంటకు ఎరువుగా వినియోగిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూలీల వ్యయం తగ్గేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి. ప్లాంటేషన్, హార్వెస్టింగ్ మేనేజ్మెంట్ అనేదే పక్రృతి సేద్యంలో కీలకం. కాఫీ గింజలకు సోకిన బెరిబోరర్ తెగులు నివారణకు జీవామృతం వినియోగించాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

## జీలుగ, పట్టు ఉత్పత్తులను పరిశీలించిన సీఎం

సమీక్ష సమావేశంలో జీలుగు ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. గిరిజన ప్రాంతాల్లో తయారు చేసిన జీలుగు బెల్లాన్ని ముఖ్యమంత్రి రుచి చూశారు. అరకు కాఫీ తరహాలోనే జీలుగు ఉత్పత్తులను ప్రోత్సహించాలని సీఎం ఆదేశించారు. అటవీ ప్రాంతంలో వెదురు ఉత్పత్తుల విషయంలో దృష్టి సారించాలన్నారు. గిరిజన రైతులకు ఎక్కువ ఆదాయం లభించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వివిధ పంటలకు సంబంధించిన మద్దతు ధరలు ప్రకటిస్తూ ముఖ్యమంత్రి పోస్టర్ రిలీజ్ చేశారు. నాణ్యమైన పట్టుగూళ్లతో తయారు చేసిన ఉత్పత్తులను సీఎం చంద్రబాబు పరిశీలించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన వస్త్రాలను, బొకేలను రాష్ట్రానికి వచ్చిన అతిథులకు అందించే దిశగా ఆలోచన చేయాలని సీఎం సూచించారు. పట్టుగూళ్లతో తయారు చేసిన బొకేను మంత్రి అచ్చెన్నాయుడు అందించి.. మల్బరీ పట్టు వస్త్రాన్ని సీఎం చంద్రబాబుకు బహూకరించారు.





చైతన్యరథం

# ఓంక్యాప్ ద్వారా.. లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు

- అదే మన లక్ష్యం
- అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి
- ఐటీఐల అభివృద్ధికి మిషన్ మోడ్‌లో చర్యలు
- స్కిల్ డెవలప్‌మెంట్ సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఓం క్యాప్ ద్వారా రాబోయే అయిదేళ్లలో లక్ష బ్లూ కాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వలక్ష్యమని,ఇందుకు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు రూట్ మ్యాప్ రూపొందించి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి నారా లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... నర్సింగ్, వెల్డర్స్, ట్రక్కర్స్, బిల్డింగ్ వర్కర్లకు యూరప్‌తోపాటు జర్మనీ, జర్మనీ, ఇటలీల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. నర్సింగ్, ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యనభ్యసించిన యువతీయువకులకు ఆయా భాషల్లో శిక్షణ ఇచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి కేరళ మోడల్‌ను అధ్యయనం చేయాలన్నారు. యూరప్ జీసీసీల్లో డిమాండ్ ఉన్న ఉద్యోగాలపై దృష్టిసారించి, అందుకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఓంక్యాప్ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 2,774 మంది నర్సింగ్ అభ్యర్థులు విదేశీభాషల్లో శిక్షణ పొందుతున్నారని అధికారులు తెలిపారు. జర్మనీ, ఇతర విదేశీ భాషల్లో శిక్షణ కోసం DEFA, TELC (The European Language Certification) జర్మన్ లాంగ్వేజెస్ ఎసెస్‌మెంట్ సెంటర్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ఎంఓయూ చేసుకున్నట్లు చెప్పారు. నైపుణ్యం పోర్టల్‌పైనా మంత్రి లోకేష్ సమీక్షించారు. ఇందులో 23 విభాగాల డేటా బేస్‌ను ఇంటిగ్రేట్ చేసినట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో నెలకొని ఉన్న 4,639 భారీ, మధ్యతరహా పరిశ్రమలతో సంప్రదించి వారికి అవసరమైన విధంగా వర్క్ ఫోర్స్‌ను సిద్ధం చేయాలని సూచించారు. వచ్చేనెలలో పోర్టల్ ప్రారంభించే సమయానికి ఉద్యోగాలకు సంబంధించి సంపూర్ణ సమాచారాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని చెప్పారు.

మిషన్ మోడ్‌లో ఐటీఐల అభివృద్ధి

రాష్ట్రంలోని 83 ప్రభుత్వ ఐటీఐలను మిషన్ మోడ్‌లో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఐటీఐల్లో మౌలిక సదుపాయాలు, ఆధునీకరణ పనుల కోసం రూ.322 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఐటీఐలల్లో ప్రస్తుతం అడ్మిషన్లు పెరిగాయని, అయితే సిబ్బంది కొరత ఉన్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి మాట్లాడుతూ పీఎం వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన, పీఎం ఇంటర్న్ షిప్ ల్లో ఏపీని నెం.1గా నిలపాలన్నారు. ఐటీఐల్లో కరిక్యులమ్, టెస్టింగ్, ఇంటర్న్ షిప్, సర్టిఫికేషన్, ప్లేస్‌మెంట్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని సూచించారు. పీఎం సేతు పథకం కింద ఐటీఐల అప్ గ్రేడేషన్‌కు గల అవకాశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో 87 పాలిటెక్నిక్ లకు సంబంధించి 646 టీచింగ్, 2183 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మంత్రి దృష్టికి అధికారులు తెచ్చారు.

పాలిటెక్నిక్ కళాశాలలను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు దేశంలోని సక్సెస్ మోడల్‌ను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖపట్నం, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 3 హబ్‌లు, వాటిని అనుబంధంగా 13స్పోక్స్‌ల్లో ఐటీఐలను అభివృద్ధి చేయడానికి త్వరితగితిన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేష్ చెప్పారు. ఆర్సెలర్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్ అనుబంధ సంస్థ నామ్ టెక్ (New Age Makersμ Institute of Technology) రాష్ట్రంలో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఈఓ గణేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాకు నేడు సీఎం

**విశ్వ సముద్ర ఎథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్ ప్రారంభోత్సవం**

అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం అమరావతి సచివాలయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి నేరుగా నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఎడగాలి గ్రామానికి చేరు కుంటారు. అక్కడ నిర్మించిన నంద గోకులం లైఫ్ స్కూల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తారు. అక్కడికి సమీపంలోనే గోశాలకు హాజరై నంది పవర్ ట్రెడ్ మిల్ మిషిన్, నంద గోకులం సేవ్ ద బుల్ ప్రాజెక్టు, ఎడగాలిలో నూతనంగా నిర్మించిన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం సీఎం విజయవాడకు చేరుకుంటారు.

## దార్శనికుడు రతన్ టాటా

**వర్థంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి**



అమరావతి (చైతన్య రథం): రతన్ టాటా వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్మృతిపథాన ఆయనను గుర్తుచేసుకుని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "ఆయన పరిశ్రమల దిగ్గజం. కరుణామయ మానవతావాది. ఒక దార్శనికుడు. ఆయన వారసత్వం భవిష్యత్ తరాలకు శాశ్వతంగా స్ఫూర్తినిస్తుంది, మార్గనిర్దేశం చేస్తుంది' అని పేర్కొన్నారు.

## దేశానికి స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు

**- రతన్ టాటాకు మంత్రి లోకేష్ నివాళి**

అమరావతి (చైతన్యరథం): పద్మ విభూషణ్ రతన్ టాటా వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఆయనను స్మరించుకున్నారు. నిబద్ధతతో కూడిన ఆయన జీవితం, ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన నైజం అందరికీ ఆదర్శనీయమన్నారు. దేశానికి స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు.. మన మధ్య లేకున్నా ఆయన వారసత్వం మనకు మార్గనిర్దేశం చేస్తూనే ఉంటుందన్నారు.

# ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు.. త్వరలో పెండింగ్ రాయితీలు చెల్లింపు



- స్టార్టప్‌ల్లో దేశంలోనే అగ్రస్థానంలో రాష్ట్రం నిలవాలి
- నేడు కేబినెట్ ముందుకు క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీ
- వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వెయ్యి సేవలు
- క్లస్టర్ వారీగా పరిశ్రమల స్థాపనపై దృష్టి
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

ఉండవల్లి (చైతన్యరథం): ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు త్వరలోనే పెండింగ్ రాయితీలు చెల్లించేందుకు అవసరసమైన చర్యలు చేపట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై మంత్రి లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. స్టార్టప్‌ల వృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలి.. మరో రెండు నెలల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వెయ్యి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీపైనా సమావేశంలో చర్చించారు. శుక్రవారం జరిగే కేబినెట్ సమావేశంలో క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీని ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్, ఇన్నోవేషన్ సొసైటీ, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ పైనా సమావేశంలో చర్చించారు.

### పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఈడీబీ సమావేశంలో మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఆయా పెట్టుబడుల ప్రస్తుత స్థితిపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో గూగుల్, సత్వా, టీసీఎస్, ఏఎన్ఎస్ఆర్ వంటి కంపెనీలు త్వరితగతిన తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ వారీగా పరిశ్రమల స్థాపనపై అధికారులు దృష్టి సారించాలన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. ఇందుకు టాప్-100 డెవలపర్స్, ఐటీ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్ మెంట్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, ఎస్.పి మల్లికా గార్గ్, ఏపీఎస్ఎఫ్ఎల్ ఎండీ గీతాంజలి శర్మ, ఆర్టీఐహెచ్ సీఈవో పి.ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈవో సౌర్యమాన్ పటేల్, ఈడీబీ సీఈవో శశికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, జీఎం విజయ్ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

- నవంబర్‌లో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో పరీక్ష
- డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కండి
- 11 జవహర్ నవోదయ విద్యాలయాల పనుల ప్రారంభానికి కార్యాచరణ
- విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు
- పాఠశాల, ఇంటర్మీడియట్, కళాశాల విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ప్రతిఏటా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ ఏడాది నవంబర్ చివరివారంలో టెట్, 2026 జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్, మార్చిలో డీఎస్సీ పరీక్షల నిర్వహించి,టీచర్ పోస్టులను భర్తీ చెయ్యాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, కళాశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... టెట్, డీఎస్సీలకు అభ్యర్థులంతా సన్నద్ధం కావాలన్నారు. కొత్త డీఎస్సీ నిర్వహణ తర్వాత వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరేలా ప్రణాళిక అమలుచేయాలని సూచించారు. 2026 జనవరిలో నోటిఫికేషన్, మార్చిలో డీఎస్సీ, స్పెషల్ డీఎస్సీ నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలపై లక్ష్యసాధనకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, బేస్ లైన్ టెస్ట్ నిర్వహణకు విధివిధానాలు రూపొందించాల న్నారు. అధికారులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించి 423 విన్నపాలు తమ దృష్టికి రాగా,ఇప్పటికే 200 పరిష్కరించాం.. మిగిలిన విన్నపాలు విధానపరమైన, ఆర్థికపరమైన అంశాలకు సంబంధించినవని తెలిపారు.

### మెరుగైన ఫలితాలకు 100 రోజుల ప్రణాళిక

పదోతరగతి విద్యార్థులకు డిసెంబర్ కల్లా సిలబస్ పూర్తిచేసి, ఆ తర్వాత 100 రోజుల ప్రణాళిక ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషిచేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. 1నుంచి 5వ తగరతి వరకు పాఠ్యప్రణాళిక సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు.రాష్ట్రానికి కొత్తగా మంజూరైన 11 జవహర్ నవోదయ విద్యాలయాలకు సంబంధిం చిన పనులను త్వరగా ప్రారంభించేందుకు కార్యాచణ సిద్ధం చేయాలన్నారు. నవంబర్ 26వతేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఆ రోజున నిర్వహించనున్న స్టూడెంట్ అసెంబ్లీకి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ తోపాటు తాను కూడా హాజరవుతామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 78 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను మెరుగైన విద్యాప్రమాణాలపై అధ్యయనానికి సింగపూర్ పర్యట నకు పంపించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా సూచించారు. వచ్చే విద్యాసంవత్స రంలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం కింద అందించాల్సిన స్టూడెంట్ కిట్స్‌పై సమావేశంలో చర్చించారు. మధ్యాహ్న భోజన పథకా నికి సంబంధించి కడప స్మార్ట్ కిచెన్ మోడల్‌ను రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాల్లో అమలుచేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైస్కూళ్లలో కంప్యూటర్ ల్యాబ్‌లు, ఇతర కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలన్నారు.

### అత్యుత్తమంగా సెంట్రల్ లైబ్రరీ

అమరావతిలో రూ.100 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి సంబంధించి డిజైన్ కోసం హ్యాకథాన్ నిర్వహించి, బెస్ట్ మోడల్‌ను ఎంపిక చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల్లో లైబ్రరీల ఆధునీకరణకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల నుంచి రావాల్సిన లైబ్రరీ సెస్సును రాబట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇటీవల ప్రకటించిన షెడ్యూలుకు అనుగుణంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి.. మెరుగైన ఫలితాలను రాబట్టేందుకు వందరోజుల ప్రణాళికను అమలు చేయాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా హైస్కూల్ ప్లస్‌లను మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. త్వరలో ప్రారంభించబోయే కలలకు రెక్కలు పథకం విధివిధానాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు, కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్త, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, పబ్లిక్ లైబ్రరీస్ డైరెక్టర్ కృష్ణమోహన్, గ్రంథాలయ మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మనమంతా టీడీపీ కుటుంబ సభ్యులం



- కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం
- పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో వీరోచితంగా పోరాడిన నంబూరి శేషగిరిరావు
- ఆయన కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేష్ హామీ
- కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి

ఉండవల్లి (చైతన్యరథం): మనమంతా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులం అని, కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. కార్యకర్తలను నేరుగా కలిసి వారి సమస్యలను పరిష్కరిస్తున్న మంత్రి లోకేష్.. ఇటీవల గుండెపోటుతో మరణించిన పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేట్ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు కుటుంబ సభ్యులను గురువారం ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడారు. 2024 ఎన్నికల సమయంలో పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసంచేస్తుండగా టీడీపీ పోలింగ్‌ఏజెంట్ గాఉన్న శేషగిరిరావు వీరోచితంగా పోరాడి అడ్డుకున్నారు. దీంతో వైసీపీ శ్రేణులు దాడికిపాల్పడి ఆయనను తీవ్రంగా గాయ పరిచారు. ఇలాఉంటే రెండు నెలల క్రితం ఆయన గుండె పోటుతో మరణించారు. ఈ నేపథ్యంలో దివంగత శేషగిరిరావు సతీమణి కృష్ణవేణితో పాటు కుమారుడు, కుమార్తె, ఇతర కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకున్న మంత్రి లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

### మా అందరికీ స్ఫూర్తిగా నిలిచారు

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో నంబూరి శేషగిరిరావు చాలా గట్టిగా పోరాడి మా అందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తామంతా శేషగిరిరావు కుటుంబానికి అండగా ఉంటామని, కుటుంబ బాధ్యతను వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

# బార్బడోస్ పార్లమెంట్‌లో అయ్యన్నపాత్రుడికి అరుదైన గౌరవం

బార్బడోస్ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు బార్బడోస్‌లో పర్యటించారు. గురువారం ఆయన బార్బడోస్ పార్ల మెంట్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం మేరకు బార్బడోస్ పార్లమెంట్ దిగువ సభ అయిన 'హౌస్ ఆఫ్ అసెంబ్లీ' స్పీకర్ స్థానంలో అయ్యన్న పాత్రుడు ఆసీనుల య్యారు. ఈ స్పీకర్ కుర్చీకి భారత దేశంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. 1966లో బార్బడోస్ స్వాతంత్ర్యం పొంది నప్పుడు, అప్పటి భారత ప్రభుత్వం బహుమతిగా,అందంగా చెక్కిన ఈ కుర్చీని బార్బడోస్‌కు అందించింది.



## ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య వైభవాన్ని
# చాటిచెప్పిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



బ్రిడ్జ్‌టౌన్, బార్బడోస్ (చైతన్యరథం): భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పటిష్టమైనదని, ప్రజలే సార్వభౌములని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరుగుతున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భాగంగా గురువారం జరిగిన "పార్లమెంటరీ స్క్రూటినీ ఫర్ ఇంప్రూవ్డ్ డెమోక్రసీ" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, 75 సంవత్సరాలుగా భారతదేశం గణతంత్ర రాజ్యంగా విజయవంతంగా కొనసాగడంలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే పాలకులు.. అనే స్ఫూర్తితో రూపొందించబడిన భారత రాజ్యాంగమే తమ ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు. భారత ఎన్నికల వ్యవస్థ గొప్పతనాన్ని వివరిస్తూ, దేశంలో జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత 18 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు 8 సార్లు ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చారు. ఇది భారత ఓటరుకున్న శక్తికి, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని స్పీకర్ అన్నారు. భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులకు లోనవుతూ, వందకు పైగా సవరణలతో మరింత పరిణతి చెందిందని తెలిపారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ రాజ్యాంగ ఆధిక్యతను గౌరవిస్తాయని, ప్రజలే నిజమైన యజమానులని స్పష్టం చేశారు. తన ప్రసంగంలో దివంగత నేత నందమూరి తారక రామారావు చెప్పిన "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనే మాటలను, మహాత్మా గాంధీ చెప్పిన ప్రజాస్వామ్య సూక్తులను స్పీకర్ ఉటంకించారు. ప్రజాప్రతినిధులు తమ ఆస్తులు, అప్పులను స్వచ్ఛందంగా ప్రకటించే పద్ధతిని తప్పనిసరి చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు, స్పీకర్లు పాల్గొన్నారు.

# 50శాతం మెడికల్ సీట్లు.. ప్రైవేటుకు కేటాయించింది జగన్ ప్రభుత్వమే

- పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా పెరుగుతాయి
- వాస్తవాలు వక్రీకరించి జగన్ దుష్ప్రచారం
- జగన్ పాలనలో మెడికల్ కాలేజీలు పునాదులకే పరిమితం
- పీపీపీ విధానంలో రెండేళ్లలోనే పూర్తి, విద్యార్థులకు అందుబాటులోకి 1750 సీట్లు
- ప్రజల ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సవాల్



అమరావతి (చైతన్యరథం): మెడికల్ కాలేజీల విషయంలో జగన్‌రెడ్డి కుట్ర ప్రకారం అసత్య ప్రచారం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌కు దమ్ముంటే ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు జగన్‌రెడ్డికి 18 ప్రశ్నలు సంధించారు.

1. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ జీ.ఓ.నెం: 107, 108,133 లను విడుదల చేసింది జగన్ ప్రభుత్వం కాదా?
2. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చుపెట్టలేదు?
3. ఖర్చుచేసిన రూ.1550కోట్లు మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వ నిధులు మాత్రమే కాదా?
4. జగన్ పాలనలో నాలుగేళ్లలో నిర్మాణాలు పూర్తయింది కేవలం 18 శాతం మాత్రమే కాదా? ఈ తీరులో కూటమి ప్రభుత్వం పనిచేస్తే 17 కాలేజీల నిర్మాణాలు పూర్తి కావడానికి 15 ఏళ్లు పడుతుందనేది వాస్తవం కాదా?
5. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లపాటు సాగితే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం లేదా? అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా?
6. జగన్ ప్రభుత్వ విధానం కన్నా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానం వల్ల మన రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయనేది నిజం కాదా? అలాగే ప్రైవేట్ కోటాలో కూడా మరో 110 సీట్లు పెరిగి మొత్తం 220 సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా వస్తాయనేది వాస్తవం కాదా?
7. పీపీపీ పద్ధతిలో కూడా ఇప్పటిలాగే 50శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేస్తారనేది నిజం కాదా? ప్రభుత్వ ఫీజు మాత్రమే ఉంటుందనేది వాస్తవం కాదా?
8. పీపీపీ విధానంలో అయితే రాబోయే రెండేళ్లలో కాలేజీల నిర్మాణాలు జరిగి అందులో 1750 సీట్లు త్వరగా మన విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయనేది నిజం కాదా?
9. కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలో నిర్మిస్తున్నది నిజం కాదా? అలాగే అనేక రాష్ట్రాల్లో పీపీపీ విధానం అమలవుతోంది కదా?
10. గత చంద్రబాబు పాలనలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్లు పీపీపీ విధానంలో నిర్మించారు, 33 ఏళ్లు పూర్తి అయినందున అది నేడు ప్రభుత్వ పరమైంది నిజం కాదా?
11. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా?
12. జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటున్నది వాస్తవం కాదా? ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు కోతలు పడవా? ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని, రోడ్లు వేయలేని స్థితి రాదా? ఇలా రాష్ట్రాన్ని దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర?
13. 1995- 2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్ కొక ఇంజనీరింగ్ కాలేజీ పెట్టడం వలనే కదా నేడు రాష్ట్రంలో డాక్టర్ల కొరత లేకుండా ఉంది. అలాగే ప్రతి నలుగురు ఎన్.ఆర్.ఐలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే అది ఆనాడు చంద్రబాబు తీసుకున్న మంచి నిర్ణయం వల్లనే కాదా?
14. నేడు ఏపీలో 18 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, మరో 18 ప్రైవేట్ మెడికల్ కాలేజీలతో సమతూకంగా ఉందంటే అది చంద్రబాబు అనుసరించిన హైబ్రిడ్ విధానం వల్లనే కాదా?
15. చైనా, వియత్నాం హైబ్రిడ్ విధానం అమలు పరచడం వల్ల ఆ దేశాలు నేడు పముఖ ఆర్థిక శక్తులుగా ఎదిగాయి. క్యూబా, నార్త్ కొరియా దేశాలు పిడివాదం వల్ల, హైబ్రిడ్ విధానం అవలంబించక పోవడం వల్ల వెనకబడి పోయింది వాస్తవం కాదా?
16. మెడికల్ కాలేజీల పేరుతో జగన్ చేస్తున్న దుష్ప్రచారం రాజకీయ స్వార్థ ప్రయోజనాలకే గాని రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదనేది వాస్తవం కాదా?
17. నీతి ఆయోగ్ రిపోర్ట్ ప్రకారం వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014-19)లో 4 వస్థానంలో ఉన్న ఏపీని, జగన్ పాలన (2019- 24)లో 10వ స్థానానికి దిగజారింది వాస్తవం కాదా?
18. చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీని స్థాపించలేదని జగన్ ముఠా చేసే ప్రచారం పచ్చి అబద్ధం కాదా? చంద్రబాబు, ఎన్టీఆర్ పాలనలో ఉమ్మడి, నవ్యాంధ్రలో 28 మెడికల్ కాలేజీలు స్థాపించింది నిజం కాదా? చంద్రబాబు సంకల్పం హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం అనేది బహిరంగ సత్యం కాదా?

# రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకి జగన్

అమరావతి (చైతన్యరథం): ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి నిలువెత్తు నిదర్శనమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండి పడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ అరాచక పాలనను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేర న్నారు. జగన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకి. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు. పేద విద్యార్థుల కలలు నిజం కాకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు. కానీ, ఈసారి ప్రజలు మోసపోరు. నిజం వెలుగులోకి వచ్చిందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగు పర్చేందుకు, వైద్య విద్యా అవకాశాలను విస్తరించేందుకు పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ పీపీపీ విధానం ప్రజలకు మేలు చేసే, వైద్య రంగం అభివృద్ధికి దోహదం చేసే మంచి ఆలోచన అన్నారు. అయితే, ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఈ విధానాన్ని కూడా జగన్ వ్యతిరేకించడం విచారకరమని మంత్రి విమర్శించారు.ప్రజలకు మేలు చేసే ఏ కార్యక్రమాని కైనా జగన్ వ్యతిరేకిస్తారు. పీపీపీ మోడల్ అనేది ప్రపంచవ్యాప్తంగా విజయవంత మైన నమూనా. ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా వస్తే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయి అని చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా ఒక రాజకీయ డ్రామా అని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండి పడ్డారు. జగన్‌రెడ్డి పర్యటనల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం ఉండదు, డ్రామా మాత్రమే ఉంటుంది. ఒకపక్క జగన్ నర్సీపట్నం వస్తుంటే.. మరోపక్క వైసీపీ పార్టీ నేతలు ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. వైసీపీకి చెందిన మాజీ చైర్పర్సన్, వైస్ చైర్మన్ తో సహా మరో 1000 మంది వైసీపీ పార్టీ వారు తెదేపాలో చేరారని తెలిపారు.

- స్వార్థ రాజకీయం కోసం రాష్ట్రాన్ని, ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు
- డాక్టర్ కావాలనే పేద విద్యార్థుల కలలకు అడ్డుగా నిలుస్తున్నాడు
- ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా ఖర్చు చేయని జగన్
- ప్రైవేట్ కోటాకు 50శాతం మెడికల్ సీట్లు కేటాయించింది జగన్ ప్రభుత్వం కాదా?
- మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం



### ప్రజలను తప్పుదారి పట్టించేలా..

జగన్ పాలనలో మెడికల్ కాలేజీల పేరుతో కోట్ల రూపాయలు వృథా అయ్యాయి. కాని, ఫలితం మాత్రం శూన్యం. ఇకనైనా జగన్ మేల్కొని, ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం ప్రతి అడుగూ ఆలోచనాత్మకంగా వేస్తోందని మంత్రి తెలిపారు. పీపీపీ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ అధునాతన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణ విషయంలో జగన్ రెడ్డి చేస్తున్న అబద్ధాలు, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను మంత్రి వివరించారు. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా? జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కుంటున్నది వాస్తవం కాదా? ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు కోతలు పడవా? ఉద్యోగులకు జీతాలు చెల్లించని స్థితి రాదా? రోడ్లు వేయలేని స్థితి రాదా? ఇలా దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర చేస్తున్నాడని మంత్రి మండిపడ్డారు.

### జగన్ హయాంలోనే 50 శాతం సీట్లు ప్రైవేటుకు

50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటు వారికి కేటాయించింది జగన్ ప్రభుత్వం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ప్రజల కోసం మేలు చేసే పీపీపీ విధానాన్ని విమర్శించటం జగన్‌కు తగదు. పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయి, అదే కాకుండా మరో 110 సీట్లు ప్రైవేట్ కోటాలో కూడా పెరిగి మొత్తం 220 సీట్లు విద్యార్థులకు లభిస్తాయి ఇది వాస్తవం అని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ. నెం. 107, 108, 133 ప్రకారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు ప్రైవేటు కోటాకు కేటాయించారని గుర్తుచేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ధనాన్ని ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. రూ.1550 కోట్లు ఖర్చయినవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే. నాలుగేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసింది కేవలం 18 శాతం మాత్రమే. ఇదే జగన్ పాలనా సామర్థ్యం అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లు గడిస్తే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం లేదా? అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా? అని జగన్ ను ప్రశ్నించారు.

### వైద్యరంగంపై జగన్ నిర్లక్ష్యం

జగన్ పాలనలో ఆక్సిజన్ లేక చనిపోయిన రోగులు, ఎలుకలు కొరికిన శిశువులు, మందులు లేని ఆసుపత్రులు ఇవన్నీ వైసీపీ నిర్లక్ష్య పాలనకు నిదర్శనం. ఇంత దారుణం వైద్య చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేసే జగన్‌కు ఈ రాష్ట్రంలో స్థానం లేదని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే ప్రాజెక్టులు ఆపడం, లూటీ చేయడం, అబద్ధాలు చెప్పడం. చంద్రబాబు విజన్ వల్ల వైద్యుల కొరత లేకుండా ఉంది. జగన్ మిషన్ వల్లే భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. పీపీపీ మోడల్ అంటే ప్రగతి - వైసీపీ అబద్ధాల మోడల్ అంటే ప్రళయం అని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. పీపీపీ విధానం పేద విద్యార్థులకు మేలు చేసే విధానం అని, కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తున్నారని తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు జేగురుపాడు విద్యుత్ ప్లాంట్‌ను పీపీపీ విధానంలో నిర్మించారు అది నేడు ప్రభుత్వ పరమైందని గుర్తుచేశారు. అదే విజన్, అదే ఆలోచనతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి వివరించారు.

## నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను..
# దేశానికే రోల్ మోడల్‌గా మారుస్తాం

- రూ. 8.4 కోట్లతో 200 షాపులు మంజూరు చేసిన ప్రభుత్వం
- తొలి విడతలో 30 కంటైనర్లలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన 120 షాపులు
- అత్యాధునిక టెక్నాలజీతో రూపుదిద్దుకున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్
- పురపాలక మంత్రి నారాయణ వెల్లడి
- పీ-4 లో భాగంగా 120 మంది మహిళా వ్యాపారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు వంతున మంత్రి నారాయణ ఆర్థిక సహాయం

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చి దిద్దమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్ట ణాభివృద్ధిశాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని మైపాడు గేట్ ప్రాంతంలోని స్మార్ట్‌స్ట్రీట్ బజార్‌లో ఏర్పా టు చేసిన 120 కంటైనర్ షాప్ లను మంత్రి గురువారం పరిశీలించి మహిళా వ్యాపారులతో మాట్లాడారు. తమ కల సాకారం చేస్తూ స్మార్ట్ స్ట్రీట్ బజార్‌ను ఏర్పాటు చేసిన మంత్రి నారాయణకు మహిళా వ్యాపారులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి స్మార్ట్ స్ట్రీట్ బజార్ ముస్తాబయిందన్నారు. స్మార్ట్ స్ట్రీట్‌లో రూ. 8.4 కోట్లతో 200 షాపులను ప్రభుత్వం మంజూరు చేసిందని, తొలివిడతలో 30 కంటైనర్లలో 120 షాపులు సిద్ధం చేశామని చెప్పారు. మొత్తం ఐదు మున్సిపాలిటీల్లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ స్ట్రీట్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో తొలుతగా నెల్లూరులోని స్మార్ట్ స్ట్రీట్ బజార్లో



120షాప్‌లు ప్రారంభమవుతున్నాయన్నారు. ఒక్కో షాపుకి నాలుగు లక్షలు ఖర్చు అవుతుండగా... అందులో రెండు లక్షల వ్యయాన్ని కార్పొరేషన్, మెప్మాలు భరిస్తాయని తెలిపారు. మిగిలిన రెండు లక్షల్లో కంటైనర్‌కి లక్షన్నర రూపాయలు,పెట్టుబడి సాయం కింద మరో రూ.50వేలు కేవలం రూపాయి వడ్డీకే లోన్ ఇప్పించి ప్రోత్సహిస్తున్నా మని చెప్పారు. ఆ రెండు లక్షల్లో కూడా పీ-4 పథకంలో భాగంగా 120మంది లబ్ధిదారుల్లో ప్రతి ఒక్కరికీ లక్ష రూపాయలు తన సొంత నిధుల నుండి మొత్తం కోటీ 20లక్షల రూపాయలు ఆర్థికసాయం కింద అందచేస్తున్నా నని మంత్రి తెలియజేశారు. నెల్లూరు స్మార్ట్ స్ట్రీట్‌పై ప్రతిపక్షాలు ఎన్నో విమర్శలు చేశాయని, చేస్తున్నాయని మంత్రి ఖండించారు. అన్నిటినీ తట్టుకుని స్మార్ట్ స్ట్రీట్‌ను విజయవంతం చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లామని చెప్పారు. దేశంలోనే ఈస్మార్ట్ స్ట్రీట్‌ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.స్మార్ట్ స్ట్రీట్‌లో టెక్నాలజీదే పెద్ద పాత్ర అన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఈ -పోల్స్‌కి సీసీ కెమెరాలున్నాయని, వైఫై సౌకర్యం ఉందన్నారు. ఏదైనా ప్రకటన చేయాలంటే స్పీకర్లు కూడా ఉన్నాయని తెలిపారు. లైటింగ్ పోల్స్ కూడా ఇవేనన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రతీదీ టెక్నాలజీ పరంగా అత్యున్నతస్థాయిలో ఉందని మంత్రి సంతోషం వ్యక్తంచేశారు. వ్యాపారంలో మెళకువలు నేర్పేందుకు మెప్మా మహిళలకు శిక్షణ కూడా ఇచ్చారన్నారు. చెన్నైలోని బర్మా బజారుకు తీసుకెళ్లి వ్యాపారాలపై అవగాహనకూడా కల్పించామని తెలిపారు.



# ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం అవసరం



- పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్
- ఘనంగా ప్రారంభమైన లీప్ క్రికెట్ టోర్నమెంట్
- 16 జట్లతో నాన్ టీచింగ్ సిబ్బందికి టోర్నమెంట్

ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం అవసరమని, ఉద్యోగ, కుటుంబ బాధ్యతల్లో భాగంగా ఒత్తిడి గురవ్వకుండా ఉండాలని, పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి డాక్టర్స్ క్రికెట్ గ్రౌండ్‌లో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో లీప్ క్రికెట్ టోర్నమెంట్ - 2025 గురువారం ఘనంగా ప్రారంభమైంది. అన్ని జిల్లాల పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష నాన్ టీచింగ్ సిబ్బందికి 'లీప్ క్రికెట్ టోర్నమెంట్-2025' నిర్వహిస్తున్నారు. ఐదు రోజుల పాటు జరగనున్న ఈ పోటీల్లో 16 జట్లు పాల్గొంటున్నాయి. తొలుత పతాకావిష్కరణ అనంతరం అన్ని జట్లతో గౌరవ వందనం స్వీకరించారు. ఆయా జట్లకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీ విజయ్ రామరాజు, సమగ్ర శిక్ష ఎస్పీడీ బీ శ్రీనివాసరావు, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జీ గణేశ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ.. ఇటీవల విద్యాశాఖలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ, బదిలీలు, పదోన్నతులు విజయంతం చేయడానికి నాన్ టీచింగ్ సిబ్బంది ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. ఈ నేపథ్యంలో సిబ్బందికి మానసికోల్లాసాన్ని కలిగించేందుకు క్రీడలు నిర్వహిస్తున్నా మని, ఈ ఆటలను స్పోర్టివ్‌గా, పాజిటివ్‌గా తీసుకోవాలన్నారు. అన్ని శాఖలకు మించి విద్యాశాఖ సిబ్బంది కృషి చేయడం వలనే ఎన్నో విద్యా సంస్కరణలు సక్రమంగా అమలు చేయగలిగామని అన్నారు. ఈ దిశగా విద్యాశాఖకు కీర్తి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ పోటీలను ప్రతి ఏటా నిర్వహించాలను కుంటున్నామన్నారు.

### విద్యాశాఖామంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు

విద్యాశాఖ అమలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న సిబ్బందికి, క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారు లకు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ శుభాంకాక్షలు తెలిపారని కోన శశిధర్ పేర్కొన్నారు. కాగా తొలి రోజు పోటీల్లో సమగ్ర షార్క్స్, ఈస్ట్ గోదావరి టైటాన్స్ జట్లు తలపడ్డాయి.

### పాల్గొంటున్న జట్లు ఇవే...

1. CSE WARRIORS
2. SAMAGRA SHARKS
3. DGE INDIANS
4. SRIKAKULAM SUNRISERS
5. VIZIANAGARAM KINGS
6. VISAKHAPATNAM GLADIATORS
7. EAST GODAVARI TITANS
8. WEST GODAVARI BULLS
9. KRISHNA ROYALS
10. GUNTUR TIGERS
11. PRAKASAM LIONS
12. NELLORE KNIGHT RIDERS
13. KADAPA SUPER KINGS
14. CHITTOR CHEETAHS
15. ATP EAGLES
16. KURNOOL SUPER GAINTS

### జగన్‌కి క్విడ్ ప్రోకో గురించి తప్ప..
## పీపీపీ అర్థం కూడా తెలియదు

- హైకోర్టు సమర్థించినా వితండవాదం
- విద్యార్థుల మృతి పైనా నీచ రాజకీయాలు సిగ్గుచేటు
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): జగన్‌కి క్విడ్ ప్రోకో తప్ప పీపీపీ అంటే అర్థం కూడా తెలియదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల



వీరాంజనేయస్వామి ఎద్దేవా చేశారు. పీపీపీ మోడల్‌ని హైకోర్టు సమర్థించినా జగన్ మాత్రం వితండవాదం చేస్తున్నారని ఒక ప్రకటనలో మంత్రి డా. స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఏం చేసినా ప్రజల మేలు కోసమే చేస్తారన్నారు. మెడికల్ కాలేజీలకు ఏడాదికి వెయ్యి కోట్లు కూడా ఖర్చు చేయలేరా అని జగన్ అంటున్నారు. మరి 5 ఏళ్ల వైసీపీ పాలనలో మెడికల్ కాలేజీలకు కేంద్రం ఇచ్చిన నిధులు తప్ప ఒక్క రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చు చేయలేదు? అధికారంలో ఉన్నన్నాళ్లు ప్రజలను దగ్గరకు రానివ్వకుండా పరదాలు కట్టుకొని తిరిగిన జగన్ నేడు ప్రజోద్ధారకుడిలా మాట్లాడడం సిగ్గుచేటు. కురుపాం గురుకుల విద్యార్థుల మృతిపైనా జగన్ నీచ రాజకీయాలు చేయడం దారుణం. జగన్ తప్పుడు రాజకీయాలు ఇకనైనా మానుకోవాలని మంత్రి డా. స్వామి హితవు పలికారు.

# జగన్‌కు నిరసన సెగ!

- గో బ్యాక్ అంటూ దళితసంఘాల ఆందోళన
- డాక్టర్ సుధాకర్ మృతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- వైసీపీ నెవ్వర్ ఎగైన్ అంటూ ఫ్లెక్సీలు
- ఉత్తరాంధ్రలో జగన్ ఉత్తరకుమార ప్రగల్భాలు
- మొండిగోడల ముందు నిలబడి మాట్లాడి నవ్వులపాలు
- జనం లేక పర్యటన వెలవెల, జగన్‌లో తీవ్ర నిస్పృహ
- ఆయన పర్యటన రోజునే టీడీపీలోకి నర్సీపట్నం వైసీపీ నేతలు



నర్సీపట్నం (చైతన్యరథం): నర్సీపట్నం పర్యటనలో జగన్‌రెడ్డికి నిరసన సెగ తగిలింది. జగన్ పర్యటనను నిరసిస్తూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో దళిత సంఘాలు ఆందోళన చేపట్టాయి. పట్టణంలోని కూడలిలో దళిత నేతలు, ఆయా సంఘాల ప్రతినిధులు మానవహారంగా ఏర్పడి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ హయాంలో మత్తు వైద్యుడు డాక్టర్ సుధాకర్‌కు జరిగిన అవమానాలు, వేధింపులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు ఆయనను మానసికంగా వేధించి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారని దళిత సంఘాలు ఆరోపించాయి. సుధాకర్ మృతికి గత జగన్ ప్రభుత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఒక దళిత మేధావికి జగన్ రెడ్డి చేసిన సన్మానం ఇది, జగన్ రెడ్డి ప్రభుత్వంతో పోరాడి అలసిపోయి ఆగిన దళిత గుండె.. అంటూ డాక్టర్ సుధాకర్ ఫొటోలతో ఉన్న ప్లకార్డులను దళిత నేతలు ప్రదర్శించారు. జగన్ గోబ్యాక్ అంటూ నినదించారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత నేతలు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.

## పలు చోట్ల ఫ్లెక్సీలు

దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్‌ను మాస్క్ అడిగినందుకు వేధించి చనిపోయేలా చేసిన వ్యవహారం వైసీపీని వెంటాడుతోంది. జగన్ రెడ్డి.. నర్సీపట్నం సమీపంలోని మాకవరపాలెం మెడికల్ కాలేజీ పరిశీలనకు వెళ్తున్న సమయంలో ఆయన వెళ్లే మార్గంలో, నర్సీపట్నంలో పలుచోట్ల డాక్టర్ సుధాకర్ ఫొటోతో పెద్దఎత్తున ఫ్లెక్సీలు వెలిశాయి. డాక్టర్ సుధాకర్ విషయంలో చేసిన ఘోరానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వైసీపీ నెవ్వర్ ఎగైన్ అనే హ్యాష్ ట్యాగ్ ఇచ్చారు. మాస్క్ ఇవ్వలేక హత్యలు చేసినవాళ్లు మెడికల్ కాలేజీల గురించి మాట్లాడటమా? ప్రజలూ.. తస్మాత్ జాగ్రత్త.. అంటూ ముద్రించిన ఫ్లెక్సీలను పట్టణంలోని పలుప్రాంతాల్లో దళితసంఘాలు ఏర్పాటు చేశాయి.




## దళిత డాక్టర్‌పై క్రూరత్వం

దళిత వైద్యుడు అయిన సుధాకర్ నర్సీపట్నం ఆస్పత్రిలో పని చేసేవారు. కరోనా సమయంలో మాస్కులు ఇవ్వడం లేదని ఓ సమావేశంలో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వీడియో బయటకు రావడంతో ఆయనను జగన్ ప్రభుత్వం అత్యంత ఘోరంగా అవమానించి తీవ్రమైన వేధింపులకు గురిచేసింది. విశాఖలో అప్పట్లో ఉన్న పోలీసులు కూడా జగన్ ప్రభుత్వ ఆదేశాలతో ఆయనను ఎంతగానో హింసపెట్టారు. ఆయనపై నిఘా పెట్టి ఓ సారి బ్యాంకుకు వెళ్తున్న సమయంలో నడిరోడ్డుపై నిలిపేసి .. దుస్తులు విప్పదీసి.. చేతులు వెనక్కి కట్టి అత్యంత దారుణంగా అవమానించారు. అప్పట్లో డాక్టర్ సుధాకర్‌తో జగన్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా దుమారం రేగింది. చివరికి ఆయనకు పిచ్చి అని ముద్రవేసి పిచ్చాసుపత్రిలో కూడా చేర్పించారు. తర్వాత సుధాకర్ ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికీ డాక్టర్ సుధాకర్ ఘటన గుర్తుకు వస్తే జగన్ రెడ్డి క్రూరత్వం కూడా అందరికీ గుర్తుకు వస్తుంది. దళిత సంఘాలు కూడా అదే విషయాన్ని ప్రశ్నించాయి. ముందు డాక్టర్ సుధాకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి.

## రోజుకో డ్రామా

మెడికల్ కాలేజీలను అమ్మేస్తున్నారనే అసత్య ప్రచారంతో జగన్‌రెడ్డి రోజుకో డ్రామా ఆడుతున్నారు. నర్సీపట్నం మెడికల్ కాలేజీని పరిశీలించి.. తాను పునాదుల్లో వదిలేసిన ఆ కాలేజీని రాష్ట్ర ప్రజలకు చూపించి నవ్వులపాలయ్యారు. అదే సమయంలో మెడికల్ కాలేజీ మాత్రం మొండిగోడలతో ఉంది..కానీ రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ మాత్రం సిద్ధమయింది.. అంటూ ఆయన విశాఖలో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను జనం గుర్తుచేసుకున్నారు. మాకవరంపాలెం మెడికల్ కాలేజీకి 2021 మేలో జగన్ శంకుస్థాపన చేశారు. జగన్ రెడ్డి దిగిపోయే వరకూ అంటే 2024 వరకూ చేసిన పనులు చూస్తే.. కొన్ని బ్లాకులకు శ్లాబ్ వేసి వదిలేశారు. మిగతా బ్లాకులను పునాదులతో ఆపేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయి. ఇలా ఇది ఒక్కటే కాదు.. ఇంకా మిగిలిన అన్ని మెడికల్ కాలేజీల పరిస్థితి కూడా అంతే. కట్టడం చేతకాలేదు కానీ.. కట్టేశానని చెప్పుకుంటూ తిరుగుతున్న జగన్‌రెడ్డి నాటకాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.

## పర్యటనకు ముందే పరాభవం

వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనకు అద్భుతమైన, ఊహించని ముందస్తు స్వాగతం లభించింది. ఆయన పార్టీలోని ముగ్గురు కీలక నాయకులు ఆయన పర్యటన రోజునే టీడీపీలో చేరారు. వేలాది మంది అనుచరులతో కలిసి వైస్ ఛైర్మన్ నరసింహమూర్తి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆదిలక్ష్మి, గుడబండి నాగేశ్వరరావు టీడీపీలో చేరారు.

## నవ్వులపాలు..

జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన నర్సీపట్నం టూర్ నవ్వుల పాలైంది. ఉత్తరాంధ్రను సర్వనాశనం చేసింది చాలక... తగుదునమ్మా అంటూ ఛలో నర్సీపట్నం అంటూ వెళ్లిన జగన్ మోహన్ రెడ్డికి భంగపాటు ఎదురైంది. తాను అడుగు బయట పెడితే చాలు.. తండోపతండాలుగా జనం తరలి వస్తారనే భ్రమతో ఉన్న జగన్ మోహన్ రెడ్డికి ఉత్తరాంధ్ర ప్రజల్ని నుంచే కాదు.. ఆ పార్టీ కేడర్ నుంచి అంతగా సహకారం లభించలేదు. దీంతో జనం లేక జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన వెలవెలబోయింది. అదే సమయంలో నిరసనలు మాత్రం హోరెత్తాయి. జనాన్ని తరలించాల్సిందిగా ఉత్తరాంధ్ర నేతలకు జగన్ మోహన్ రెడ్డి టార్గెట్లు పెట్టినా... సక్సెస్ అవ్వలేదు. టూర్ సక్సెస్ చేయకుంటే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చేదే లేదని... విశాఖ కార్పొరేటర్లకు టార్గెట్లు పెట్టినా.. నువ్వు వద్దు... నీ టిక్కెట్ వద్దంటూ ఆ పార్టీ లీడర్లు కూడా పెద్దగా స్పందించ లేదు. ఛలో నర్సీపట్నం అంటూ వచ్చిన జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ నెవ్వర్ ఎగైన్ అంటూ ఫ్లెక్సీలు స్వాగతం పలికాయి. నా ఎస్సీలు అంటూ డ్రామాలాడిన జగన్ మోహన్ రెడ్డికి.. నువ్వు మా వాడివి ఎలా అవుతావంటూ దళిత సంఘాలు కర్రు కాల్చి వాతలు పెట్టాయి. దళిత డాక్టర్ సుధాకర్ ను చంపేసి... మెడికల్ కాలేజీ నిర్మాణం ఆగిపోయిందంటూ మాట్లాడే అర్హత నీకుందా అంటూ జగన్ మోహన్ రెడ్డిని దళిత సంఘాలు కడిగిపారేశాయి. ఇక అన్నింటికంటే ట్విస్ట్.. జగన్ మోహన్ రెడ్డి పెట్టిన ప్రెస్ మీటే. తాను నిర్మించలేక వదిలేసిన ఆస్పత్రి ముందు నుంచుని... ఈ ఆస్పత్రి ఎందుకు పూర్తి చేయడం లేదు.. అని జగన్ అడిగిన తీరు హాస్యాస్పదంగా ఉంది. అందునా.. నర్సీపట్నం కాలేజీ నిర్మాణం అంచనా రూ. 500 కోట్లు అయితే... జగన్ మోహన్ రెడ్డి పెట్టిన ఖర్చు అక్షరాలా రూ. 11 కోట్లు మాత్రమే. ఇక జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్లో పెట్టిన గావు కేకలు.. అరుపులు.. ఆయనలో ఫ్రస్టేషన్‌ను తేటతెల్లం చేశాయి. తన పర్యటన విఫలం అయిందనే నిస్పృహ ఆయన మాటల్లో స్పష్టం కన్పించింది.

## ఉత్తర కుమార ప్రగల్భాలు

అసలు వాస్తవం ఏమిటంటే.. జగన్ అవినీతి దాహాన్ని కాంట్రాక్టర్లు తీర్చలేకపోయారు. అందుకే నర్సీపట్నం సహా గత ప్రభుత్వం మొదలు పెట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణాలు సగంలో ఆగిపోయాయి. ఇవన్నీ మర్చిపోయి ఉత్తరాంధ్రకు వచ్చి జగన్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని ఓవైపు అడ్డుకుంటూ మరోవైపు జగన్ నంగనాచిలా నర్సీపట్నం పర్యటన చేపట్టి బొక్కా బోర్లా పడ్డారు. ఇక తన పర్యటనకు ఒకరోజు ముందుగా... వైద్య కళాశాలల నిర్మాణాన్ని పీపీపీ విధానంలో చేపట్టడంలో తప్పేముందంటూ రాష్ట్ర హైకోర్టు చేసిన వ్యాఖ్యలు.. జగన్ మోహన్ రెడ్డిని.. ఆ పార్టీని పూర్తిగా డిఫెన్సులోకి నెట్టాయి.

చైతన్యరథం

# ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పారు

- నర్సీపట్నం పర్యటన అందుకే విఫలమైంది
- జగన్నాటకాన్ని ప్రజలు నమ్మరని నిరూపించారు
- లెంపలేసుకుని 'క్షమాపణ బండ' నిర్వహించాలి
- కూటమి ప్రభుత్వం మంచిని స్వాగతించారు
- గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి



మంగళగిరి (చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా విఫలమైందని గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యానించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలు జగన్‌కు బుద్ధి చెప్పారు. ప్రజా హాజరు లేకపోవడంతో జగన్ ఆగ్రహంతో, నిరాశతో మాట్లాడారని తెలిపారు. ఆయన ప్రెస్ మీట్‌లో అరుపులు, పెడబొబ్బలు పెట్టారని, ఆయన ఉపన్యాసంలో ప్రజలకు మేలు చేసే ఎటువంటి విషయం లేకుండా పురాణం చెప్పినట్లు ఉందని విమర్శించారు. ఆయన ఆర్భాటం కోసం పోలీసుల ఆంక్షలను లెక్కచేయకుండా భారీ ర్యాలీలు నిర్వహించి, సామాన్యులకు ఇబ్బంది కలిగేలా జాతీయ రహదారిని దిగ్బంధం చేసి శాంతియుత వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేశారని ఆరోపించారు. జగన్‌కు పీపీపీ మోడల్ గురించి మాట్లాడే అర్హతే లేదని పేర్కొన్నారు. తానే అధికారంలో ఉన్నప్పుడు గంగవరం పోర్టు, భోగాపురం ఎయిర్‌పోర్టు, మచిలీపట్నం పోర్టు లాంటి ప్రాజెక్టులను పీపీపీ మోడల్‌లోనే ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు అదే విధానంపై వ్యతిరేకత చూపడం హాస్యాస్పదమని అన్నారు. అంతేకాదు 2020లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని కూడా జగనే పీపీపీ మోడల్‌లో అప్పగించారని తెలిపారు. అయినా ఈరోజు పీపీపీ అంటే ప్రైవేటీకరణ అని అర్థం చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. జగన్ హయాంలో వైద్య కాలేజీల పేరుతో అబద్ధాలు మాత్రమే చెప్పారని అన్నారు. కాలేజీల ఫౌండేషన్లు వేయడమే తప్ప, వాటిని పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ఉదాహరణగా నర్సీపట్నం మెడికల్ కాలేజీని చూపుతూ మొత్తం ఖర్చులో కేవలం 2.14 శాతం (రూ.10.76 కోట్లు) మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. మిగిలిన బకాయిలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెల్లించి కాలేజీని పూర్తి చేస్తోందని వివరించారు. జగన్ హయాంలో కాంట్రాక్టర్లకు కిక్‌బ్యాగ్‌లు ఇవ్వకపోతే పనులు నిలిచిపోయేవని, అదే కారణంగా కాలేజీలు పూర్తి కాలేదని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ మోడల్ ద్వారా పేదల కూ, మెరిట్ విద్యార్థులకూ మేలు జరుగుతుందని వివరించారు. ఈ విధానం ప్రకారం 70 శాతం సేవలు ఉచితంగా అందుతా యని, మిగిలిన 30 శాతం మాత్రమే ప్రైవేట్ చార్జీలుగా ఉంటుం దని తెలిపారు. అంతేకాదు, పీపీపీ మోడల్ ద్వారా కాలేజీలు, ఆసుపత్రులు ప్రభుత్వం మీద ఆర్థిక భారం లేకుండా నిర్మించ బడతాయని, 33 ఏళ్ల తర్వాత తిరిగి ప్రభుత్వానికి అప్పగించే విధానం ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మోడల్ విజయవంతంగా నడుస్తుందని, వైసీపీ మాత్రం రాజకీయ లాభం కోసం అబద్ధ ప్రచారం చేస్తోందని విమర్శించారు.

జగన్ నర్సీ పట్నం యాత్ర పూర్తిగా ఫెయిలైందని, ప్రజలతోపాటు ఆయన పార్టీ కార్యకర్తలు కూడా పెద్దగా స్పందించలేదని పేర్కొన్నారు. ప్రజల స్పందన లేకపోవడంతోనే జగన్ ఫ్రస్టేషన్‌లో ప్రెస్‌మీట్‌లో అరుపులు పెడుతున్నారని అన్నారు. నర్సీపట్నం కాలేజీ వద్ద ప్రెస్ మీట్ పెట్టడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. అతని పాలనలో పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యారని, ప్రజలే జగన్‌కు చెంపదెబ్బ కొట్టారని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీలు తెచ్చా నని చెప్పుకుంటూ జగన్‌రెడ్డి.. వాటిని పూర్తి చేయకుండా రుషికొం డ ప్యాలెస్ కోసం రూ.800 కోట్లు ఖర్చు పెట్టారని విమర్శించారు. విశాఖపట్నం నగరంలో అంతర్జాతీయ మహిళల వన్డే ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్‌తో పాటు పలు కీలక జాతీయ కార్యక్రమాలు జరు గుతున్న కీలక సమయంలో జగన్ మోహన్ రెడ్డి పర్యటించి శాంతి భద్రతలకు విఘాతంగా కలిగించాలని అనుకున్నారు. ఆయన పర్య టనకు ఆంక్షలు విధించి అనుమతి ఇచ్చారు. అయినప్పటికీ జగన్ రెడ్డి వర్గం పోలీసుల ఆంక్షలను ఏ మాత్రం లెక్కచేయకుండా వ్యవ హరించింది. ఇతర ప్రాంతాలను అనేక మంది తీసుకొచ్చి నిబంధ నలను బేఖాతరు చేస్తూ భారీ సంఖ్యలో వాహనాలతో ర్యాలీలు నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసిన జగన్ పాలన తర్వాత, ఇప్పుడు చంద్రబాబు రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టేందుకు కృషి చేస్తున్నారు. ప్రజలు అబద్ధాలకు లోను కాకుండా వాస్తవాలు గుర్తించాలి. పీపీపీ మోడల్‌లో విద్య, వైద్యం రంగాలలో జరుగుతు న్న మార్పులను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆయన చేసిన అక్రమాలు, దోపిడీలు స్పష్టంగా అర్థం చేసుకున్నా రు. ఆయన వైఫల్యం కారణంగా వందలాది మంది వైద్య విద్యకు దూరం అయ్యారు కాబట్టి జగన్ ఆ కాలేజీల వద్దకు వెళ్లి లెంప లేసుకుని 'క్షమాపణ బండ' నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## జగన్ నర్సీపట్నం పర్యటన అట్టర్ ఫ్లాప్

**- ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ చైర్మన్ పీతల సుజాత**



మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో అల్లర్లు, అలజ డులు సృష్టించడమే పనిగా పెట్టుకున్న జగన్ గురువారం నిర్వహించిన నర్సీపట్నం పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్‌సీ చైర్మన్ పీతల సుజాత అన్నారు. గురువారం మీడి యాతో ఆమె మాట్లాడుతూ పర్యటనల పేరుతో రాష్ట్రంలో విధ్వం సం సృష్టించాలనే కుట్రలకు వైసీపీ తెరతీసిందన్నారు. మాస్క్ అడిగిన పాపానికి దళితుడైన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడని ముద్ర వేసి చంపేశారు. రాజకీయంగా జగన్ దిగజారిపోయారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహానికి వాళ్లే నిప్పు పెట్టి.. రాష్ట్ర వ్యాప్తంగా అల్లర్లకు కుట్ర పన్నారు. కూటమి ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేయగా వైసీపీ సర్పంచ్ గోవిందయ్య హస్తం ఉందని బయటపడింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారు. వైసీపీ హయాంలో దళితులను ఊచకోత కోశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. వైసీపీ హయాంలో అంబేద్కర్‌ను అవమానించారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి పేరు మార్చి జగన్ పేరు పెట్టుకున్నాడు. దళితుల మధ్య అలజడులు గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధిపొందాలని జగన్ చూస్తున్నా రు. దళితులంతా ఏకమై వారిని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి. ఇది జగన్ గుర్తుపెట్టుకోవాలి. ప్రజలు మీకు 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదు. రేపు ఆ 11 కూడా మీకు ఉండవని జగన్ గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు.

## నెట్‌వర్క్ ఆసుపత్రుల సమస్యలు పరిష్కరిస్తాం

**- ఎన్టీఆర్ వైద్యసేవలు ఆగకూడదు - సీఎం చంద్రబాబుతో చర్చిస్తాం**

**- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్**



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లా డి ఎన్టీఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. విజయవా డలో గురువారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ సేవలు ఆగకూడదని యాజమాన్యాలకు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోచ్చే నాటికి దాదాపు రూ.2,500 కోట్ల మేర బకా యిలు గత ప్రభుత్వం పెట్టిపోయింది. రూ.3,800 కోట్లు నెట్‌వ ర్క్ ఆసుపత్రులకు కూటమి ప్రభుత్వం చెల్లించింది. రూ.670 కోట్ల వరకు అధికారులు అప్లోడ్ చేశారు. మరో రూ.2,000 కోట్లు స్క్రూట్నీలో ఉన్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలను నిరంతరం సంప్రదిస్తున్నాం. ఆసుపత్రుల యాజమాన్యాల ప్రతి నిధులు కూడా పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా అర్థం చేసుకుంటున్నారు. పేదలకు నిరంత రాయంగా ఎన్టీఆర్ వైద్య సేవలందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని కూడా వాళ్ళు అర్థం చేసుకుంటున్నారు. కానీ బిల్లులు చెల్లించ కుండా ఆసుపత్రి నడపడం అసాధ్యం అనే విషయం మాకు కూడా తెలుసు. ఇటీవలే మరో రూ.250 కోట్లు విడుదల చేశాం. నెట్వర్క్ ఆసుపత్రుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజారోగ్యం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. అనేక కష్టాలను, ఒత్తిళ్లను తట్టుకుంటూ నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలు సేవలందిస్తున్నాయి. ప్రభుత్వం వైపు నుంచి వారికి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం పూర్తిగా ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి పెట్టిపోయిన బకాయిల కార ణంగా ఈ ఇబ్బందికర పరిస్థితి వచ్చిందని తెలిపారు.

## మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేసి రాజకీయాలా?

- హైకోర్టు మొఖం మీద కొట్టినా మార్పులేదా?
- రప్పారప్పా అని రెచ్చగొట్టడానికే పర్యటనలు
- నర్సీపట్నం వెళ్లి జగన్‌రెడ్డి ఏమి చూస్తారు
- ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకో
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ధ్వజం




నెల్లూరు (చైతన్యరథం): మెడికల్ కాలేజీలను నిర్లక్ష్యం చేసి నేడు జగన్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్య డు, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. వెంకటాచలం మండలం సర్వేపల్లిలో మీడియాతో ఆయన మాట్లాడారు. నర్సీపట్నంలో జగన్‌రెడ్డి ఏం చూస్తారు. రూ.500 కోట్లతో చేపట్టిన మెడికల్ కళాశాలకు వైసీపీ ప్రభుత్వం లో ఖర్చుపెట్టింది రూ.10.70 కోట్లు మాత్రమే. 2022 ఆగస్టులో జీఓ ఇచ్చి డిసెంబర్‌లో శంకుస్థాపన చేసిన తర్వాత అధికారం కోల్పోయే నాటికి 14 శాతం పనులు చేసి సరిపెట్టేశారు. ఇప్పుడేమో తాను వెళ్లి ఆ కాలేజీ చూడాలంటూ హడావుడి చేస్తున్నారు. రోడ్ షో పేరుతో ర్యాలీలు చేయడం, అమాయకులను బలి తీసుకో వడం, ఆ తర్వాత రప్పారప్పా అని రెచ్చగొట్టడం వైసీపీకి అలవాటుగా మారింది. రెంటపాళ్ల పర్యటనలో టైర్ల కింద నిండు ప్రాణా న్ని నలిపేసి ఆస్పత్రికి తీసుకెళ్లాలనే జ్ఞానం కూడా లేని వ్యక్తి .. ఇప్పుడు మళ్లీ 60 కిలోమీటర్లపైన రోడ్‌షో చేస్తారంట. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రజల మేలు కోసమే పనిచేయాలి కానీ వారి ప్రాణాలతో ఆడుకోకూడదని హితవుపలికారు. పీపీపీ విధా నంలో మెడికల్ కళాశాల నిర్మిస్తే తప్పు ఏంటని సాక్షాత్తు హైకోర్టు ప్రశ్నించింది.. ఒక మాజీ సీఎంగా దానిని కూడా అర్థం చేసుకోలేక పోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కోర్టు భవనాల నిర్మా ణం పూర్తి కాని విషయాన్ని ప్రస్తావించింది. హైకోర్టు మొఖం మీద కొట్టినా జగన్‌రెడ్డి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పులివెందుల మెడికల్ కళాశాలను తప్ప మిగిలిన అన్ని కళాశాలల నిర్మాణాలను జగన్‌రెడ్డి నిర్లక్ష్యం చేశారు. కొత్తగా మెడికల్ కళాశాలలు రావాల్సిందే.. ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు విధానంలో కడితే ఇబ్బందేమీ లేదు. హైకోర్టు వ్యాఖ్యల తర్వాత అయినా జగన్‌రెడ్డి అవగాహన చేసుకోవాలని హితవు పలికారు. వ్యక్తిగత స్వార్థాన్ని వీడి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. మొన్న కల్తీ మద్యం విషయం వెలుగులోకి రాగానే ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి చీల్చి చెండాడింది. టీడీపీ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేసి పడేశాం.. నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపాం. దాని గురించి కూడా రోజూ గంటలు గంటలు మాట్లాడుతున్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా రూ.3500 కోట్లతో కల్తీ మద్యం స్కాం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి. రూ.200 కోట్ల స్కామ్‌కే ఢిల్లీలో సీఎం, డిప్యూటీ సీఎంలు నెలల తరబడి జైల్లో ఉన్నారు. ఇక్కడ రూ.3500 కోట్లు స్కామ్ చేసిన జగన్‌రెడ్డి మాత్రం బయట కూర్చుని ఉపన్యాసాలిస్తున్నారు. మద్యం స్కామ్‌లోని వేలాది కోట్ల డబ్బు మొత్తం లోటస్ పాండ్‌కే చేరింది. జగన్‌రెడ్డి పద్ధతి మార్చుకోవాలని హితవుపలికారు.

చైతన్యరథం

# నకిలీ మద్యం నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు
- నవోదయం కింద జిల్లాలను సారారహితంగా చేశాం
- ములకలచెరువు ఘటనలో ఎంతటి వారున్నా చర్యలు
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. గురువారం సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ విభా గం సమర్థవంతంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేయడం జరిగిందని వివరించారు. అక్రమ మద్యం నియంత్రణపై ఇప్పటికే ముఖ్యమంత్రి వర్యులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో అక్రమ మద్యం నివారణకు కట్టు దిట్టమై న చర్యలు తీసుకుంటున్నట్టు పునరుద్ఘాటించారు. కూటమి ప్రభు త్వం వచ్చాక ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయడం జరిగిందని దాంతో రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల పనితీరు బాగా మెరుగుపడిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో ల్యాబ్‌లను ఏర్పాటు చేసి అవసరమైన తనిఖీలు చేసి నాణ్యమైన మద్యం సరఫరాకు తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. నకిలీ మద్యం తయారీ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని గత ప్రభుత్వం నకిలీ మద్యం విషయంలో చాలా ఉదాసీ నంగా వ్యవహరించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం తయారీపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఈ ప్రభు త్వం వచ్చాక కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి సామాన్యుడికి కూడా అందుబాటులో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండే లా చర్యలు చేపట్టామ న్నారు. నకిలీ మద్యం విషయాన్ని కూడా ప్రతిపక్షం రాజకీయం చేయడం దారుణమని ఎద్దేవా చేశారు.

***తప్పుడు ప్రచారంపై చర్యలు తప్పవు***

ఫేక్ ప్రచారాలతో ఉద్దేశపూర్వకంగా వైసీపీ ప్రజల్లో భయ భ్రాంతులు సృష్టించాలని ప్రయత్నిస్తోందని నకిలీ మద్యంపై విష ప్రచారానికి తెరలేపారని, ఏ కారణంతో చనిపోయినా నకిలీ మద్యంతో ముడిపెట్టి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నకిలీ మద్యంపై జగన్‌రెడ్డి సొంత మీడియాలో విష ప్రచారం చేయిస్తున్నారని తప్పుడు కథనాలపై విచారణ జరిపించి నిజా నిజాలు నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. ప్రింట్ మీడియా లేదా ఎలక్ట్రానిక్ మీడియా లేదా సోషల్ మీడియాలో గాని తప్పుడు కథనాలు, ప్రసారాలు ద్వారా ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు చేసే వారిపై బీఎన్ఎస్ 353 (భారతీయ న్యాయ సంహిత) కింద, అదేవిధంగా తప్పుడు వార్తలు.. ప్రసారాలు ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారిపై బీఎన్ఎస్ 356 కింద కేసులు నమోదు చేసి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. 2019–2024 గత ప్రభుత్వ హయంలోని నకిలీ మద్యం అంశాలపై కూడా పూర్తిగా దర్యాప్తు చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

***ములకలచెరువు ఘటనలో చర్యలు***

అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసుకు సంబంధించి అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో తనిఖీలు 30క్యాన్ల నకిలీ మద్యాన్ని, కొన్ని కార్టన్లు, ఫేక్ లేబుళ్లు, క్యాప్ సీలింగ్ పరికరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని చెప్పారు. తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాస్‌కు ఈ నకిలీ మద్యం కేసుతో సంబంధం ఉందని తెలిపారు. జయచంద్రారెడ్డి అనే వ్యక్తికి కూడా భాగస్వామ్యం ఉందని, ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్దన్ అనే వ్యక్తి షాపులపైనా తనిఖీలు జరిగాయని వివరించారు. జనార్దన్ సోదరుడు అద్దేపల్లి జగన్‌మోహన్ రావు ను కూడా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఇబ్రహీం పట్నంలోని ఏఎన్ఆర్ బార్‌కు ఈ కేసుతో సంబంధం ఉందని టీడీపీకి చెందిన జయచంద్రారెడ్డిపై వెంటనే పార్టీపరంగా చర్యలు తీసుకున్నామని, నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ ఎస్ఐని సస్పెం డ్ చేశామని వివరించారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాగా నకిలీ మద్యం కేసుతో సంబంధం ఉన్న తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాసరావుపై వైసీపీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు.

## పర్యటనల పేరుతో అల్లర్లే జగన్ నైజం

- సిగ్గుమాలిన రాజకీయాలు మానుకోవాలి
- పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు



అమరావతి (చైతన్యరథం): పేదలకు మంచి చేయాలని కూటమి ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా అడ్డుకోవడం జగన్ రెడ్డికి పరిపాటిగా మారిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు మండిపడ్డారు. గురువారం ఆయన ఒక వీడియోను విడుదల చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే తప్పేంటని స్వయంగా న్యాయస్థానాలే చెబుతున్నా.. ఈ అజ్ఞాని జగన్‌కు చెవికెక్కడం లేదని విమర్శలు చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేనప్పుడు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే తప్పేంటని ప్రశ్నించారు. అల్లర్లు, అలజ డులు సృష్టించడం కోసం జగన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటన చేస్తు న్నారు. సిగ్గు లేని వ్యక్తి జగన్. మెడికల్ కాలేజీల గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు. కరోనా సమయంలో వేలాది మందిని చంపేశాడు. లక్షలాది మందికి సరైన వైద్య సౌకర్యాలు కూడా కల్పించలేదు. మాస్కులు అడిగితే పిచ్చోడని చెప్పి ముద్దేసి డాక్టర్ సుధాకర్‌ను చంపేశాడు. ఐదేళ్ల పాలనలో ఏమి వెలగబెట్టావని చూడటానికి పోతున్నావ్? కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో పేద వాడికి ప్రపంచ స్థాయి సౌక ర్యాలతో కూడిన వైద్యం, విద్యను అందించాలని, ఉచితంగా పేద పిల్లలకు మెడికల్ సీట్లు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వం పీపీపీ విధానానికి వెళుతుంటే దానిపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పీపీపీ విధానంతో ప్రో పూర్ పాలసీతో మెడికల్ కాలేజీలను వేగవంతంగా నిర్మించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే దాన్ని అడ్డుకుంటున్నారని, సిగ్గుమాలిన రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. 11 సీట్లు ఇచ్చి ఇంట్లో కూర్చోబెట్టినా ఇంకా సిగ్గు రాలేదు. అభివృద్ధి సంక్షేమమే అజెండాగా పనిచేస్తున్న కూట మి ప్రభుత్వంపై కావాలనే అల్లర్లు, అలజడులు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తప్పుడు ప్రచారాలతో కూటమి ప్రభుత్వంపై విమర్శ లు చేస్తున్న మిమ్మల్ని, మీ జిత్తులమారి పర్యటనలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. ఐదేళ్ల రాక్షస పాలన అంతం అయ్యే నేడు ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు. ఇలాంటి పర్యటనల పేరుతో ఇంకా ప్రజలను హింసిం చాలని చూస్తే ప్రజలే నిన్ను తరిమికొడతారని హెచ్చరించారు. పీపీపీ విధానంతో పేద విద్యార్థులు డాక్టర్లు అవ్వాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## లంచం అడిగిన వైద్యుడికి ఉద్వాసన

- తొలగించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం



అమరావతి (చైతన్యరథం): మానసిక వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరం సర్టిఫికెట్ జారీకి తండ్రి నుంచి లంచం డిమాండ్ చేసిన ఒక ప్రభుత్వ వైద్యుడిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ గురు వారం ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 2022లో జరిగిన ఈ సంఘటనలో మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక బాలికకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి కడప జిల్లా ప్రభుత్వ సర్వ జనాసుపత్రి (జీజీహెచ్)లో పిల్లల మానసిక వైద్య నిపుణుడిగా పనిచేస్తున్న డాక్టరు ఆ బాలిక తండ్రి నుంచి రూ.10,000 లంచం అడిగారు. అంత ఇచ్చుకోలేనని..రూ.5,000 వరకు ఇవ్వగలనని తండ్రి ప్రాధేయపడ్డారు. వైద్యుడు అంగీకరించకపోవడంతో దిక్కు తోచని ఆ తండ్రి చివరిగా రూ.7,000 ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. ఆయినా రూ.10,000 ఇవ్వాల్సిందేనని, అది కూడా రెండ్రోజుల్లో ఏర్పాటు చేయాలని గడువు పెట్టాడు. గతిలేని పరిస్థితుల్లో ఆ తండ్రి జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యా దు చేశారు. ఈ విషయాన్ని పరిశీలించాలని అధికారులు అవినీ తి నిరోధక శాఖను కోరగా వారు విచారణ చేపట్టారు. సాక్షుల వాంగ్మూలాలు, లభించిన పత్రాలా ఆధారంగా లంచం ఆరోపణ వాస్తవమేనని ఏప్రిల్ 2025లో ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. సదరు వైద్యుడు కాంట్రాక్ట్ సేవలందిస్తున్నందున అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని సిఫారసు చేసింది. మానసిక సమస్య లతో సతమతమవుతున్న బాలిక దుస్థితిని గమనించకుండా తన స్వార్థం కోసం అడ్డదారులు తొక్కాలనుకున్న ఆ వైద్యుడి వైఖరిని తీవ్రంగా పరిగణించిన మంత్రి అతనికి తక్షణమే ఉద్వాసన పలకాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాధికారి అయిన కడప జిల్లా కలెక్టర్‌కు ఈ ఘటనకు సంబంధించి విచారణ నివేదికను పంపి ఆ లంచగొండి వైద్యుడిని సర్వీసు నుంచి తొలగించేందుకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## భూమి ఆక్రమించి దౌర్జన్యం

- మొవ్వ మండలంలో వైసీపీ నేత దందా
- చర్యలు తీసుకోవాలని బాధితుడి ఫిర్యాదు



మంగళగిరి (చైతన్యరథం): కృష్ణా జిల్లా మొవ్వ మండలం నిడు మోలు గ్రామానికి చెందిన రియాజ్ టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చాడు. తమ గ్రామంలో సర్వే నెం.79/2లో 886 గజాల స్థలం ఉంది. అదే గ్రామానికి చెందిన రాము అనే వైసీపీ నేత 118 గజా ల స్థలాన్ని ఆక్రమించుకుని తమ స్థలంలోకి వచ్చి తాము కట్టుకు న్న ప్రహరీ గోడను కూల్చివేసి పిల్లర్లతో అక్రమ నిర్మాణం చేపట్టాడ ని వివరించారు. ఈ వివాదంపై ప్రశ్నించగా తమపై దౌర్జన్యం చేసి కర్రతో దాడి చేశాడు. దీనిపై ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికా రులు కొలతలు వేశారు. డాక్యుమెంట్ ప్రకారం వైసీపీ నేత ఇళ్లు కొలతలు వేయగా 242 గజాలు ఉంటే..296 గజాలు వచ్చింది. వారిపై చర్యలు తీసుకుని ఖాళీ స్థలం 64 గజాలు, తమ స్థలం 118 గజాలు తమకు ఇప్పించాలని కోరారు. మాజీ స్పీకర్, టీడీపీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కావలి ప్రతిభాభారతి, ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్లా సురేంద్ర అర్జీలు స్వీకరించారు.

***ఉద్యోగం ఇప్పించాలి***

చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం సద్దికుళ్లపల్లి గ్రామా నికి చెందిన నవీన్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.55/4,55/5లో ఉన్న భూమిని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం ఈ.నాగయ్య, టి.వెంకటమునిని అనే తాము భూమి ఇచ్చాం. దానికి ఫలితంగా ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. సబ్‌స్టేషన్ నిర్మాణం తర్వాత వెళ్లి అడిగితే పట్టిం చుకోవడం లేదు. తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

***తీసుకున్న డబ్బు అడిగితే చంపుతానంటున్నాడు***

ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన శ్రీదేవి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాడేపల్లికి చెందిన కావడి కృష్ణ, అతని తల్లి కవడి విమల తమ దగ్గర కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.5 లక్షలు తీసుకున్నారు. తన తల్లి వీటీపీఎస్‌లో ఉద్యోగం చేస్తున్నారు..రిటైర్ అయినా తర్వాత మీ డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పాడు. రిటైర్ అయినా డబ్బులు ఇవ్వలేదు. అడిగితే కత్తి తీసుకుని చంపేస్తానని బెదిరిస్తున్నాడు. దీనిపై తాడేపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్‌తో మేలు

- అన్ని వస్తువుల మీద ధరల తగ్గింపు
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- మెడికల్ షాపులలో తనిఖీ, అవగాహన




అనంతపురం(చైతన్యరథం): సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ తో భారతదేశంలోని ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూరడం జరుగుతుందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. గురువారం అనంతపురం టవర్ క్లాక్ వద్ద శివశంకర్, రూప మెడికల్ షాపు లలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌లో భాగంగా ధరల తగ్గింపుపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి అవగాహన కల్పించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. పయ్యావుల మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్‌లో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్‌లు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన లు, తనిఖీలు చేస్తున్నారన్నారు. ఇవాళ ప్రధానంగా మెడికల్ షాపులలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడానికి కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. తాను ఇంతకుముందే చెప్పినట్టు జిల్లా అభివృద్ధికి కూలీలాగా పనిచేస్తామన్నారు.

మెడికల్ కాలేజీల అంశంలో పీపీపీ మోడల్‌పై జగన్ అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు ఏది అవసరమో, ఏది సమంజసమో వాటిని అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిరోజూ ప్రజలకు ఎంతో మేలు చేసే కార్యక్రమం చేస్తోందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాకోవడం, విశాఖ రైల్వే జోన్, జీఎస్టీ తగ్గింపు వంటి పలు కార్యక్రమాలు చేసుకోగ లుగుతున్నామని, ఇవన్నీ చంద్రబాబు చొరవతోనే జరుగుతున్నాయన్నారు. ఆర్డీటీ జిల్లాలో ఒక ఎన్జీవో అని, ఎఫ్‌సీఆర్ఐ రెన్యూవల్ కోసం సీఎం రెండుసార్లు కేంద్రంతో చర్చించారని, వ్యక్తిగతంగా టేకప్ చేశారని, మొన్న జరిగిన సమావేశంలో హోంమంత్రితో కూడా మాట్లాడారని, తొందరలోనే ఒక పాజిటివ్ వార్త వస్తుందని మంత్రి పేర్కొన్నారు. అంతకు ముందు తగ్గిన ధరల ప్రకారం మం దులను విక్రయి స్తున్నారా లేదా అనేది దుకాణాల యజమానులను, వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. షాపులలో జీఎస్టీ తగ్గింపునకు సంబంధించిన వివరాలు ప్రదర్శించారా అంటూ మంత్రి ఆరా తీశారు. అనంతరం పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం.. అనే పోస్టర్లను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమర్షి యల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, డిప్యూటీ కమిషనర్ భాస్కర్ వల్లి, అసిస్టెంట్ కమిషనర్ సంజీవరెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ సెక్రెటరీ రంగారెడ్డి, మెడికల్ షాప్ యజ మానులు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

- టెలీ కౌన్సెలింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలి
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్
- ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ సందేశం

అమరావతి(చైతన్యరథం): ప్రజల్లో మానసిక ఒత్తిడి, ఒంటరితనం, భావోద్వేగ సమస్యలు ఎక్కువవుతున్నాయి. యువతలో ఈ ధోరణి ఎక్కువగా ఉండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. మౌనాన్ని వీడి పక్కనున్న వారితో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలి. శరీరానికి ఇస్తున్నట్లే మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యర ఇవ్వాలి. మానసిక రుగ్మతల నియంత్రణ కృషిలో అందరూ భాగ స్వాములు కావాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్స వం సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కనుమరుగైపో తుండడం, అనుకున్నది సాధించలేకపోయామన్న కుంగుబాటుతో బాధపడే వారు క్రమంగా పెరిగిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్లకుపైగా ప్రజలు మానసిక రుగ్మత లతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రతి 10 మందిలో ఏడుగురు ఏదో ఒక మానసిక సమస్యతో ఉన్నారని డబ్ల్యూహెచ్ వో తెలిపింది. ఆసుపత్రుల్లో వైద్య సేవలు మెరుగుపరుస్తుం డడంతో పాటు మానసిక సమస్యలు కలిగిన వారికి నిపుణులతో 'టెలీ కౌన్సెలింగ్' చేయించే వ్యవస్థను మరింత పటిష్టం చేయాల ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

**మానసిక రుగ్మతలు ఉన్న వారికి టెలీ కౌన్సెలింగ్**

అసంక్రమిత వ్యాధుల గుర్తింపు-03 (ఎన్సీడీ) ద్వారా 4.57 లక్షల మందిలో రకరకాల సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. వీరి లో మానసిక ఒత్తిడి, ఆందోళనతో 3,36,453 మంది, కుంగు బాటు సమస్య కలిగిన వారు 1,21,365 మంది ఉన్నారు. వీరిని విజయవాడ, విశాఖలో ఉన్న టెలీ మానస్ కేంద్రాల్లోని కౌన్సెలర్లు చరవాణుల ద్వారా సంప్రదించి, మానసిక రుగ్మతల నుంచి బయటపడేందుకు వీలుగా సలహాలు, సూచనలు ఇవ్వ నున్నారు. ఈ కేంద్రాల బలోపేతం కోసం 11 మంది సైక్రియా టిస్టులు, 19 మంది క్లినికల్ సైకాలజిస్టులు, ఇతర కౌన్సెలర్లు, సాంకేతిక సిబ్బంది కలిపి త్వరలో 70 మందిని నియమించ బోతున్నారు. ఈ కేంద్రాల్లోని కౌన్సెలర్లను నేరుగా 2024లో 18,830 మంది, ఈ ఏడాది ఇప్పటివరకు 8,640 మంది సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకున్నారు.

జిల్లాల్లో ఏర్పడ్డ జిల్లా మెంటల్ హెల్త్ టీమ్‌ల ద్వారా వారానికి రెండురోజుల చొప్పున జిల్లాల్లోని జిల్లా, ఏరియా ఆసుపత్రుల్లో నిర్వహించిన వైద్యశిబిరాల ద్వారా 2024-25లో 1,49,355 మంది చికిత్స పొందారు. 2025-26లో ఇప్పటి వరకు 41,880 మంది చికిత్స పొందారు. సదరు జిల్లాలోని విద్యా సంసల్లో విద్యార్థులను మానసిక ఆందోళనకు గురికా కుండా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జైళ్లు, జువైనెల్ హోమ్స్‌ల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఇతర సిబ్బందికి కూడా మానసిక సమస్యలు కలిగిన వారిని గుర్తించ డంపై పునశ్చరణ తరగతుల ద్వారా ప్రభుత్వం అవగాహన కల్పించిందని వివరించారు.

## డ్వాక్రా సంఘాలకు త్వరితగతిన రుణాలు

**సహజ ఉత్పత్తులను ప్రోత్సహించాలి - ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి (చైతన్యరథం): స్వయం సహాయక సంఘాల కోసం రూపొందించిన సూక్ష్మ రుణ ప్రణాళికను బ్యాంకులకు అందజేసి సాంకేతిక సమస్యల పరిష్కారంతో ప్రతి సంఘానికి రుణాలను త్వరితగతిన అందించే విధంగా చర్యలు చేపట్టాలని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవా సాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీని వాస్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం వెలగపూడి సచివాలయంలో మంత్రి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీవీడ్(సముద్రపు నాచు), వెదురు సాగు, మునగ సాగు(మునగ ఆకు పొడి), మిల్లెట్స్ ఉత్పత్తులలో తగిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఎఫ్‌పీవో (ఫార్మర్ ప్రొడ్యూ స్ ఆర్గనైజేషన్)లను బలోపేతం చేయాలని, అందుకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంబంధిత సంస్థల నుంచి తీసుకుని త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేతి సంస్థ నుంచి తీసుకుంటున్న షేడ్ నెట్లను సకాలంలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో వాకాటి కరుణ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## మంత్రి డోలాను కలిసిన టాటా ట్రస్ట్ ప్రతినిధులు

- గురుకులాలు, వసతిగృహాల్లో నీటి శుద్ధి ప్లాంట్లు
- పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేస్తామని హామీ



అమరావతి (చైతన్యరథం): అంబేద్కర్ గురుకులాలు, ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో వాటర్ ఇన్‌లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్స్ ఏర్పాటుకు టాటా ట్రస్ట్ ముందుకొచ్చింది. గురు వారం వెలగపూడి సచివాలయంలో టాటా ట్రస్ట్ ప్రతినిధులు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గురుకులాలు, ఎస్సీ సంక్షేమ వసతిగృహాల్లో వాటర్ ఇన్‌లైన్ క్లోరినేషన్, సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు, గురుకులాలు, వసతిగృహాల్లో వంట మనుషులకు నాణ్యమైన ఆహారం తయారీపై శిక్షణ, జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌కు టెక్నికల్ సపోర్ట్‌కి టాటా ట్రస్ట్ సహకారం అందించే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. కుప్పం, కొండపి నియోజకవర్గాల్లోని గురుకుల పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్ట్‌గా సివేజ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద విద్యా ర్థుల విద్య, సంక్షేమంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## జగన్ డైరెక్షన్‌లోనే అంబేద్కర్ విగ్రహంపై దాడి

- వైసీపీ నేత గోవిందయ్య ఆధ్వర్యంలో ఘటన
- మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి



మంగళగిరి (చైతన్యరథం): జగన్ అండదండలు లేకుండా చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహంపై దాడి జరగదని మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆమె వైసీపీ నాయకులు అంబేద్కర్‌పై దాడి చేశారని మండిపడ్డారు. సీసీ కెమెరా, ఫోన్ లొకేషన్, ఫోన్ కాల్స్ ఆధారంగా అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చివేసింది వైసీపీ నాయకు లని అర్థమవుతుందన్నారు. అంబేద్కర్‌కు వైసీపీ నాయకులు అవ మానం చేశారని మండిపడ్డారు. స్థానిక సర్పంచ్ గోవిందయ్య ఆధ్వర్యంలో ఈ దాడి జరిగిందని ఆరోపించారు. పక్కా ప్రణాళిక తో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి రాజకీయం చేయాలను కున్నారని మండిపడ్డారు. ఆ కుట్రను టీడీపీ వాళ్లపై నెట్టి రాజకీ య లబ్ధిపొందాలని చూశారన్నారు. సర్పంచ్ గోవిందయ్య చరిత్ర అవినీతితో కూడికుందన్నారు. గతంలో రూ.30 లక్షల పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. కలెక్టర్ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేసినట్లు గుర్తు చేశారు. మాజీ డిప్యూటీ సీఎం వెంకటస్వామి అనుచరునిగా గోవిందయ్య ఇసుక దందా చేశారన్నారు. ఇవాళ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేస్తే.. నిందితులతో వైసీపీ పార్టీకి సంబంధం లేదని జగన్‌రెడ్డి ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. అంబేద్కర్‌పై లేని గౌరవం.. దళితులపై ఎలా ఉంటుందని ప్రశ్నించారు. దళితుడైన సింగయ్యపై జగన్ కారు ఎక్కించి తొక్కించాడని గుర్తు చేశారు. మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపారని మండిపడ్డారు. డ్రైవర్ సుబ్రహ్మ ణ్యంను హత్య చేసి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేస్తే జగన్ సన్మానం చేశారన్నారు. అంబేద్కర్ విగ్రహంపై వైసీపీ నాయకులు చేసిన దాడిని దళిత, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలని కోరారు.

# రూ.2,500 కోట్లతో రహదారుల అభివృద్ధి

- త్వరలో పెండింగ్ పనులు కొలిక్కి తెస్తాం
- ప్రాధాన్యతా క్రమంలో వంతెనల పూర్తి
- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



విజయవాడ (చైతన్యరథం): ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి గురువారం సమీక్షించారు. ఈ ఏడాది దాదాపు రూ.2,500 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎన్‌డీబీ, సీఆర్ఐఎఫ్ కింద గతంలో రద్దయిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. ఎన్‌డీబీ కాంట్రాక్టర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులు కొలిక్కి తీసుకొస్తామని తెలిపారు. ధ్వంసమైన బ్రిడ్జిలకు సంబంధించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. స్టీల్ స్లాగ్‌తో కూడిన ఎకో పిక్స్ రహదారుల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

**పీపీపీలో నాలుగు లైన్ల రహదారులు అభివృద్ధి చేయాలి**

ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధా న్యం ఇస్తోందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు సైతం అందుకనుగుణంగా ఒక నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులపై ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబుతో కలిసి సమీక్షించారు. రాష్ట్రంలో ఈ ఏడాది దాదాపు రూ.2,500 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని, గత 10 ఏళ్లలో ఎప్పుడూ ఈ స్థాయిలో రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయిం చిన పరిస్థితి లేదని మంత్రి వివరించారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల పాలనలో మెజార్టీ రహదారులకు పట్టించుకోక అధ్వానంగా మారి న క్రమంలో క్షేత్రస్థాయిలో రహదారుల పరిస్థితిపై ఒక అంచనాకు వచ్చేందుకు చీఫ్ ఇంజనీర్ స్థాయి అధికారులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఆయా రహదారులకు సంబంధించి పూర్తిగా పాడైన/ధ్వంసమైన రహదారులను ప్రాధాన్యతా క్రమంలో 3 గ్రూపులుగా ఎంపిక చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

రద్దయిన పనులకు ప్రాధాన్యం కల్పించాలి

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రహదారుల అభివృద్ధి పనుల్లో గతంలో ఎన్‌డీబీ, సీఆర్ఐఎఫ్ కింద రద్దయిన 650 కి.మీ పనులకు అత్యంత ప్రాధాన్యం కల్పించి అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను మంత్రి నొక్కిచెప్పారు. ప్రజలు, వాహనదారులు ఎక్కువగా వినియోగించే రహదారుల మరమ్మతులు, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం కల్పించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై సాను కూల ప్రభావం పడుతుందన్నారు.. రాష్ట్రంలో రహదారులపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్న క్రమంలో క్షేత్రస్థాయిలో అధికారులు సైతం మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.. ప్రస్తుతం వర్షాకాలం పూర్తవుతున్న క్రమంలో రహదారులు అభి వృద్ధి పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని తెలిపారు..

**పెండింగ్ పనుల పూర్తికి చర్యలు**

గత ప్రభుత్వం ఎన్‌డీబీ రహదారులను నిర్వీర్యం చేసిన క్రమంలో.. మళ్లీ పూర్తి స్థాయిలో ఎన్‌డీబీ పనులను పట్టాలెక్కిం చేందుకు త్వరలో ఆయా కాంట్రాక్టర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే చేసిన రహదారుల పనులకు సంబంధిం చి కాంట్రాక్టర్లకు త్వరితగతిన బిల్లులు చెల్లింపులు చేపట్టడం ద్వారా.. రాబోయే రోజుల్లో వారు మిగిలిన పెండింగ్ పనులను చేపట్టడానికి ఆసక్తి చూపే అవకాశం ఉంటుందని తెలిపారు..

**రోడ్ల పరిస్థితిపై డ్రోన్లతో సర్వేను పరిశీలించాలి**

రాష్ట్రంలో ఏ స్థాయిలో రోడ్లు దెబ్బతిన్నాయనే అంశాన్ని పూర్తి స్థాయిలో అధ్యయనం చేసేందుకు డ్రోన్స్ ద్వారా సర్వే చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిగా ధ్వంసమైన బ్రిడ్జిలకు సంబంధిం చి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.. ముఖ్యంగా గతంలో ప్రారంభమై, ప్రస్తుతం అసంపూర్తి గా నిర్మాణాలు నిలిచిపోయి, నిరుపయోగంగా మారిన దాదాపు 10 బ్రిడ్జిల అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి వాటి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు.

**ఖాళీ స్థలాల అభివృద్ధికి పరిశీలించాలి**

రాష్ట్రంలో రహదారుల నిర్మాణంలో అధునాతన టెక్నాలజీని వినియోగించే క్రమంలో ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాంతాల్లో స్టీల్ స్లాగ్‌తో కూడిన ఎకో పిక్స్ రహదారుల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే పీపీపీ విధానంలో రహదారుల అభివృద్ధికి సంబంధించి.. వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ లేని, భూసేకరణ అవస రం లేని.. దాదాపు 4 రహదారులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ రహదారులకు సంబంధించి ఇప్పటికే డీపీఆర్ పూర్తి అయిన నేపథ్యంలో వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే రాష్ట్రంలో ఆర్ అండ్ బీ శాఖకు సంబం ధించిన ఖాళీ స్థలాలను గుర్తించి వాటిని పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలన్నారు. ఆర్ అండ్ బీ శాఖలో ఏఈ,ఏఈఈ పోస్టుల ఖాళీల భర్తీకి గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ద్వారా త్వరిత గతిన నియామకాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఈఎన్‌సీలు రామచంద్ర, వివేకానందరెడ్డి, చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్‌రెడ్డి, శేషకుమార్, మాధవి సుకన్య, నిర్మల, విజయశ్రీ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అత్యాచార బాధితులకు పరిహారం అందించాలి

**మూడునెలలకోసారి విజిలెన్స్ సమావేశాలు జరపాలి**
**ధాన్యం కొనుగోలుకు ఇప్పటినుండే ఏర్పాట్లు చేయండి**
**పీఎం ఆదర్శ్ యోజన కింద గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు**
**కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎస్ కె.విజయానంద్ ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితుల కు సకాలంలో పరిహారం అందేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ప్రజల్లో అవ గాహన కల్పిచేందుకు ప్రతినెలా 30వ తేదీన సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని, మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించి ఇందుకు సంబంధించి నమోదైన కేసులు, బాధితులకు అంది స్తున్న పరిహారం తదితర అంశాలను సమీక్షించాలని ఆదేశించా రు. సీజనల్ వ్యాధులు, మందుల పంపిణీ, ఆసుపత్రుల్లో పరిశుభ్రత, రోగ నిర్ధారణ సేవలు, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన, ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లిం పు, పెన్షన్ల రీ అసెస్మెంట్, పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్ తదితర అంశాలపై గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులకు పరిహారం చెల్లించేందుకు రూ.31.54 కోట్లు విడు దల చేయగా రూ.27.47 కోట్లు చెల్లించారని మిగతా నిధులను కూడా సకాలంలో చెల్లించాలని ఆదేశించారు.

**గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి**

గ్రామ వార్డు సచివాలయాల త్రీటైర్ స్ట్రక్చర్‌లో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్, డివిజన్ స్థాయిలో ఎంపీడీవో, మున్సి పల్ కమిషనర్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా గ్రామ, వార్డు సచి వాలయాల సిబ్బంది కూర్చునేందుకు వీలుగా తగిన స్థలం ఏర్పా టు చేయాలని అదేశించారు. పీఎం ఆదర్శ్ గ్రామ యోజనకు సంబంధించి మొత్తం 1174 గ్రామాలు ఎంపిక కాగా ఇప్పటికే 1017 గ్రామాలకు గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయగా మిగతా 157 గ్రామాలకు కూడా త్వరగా సిద్ధం చేయాలని కలక్టర్లను ఆదేశించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలు సిద్ధమైన వాటిలో ఇప్పటికే 752 ఆమోదం పొందగా వాటిలో 572 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించగా ఇంకా 602 ఆదర్శ్ గ్రామాలుగా ప్రకటించాల్సి ఉందన్నారు. గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్‌గా ఆయా ఆదర్శ గ్రామాలకు ఇప్పటివరకు రూ.60.50 కోట్లు విడుదల అయ్యాయని, సకాలంలో యూసీలు పంపితే మరిన్ని నిధులు కేంద్రం నుంచి మంజూరు చేయించుకోవచ్చని స్పష్టం చేశారు.

**ధాన్యం కొనుగోలు ముందస్తు చర్యలు**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి 3500 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు సంబంధించిన మిషినరీ, టార్పాలిన్లు, గోనె సంచులు, తగిన సిబ్బందికి సంబంధించిన సన్నాహక ఏర్పాట్లన్నీ ఇప్పటినుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గత సీజన్‌లో 35.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా ఈసారి కేంద్ర ప్రభుత్వం మరో 15 లక్షల మెట్రిక్ టన్నులను అదనంగా కేటాయించిందని అం టే సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాల్సి ఉన్నందున ఇప్పటి నుండే తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలి**

ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం తదితర జిల్లాల్లో నవంబరు మొదటి వారం నుంచి పత్తి పంట కొనుగోలు చేయా ల్సి ఉంటుందని అందుకు కూడా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆక్వా సాగు చెరువుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి తూర్పు, పశ్చిమగోదావరి, కోనసీమ, నెల్లూరు తదితర జిల్లాల్లో రిజిస్ట్రేషన్లు పెండింగ్ అధికంగా ఉందని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత, మందులు లభ్యత తదితర అంశాలపై సమీక్షిస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తురక పాలెం, కురుపాం సంఘటనల నేపథ్యంలో అలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో సెర్ప్ సీఈవో వి.కరుణ, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి నాయక్, ఆ శాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, ఆ శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఏపీ ఎంఎస్ఐ డీసీ వీసీ అండ్ ఎండీ గిరీష్, గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## మైనారిటీ యువతకు ఖతార్‌లో ఉద్యోగ అవకాశాలు

- 13న విజయవాడలో ఎంపిక ఇంటర్వ్యూలు
- మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఖతార్ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో భాగంగా ప్రత్యేకంగా ఎంపిక ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం తెలిపారు. ఏపీ ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఓఎంసిఏపీ)ద్వారా ఖతార్ దేశంలోని దోహా ప్రాంతంలో హెూమ్ కేర్ నర్స్ (రిజిస్టర్డ్ నర్స్) ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హులైన మైనారిటీ వర్గాల యువతీ యువకులు http://naipunyam.ap.gov.in లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. హెూమ్ కేర్ నర్స్ ఉద్యోగానికి దరఖాస్తు చేసే యువతీ యువకుల వయస్సు 21 నుంచి 40 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. బి.ఎస్సీ లేదా జి.ఎన్.యమ్ నర్సింగ్ విద్యార్హత ఉండి, అనుభవం కూడా ఉండాలన్నారు. ఎంపికైన వారికి నెలకు సుమారు రూ.1.20 లక్షల జీతాన్ని ఆదాయపు పన్నును మినహాయించి పొందవచ్చునని, ఉచిత వసతి, రవాణా సదుపాయం కల్పిస్తారని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా నమోదును ఈనెల 12వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలను 13వ తేదీ నిర్వహిస్తామన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోలేక పోయినవారు 13వ తేదీన ఉదయం 10గంటలకు విజయవాడ రమేష్ ఆసుపత్రి రోడ్డులో గవర్నమెంట్ ఐ.టి.ఐ. కాంపస్‌లోని ఓఎంసిఏపి కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యుకు నేరుగా హాజరు కావచ్చునని మంత్రి ఫరూక్ తెలిపారు. మైనారిటీ వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని బి.ఎస్సీ/నర్సింగ్ అర్హత కలిగిన మైనారిటీ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని మంత్రి సూచించారు.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను 9988853335, 8712655686, 8790118349, 8790117279 ఫోన్ నెంబర్లకు సంప్రదించడం ద్వారా తెలుసుకోవచ్చని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా సత్వరమే భూ సమస్యల పరిష్కారం

**●పాతపట్నంలో రెవెన్యూ సదస్సులో భాగంగా రీ సర్వే ప్రారంభోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజిఆర్**




పాతపట్నం (చైతన్యరథం): ప్రజల సమక్షంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ రెవెన్యూ సదస్సులలో భాగంగా రీ సర్వే నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రెవెన్యూ శాఖలో ఆన్లైన్ ట్యాంపరింగ్, రికార్డులు తారు మారుపై అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదుల స్వీకరించి పరిష్కరిస్తారని ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు,గ్రామస్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు పాల్గొని, సమస్యలకుపరిష్కారం చూపుతారని అన్నారు. పాతపట్నం నియోజకవర్గం కొరసవాడ గ్రామంలో రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కార కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ సదస్సు -గ్రామ సభలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొని... గత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్లో జరిగిన మోసాలపై రైతులకు వివరిస్తూ ఈ రెవెన్యూ సదస్సులో పట్టాదారు పుస్తకాల్లో తప్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని తెలుపుతూ ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత ప్రభుత్వం పట్టా పట్టాదారు పుస్తకాలపై ముద్రించిన జగన్ ఫోటోలను తొలగించి భూ సర్వేలో జరిగిన తప్పులను సరిచేస్తూ రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి ఎం.కృష్ణమూర్తి, మండల అధికారులు గ్రామ ప్రజలు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం



విజయనగరం (చైతన్యరథం): విజయనగరం పైడితల్లి అమ్మవారి ఆలయ విస్తరణ పనులకు మాన్సాస్ ఛైర్మన్, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, సతీమణి సునీలా గజపతి దంపతులు గురువారం శంకుస్థాపన చేశారు. రూ.1.80 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని అశోక్ గజపతి తెలిపారు. పైడితల్లి అమ్మవారు ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి -అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఆలయ ఈవో శిరీష, భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, అధికారులు పాల్గొన్నారు.

## గో బ్యాక్ జగన్... నర్సీపట్నంలో దళిత సంఘాల నిరసన



నర్సీపట్నం (చైతన్యరథం): మాజీ సీఎం జగన్ పర్యటనను నిరసిస్తూ అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో దళిత సంఘాలు ఆందోళన చేపట్టాయి. పట్టణంలోని కూడలిలో దళిత నేతలు, ఆయా సంఘాల ప్రతినిధులు మానవహారంగా ఏర్పడి జగన్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ హయాంలో మత్తు వైద్యుడు డాక్టర్ సుధాకర్‌కు జరిగిన అవమానాలు, వేధింపులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ పీపీఈ కిట్ అడిగినందుకు ఆయన్ను మానసికంగా వేధించారని దళిత సంఘాలు ఆరోపించాయి. సుధాకర్ మృతికి గత ప్రభుత్వమే కారణమని దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఒక దళిత మేధావికి జగన్రెడ్డి చేసిన సన్మానం ఇది', 'జగన్రెడ్డి ప్రభుత్వంతో పోరాడి అలసిపోయి ఆగిన దళిత గుండె' అంటూ డాక్టర్ సుధాకర్ ఫొటోలతో ఉన్న ప్లకార్డులను దళిత నేతలు ప్రదర్శించారు. 'జగన్ గోబ్యాక్' అంటూ నినదించారు. అంతకుముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత నేతలు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు.

# ఏపీలో కేరళను తలపించే సరికొత్త టూరిజం



టూరిస్టులు, ఏపీ ప్రజలకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఫ్యామిలీ , ఫ్రెండ్స్ తో కలసి ఆనందంగా గడిపేందుకు ప్రభుత్వం సరికొత్త అడ్వెంచర్ టూరిజంను ఏర్పాటు చేస్తోంది. ఇకపై పడవలోనే బస చేసే విధంగా హౌస్ బోట్లను అందుబాదులోకి తీసుకురానుంది. ఈ ప్రభుత్వ నిర్ణయంతో కేరళను తలపించేలా హౌస్ బోట్ పర్యాటకాన్ని ప్రజలకు మరింత చేరువ చేయనుంది. ప్రభుత్వ, ప్రవేట్ పార్టనర్షిప్ (పీపీపీ) విధానంలో ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది. సూర్యలంక , రాజమండ్రి , భవానీ ఐలాండ్ లో సంక్రాంతి నాటికి ఐదు హౌస్ బోట్ లు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అడ్వెంచర్ టూరిజంలో భాగంగా వీటిని నడిపేందుకు కేరళతో పాటు ఏపీకి చెందిన కొన్ని ప్రవేట్ సంస్థలు ముందుకొచ్చాయి. మొత్తం పది చోట్ల హౌస్ బోట్ లను నడపాలని అధికారులు ప్రతిపాదించారు. హౌస్ బోట్స్ అందుబాటులో ఉండే ప్రాంతాలు

ఈ హౌస్ బోట్స్ విజవాడలోని బేరం పార్క్ నుంచి బయలుదేరి భవానీ ద్వీపం చుట్టూ తిరిగి పవిత్ర సంగమం వరకు వెళుతోంది .. తర్వాత ప్రకాశం బ్యారేజ్ వరకు వస్తుంది.. భవానీ ఐలాండ్ వద్ద యాంకర్ పాయింట్ పెట్టి బోట్లను రాత్రి నిలిపివేస్తారు.. అందులో పర్యాటకులు బస చేయవచ్చు.. ఉదయం మళ్లీ బయలుదేరి బేరం పార్కుకు బోటు చేరుతుంది.. ఇక రాజమండ్రిలోని పద్మావతి , సరస్వతి ఘాట్‌ల నుంచి బొట్లు బయలుదేరుతాయి.. పిచ్చుకలంక, బ్రిడ్జిలంకల మీదుగా ధవళేశ్వరం వెళతాయి. గోదావరి నది అందాలను తిలకిస్తూ పలు లంకల మీదుగా తిరిగి అదే మార్గంలో బొట్లు వెనక్కి వస్తాయి.

ఒక్కొకమార్గంలో 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం చొప్పున బోట్లను నడపనున్నారు.. మధ్యాహ్నం 2 గంటలకు బోటు బయలుదేరితే మరుసటి రోజు ఉదయం 11 గంటలకు తిరిగొచ్చేలా ఏర్పాట్లు చేశారు. రాత్రికి బోటులోనే భోజనం ఏర్పాటు చేస్తారు. హౌస్ బోటు నడిపేందుకు ముందుకువచ్చిన సంస్థలకు ఏపీ ప్రభుత్వం పర్యాటక విధానం 2024 -2029 ప్రకారం విద్యుత్ రాయితీ, ఏడేళ్ల వరకు ఎస్టిజీఎస్టీ తిరిగి చెల్లింపు , సబ్సిడీలను అందించనుంది.

# పల్లెవెలుగు బస్సుపై కుప్పకూలిన విద్యుత్ స్తంభం... రెప్పపాటులో తప్పిన ప్రమాదం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు జిల్లాలో ఏపీ ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. గుంటూరు నుండి టెంపుల్ అమరావతికి పల్లె వెలుగు బస్సు వెళుతోంది. అదే సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి వర్షం కురవడం మొదలైంది. గుంటూరు నుండి వివిధ బస్టాపుల్లో ముప్పై ఐదు మంది వరకూ ప్రయాణీకులు బస్సు ఎక్కారు. ఏపి 39యుజెడ్ 5677 నంబర్ గల పల్లె వెలుగు బస్సు వర్షం పడుతుండటంతో నెమ్మదిగా వెళుతోంది. బస్సు అమరావతి మండలం యండ్రాయి చేరుకునే సరికి గాలి కూడా మొదలైంది. గాలి హోరుకు చింత చెట్టు కొమ్మలు ఒక్కసారిగా విద్యుత్ వైర్లపై పడింది. వైర్లపై పడటంతోనే షార్ట్ సర్క్యూట్ అయి విద్యుత్ వైర్లు తెగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. బస్సు నెమ్మదిగా వెళ్తుండటంతో వైర్లు తెగిపోయిన స్తంభం ఒక్కసారిగా ఆర్టీసీ బస్సుపై పడింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సు నిలిచిపివేశాడు. డ్రైవర్‌కు వెంటనే ఏం జరిగిందో అర్థం కాలేదు. ఆ తర్వాత రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభం బస్సుపై పడినట్లు గుర్తించాడు. స్తంభం బస్సుపై పడటంతోనే ప్రయాణీలకు భయాందోళనకు గురయ్యారు. ముప్పై ఐదు మంది ప్రయాణీకులు హాహాకారాలు చేస్తూ బ్రతుకు జీవుడా అంటూ బస్సు నుండి దిగిపోయారు. బస్సు దిగిన ప్రయాణీకులు ఆ సీన్ చూసి మరింత కంగారు పడ్డారు. విద్యుత్ వైర్లు తెగిపోయిన వెంటనే కరెంటు నిలిచిపోవడం, ఆపై విద్యుత్ స్తంభం పడినా విద్యుత్ సరఫరా జరగలేదు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. ఈ విషయాన్ని వెంటనే ప్రయాణీకులు పోలీసులకు, విద్యుత్ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన సిబ్బంది విద్యుత్ స్తంభాన్ని తొలగించి, ప్రయాణీకు అక్కడ నుండి అమరావతికి తరలించారు. కొద్దిసేపటి వరకూ వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతోనే ప్రయాణీకులు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## గరివిడి ఫేకర్ పరిశ్రమ కార్మికులకు పరిహారం అందజేత



గరివిడి (చైతన్యరథం): గరివిడి ఫేకర్ అల్లాయిస్ పరిశ్రమ కార్మికులు వీఆర్ఎస్ కింద జరిగిన ఒప్పందం మేరకు పరిహారంగా తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్మల్లిక్ నాయుడు గురువారం చెక్కులు పంపిణీ చేశారు. పరిశ్రమను శాశ్వతంగా మూసి వేయాలని యాజమాన్యం నిర్ణయం తీసుకున్న క్రమంలో కార్మికులు తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కళా వెంకటరావును ఆశ్రయించారు. ఆయన చొరవతో ఇరు వర్గాల మధ్య చర్చలు ఏర్పాటు చేశారు.

వీఆర్ఎస్ ద్వారా కార్మికులకు ఆర్థిక ప్యాకెజీ ఇవ్వడానికి అంగీకరించిన యాజమాన్యం ఆ మొత్తాన్ని చెల్లించడంతో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలు తీసుకోవాలి : గంటా




ఆనందపురం (చైతన్యరథం): కడుపులో పెరుగుతున్న శిశువు ఆరోగ్యానికి ప్రభుత్వం అందిస్తున్న పోషక పదార్థాలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన 8వ రాష్ట్రీయ పోషక మాసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పుట్టబోయే బిడ్డకు కావాల్సిన పోషకాలను శాస్త్రీయంగా ఎంపిక చేసి ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని గర్భిణులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యంపై సిబ్బంది ఇచ్చే సలహాలు.. సూచనలు పాటించాలన్నారు. కోట్లాది రూపాయల సంక్షేమ, అభివృద్ధి పనులకంటే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎక్కువ ఆనందం ఇస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టాలని ఆశీర్వదిస్తూ ప్రభుత్వం తరపున సీమంతాలు నిర్వహించారు.

# లాభసాటి వ్యవసాయం, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**●రైతుల కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, విధానాలు వివరించిన మంత్రి దుర్గేష్**



నిడదవోలు (చైతన్యరథం): లాభసాటి వ్యవసాయం, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం నిడదవోలు నియోజకవర్గంలోని సింగవరం గ్రామంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ వ్యవసాయ క్షేత్రాలను స్వయంగా సందర్శించారు. వరి పంట కోత, నూర్పిడి, ధాన్యం తూర్పార పనులు పరిశీలించారు. యంత్రంలో వరి పనలు వేయడానికి, నూర్చిన తరువాత చెత్తను కుప్ప పెట్టడానికి, ధాన్యాన్ని గోనె సంచుల్లోకి నింపడానికి రైతులు అవలంభిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. రైతుల సమస్యలపై, పంట దిగుబడిపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వ పనితీరు, రైతు సేవా కేంద్రాల పనితీరు, రైతుల సమస్యల విషయంలో అధికారుల స్పందనపై అన్నదాతల అభిప్రాయం తీసుకున్నారు. అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ యోజన తొలి విడత ఆర్థిక సాయం, సకాలంలో ధాన్యం సేకరణ, డబ్బులు జమ చేయడం, గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు విడుదలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. రబీలో ధాన్యం సేకరణకు తీసుకుంటున్న చర్యలను తెలిపారు. రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన పంటను సకాలంలో సేకరించి డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు.సీఎం చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అని రైతులకు తెలిపి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను, విధానాలను వివరించారు. మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా తమ పొలాల్లోకి వచ్చి కలవడంపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# జగన్ నర్సీపట్నం పర్యటన అట్టర్ ప్లాప్ : మాజీ మంత్రి పీతల సుజాత



చింతలపూడి (చైతన్యరథం): రాష్ట్రంలో అల్లర్లు, అలజడులు సృష్టించడమే జగన్ పని అని... గురువారం జగన్ నిర్వహించిన నర్సీపట్నం పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ మంత్రి, ఏపీ డబ్ల్యూసీఎఫ్సీ ఛైర్మన్ పీతల సుజాత మండిపడ్డారు. ఈ మేరకు ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. పర్యటనల పేరుతో రాష్ట్రంలో విధ్వంసం సృష్టించాలనే కుట్రలకు వైసీపీ తెరతీసింది. మాస్క్ అడిగిన పాపానికి దళితుడైన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడని ముద్రవేసి చంపేశారు. రాజకీయంగా జగన్ దిగజారిపోయారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వాళ్లే నిప్పు పెట్టి... రాష్ట్ర వ్యాప్తంగా అల్లర్లకు కుట్ర పన్నారు. కూటమి ప్రభుత్వం సమగ్రంగా విచారణ చేయగా వైసీపీ సర్పంచ్ గోవిందయ్య హస్తం ఉందని బయటపడింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలోతొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారు. వైసీపీ హయాంలో దళితులను ఊచకోత కోశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. వైసీపీ హయాంలో అంబేద్కర్‌ను అమవానించారు. అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి పేరు మార్చి జగన్ పేరు పెట్టుకున్నాడు. దళితుల మధ్య అలజడులు గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధిపొందాలని జగన్ చూస్తున్నారు. దళితులంతా ఏకమై మిమ్మల్ని తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయి. ఇది జగన్ గుర్తుపెట్టుకోవాలి. ప్రజలు మీకు 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదు. రేపు ఆ 11 కూడా మీకు ఉండవని జగన్ గుర్తుపెట్టుకోవాలి.

# రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి చింతలపూడి ఎమ్మెల్యే పాలాభిషేకం



ఏలూరు (చైతన్యరథం): చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం దళితుల మనోభావాలపై దాడి చేయడమే. ఇది దళితులను అవమానించడమే. విగ్రహ ధ్వంసం కేసులో వైసీపీ నేతలు గోవిందయ్య, ఇతరులు స్వయంగా పట్టుబడి జైలుకు వెళ్లినా జగన్ రెడ్డి మౌనంగా ఉండటం దేనికి సంకేతం. దళితులంటే జగన్‌కు ఎందుకు అంత చిన్న చూపు. విగ్రహాలు పగలగొట్టడం, తగుల బెట్టడం, రాష్ట్రంలో అశాంతిని రేకెత్తించేలా కుట్రలు చేయడం వైసీపీ నీచ రాజకీయ పేటెంట్. ఐదేళ్ల పాలనలో చెప్పుకోవడానికి చేసిన ఒక్క మంచి పని కూడా లేదని చింతలపూడి ఎమ్మెల్యే వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా కుట్రలకు పాల్పడిన వైసీపీని రాష్ట్రం నుంచి బాయ్కట్ చేయాలని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే పెద్దల డైరెక్షన్లోనే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడు తున్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి ప్రభుత్వం మీద బురద జల్లడానికి ప్రయత్నించిన వైసీపీ నీచ సంస్కృతిని ప్రజా సంఘాలు, కుల సంఘాలు ముక్తకంఠంతో కూటమి నాయకులతో దళిత సంఘాలతో కలిసి చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఏలూరు పట్టణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చింతలపూడి ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ కృరత్వమే తప్ప మానవత్వం తెలియని నేతలు తాడేపల్లి ప్యాలెస్లో ఉన్నారని. అంబేద్కర్ విగ్రహాన్ని నాశనం చేసి నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్న వైసీపీ నేతలను సభ్యసమాజం నుంచి వెలివేయాలి అన్నారు. జగన్ రాష్ట్రంలో ఉండటానికి అర్హుడు కాదని అన్నారు.

# చిత్తూరులో అంబేద్కర్ విగ్రహ దహనం దారుణం




రాజమహేంద్రవరం (చైతన్యరథం): చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహం దహనం చేసిన వైసీపీ నాయకుల దుర్మార్గ చర్యలకు నిరసనగా తూర్పుగోదావరి జిల్లా దళిత నాయకులు టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు వేలాదిగా పాల్గొని నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి పుష్కర్ ఘాట్ నుండి గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసనగా రోడ్డుపై బైఠాయించి ఆందోళన తెలియజేశారు. తదుపరి అంబేద్కర్ విగ్రహంకు పాలాభిషేకం చేసి రాజ్యాంగం రక్షింపబడి వైసీపీ నాయకులు దళితులపై అంబేద్కర్ విగ్రహాలపై చేసే ఆకృత్యాలు నశించాలని నినాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం రాజమండ్రి రూరల్ నియోజకవర్గం టీడీపీ ఎస్సీ నాయకులు మరియు దళిత నాయకులు పాల్గొన్నారు.

# వసతిగృహాలకు వసతులు కల్పనలో ఎలాంటి లోటు లేదు

**●ఆకతాయిల తీరు మారకపోతే జైలుకు పంపిస్తాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**●బిసి బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ఐదేళ్ళ వైసీపీ పాలనలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను గాలికి వదిలేశారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ15 నెలల్లో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. గణేష్ చౌక్‌లో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని గురువారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలకు అందుతున్న సదుపాయాలు,రక్షణ చర్యలు గురించి ఆయన ఆరా తీశారు. సదుపాయాలు బాగున్నాయని, భోజనం కూడా బాగుంటోందని, పాలు,గుడ్డు ఇస్తున్నారని, రక్షణ చర్యలు కూడా చేపట్టారని, తామంతా నిశ్చింతగా ఉన్నామని బాలికలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో ఆనందంగా చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఈ హాస్టల్ లో ఉన్న 20 మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉండేవని 100 మంది బాలికలు ఉంటే కేవలం రెండు మాత్రమే పని చేసేవని ఆయన అన్నారు. బాలికలు విద్యాలయాలకు వెళ్ళడానికి తెల్లవారుజామున లేచి తయారవ్వాల్సివచ్చేదని ఆయన గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే సీఎస్సార్ నిధులతో వసతి గృహంలో మరుగుదొడ్లు బాగు చేయించి అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అలాగే వై.జంక్షన్ వద్ద ఉన్న బాలుర వసతి గృహంలో కూడా మరుగుదొడ్లు బాగుచేయించామని, అదనంగా మరుగుదొడ్లు కట్టించామని,30 మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కాలేజీ వద్ద ఉన్న ఎస్టీ వసతి గృహంలో కూడా సీఎస్సార్ నిధులతో సదుపాయాలు కల్పించామని ఆయన వివరించారు. ఇక్కడ రంపచోడవరం,మారేడుమిల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ 15 నెలల్లో పేపరుమిల్లు తదితర వాటినుంచి రూ.86 లక్షల సీఎస్సార్ నిధులతో వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.

# ఏపీలో అలజడులు సృష్టించేందుకు వైసీపీ కుట్ర

ఉంగుటూరు: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని వైకాపా మూకలు అవమానించడంపై ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు తీవ్రంగా స్పందించారు. ఏలూరు జిల్లా భీమడోలులోని తన కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు వైకాపా కుట్రలు చేస్తోందన్నారు. వైకాపా మద్దతుతో గెలిచిన సర్పంచి గోవిందయ్య ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించినందుకు జగన్, వైకాపా నేతలను రాష్ట్రం నుంచి బహిష్కరించాలన్నారు. గురువారం విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో నిబంధనలు వ్యతిరేకిస్తూ జగన్ ప్రవరించారని ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# డ్రెయిన్ల నిర్మాణానికి పటిష్ట ప్రణాళిక

**●అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**●టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు (చైతన్యరథం) : డ్రెయిన్ల నిర్మాణంలో పటిష్ట ప్రణాళిక అవసరమని, దీనికి సంబంధించి అధికారులు సమన్వయంతో పని చేయాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు నగరంలోని నాజ్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు డ్రెయిన్ల నిర్మాణానికి అవసరమైన ప్రణాళికల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రెయిన్ల నిర్మాణంలో ఎదురయ్యే ఇబ్బందులు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్ మ్యాప్ తయారు చేయాలని సూచించారు. డ్రెయిన్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గుంటూరు నగరంలో వందల కోట్ల రూపాయలతో సీసీ డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వంలో గుంతలమయంగా ఉన్న రోడ్ల సమస్యలను అధిగమిస్తూ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని విభాగాల అధికారులు నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# వైసీపీ తప్పుడు ప్రచారాలకు దేవలంపేట ఘటన పరాకాష్ట

**●స్వార్థ రాజకీయాల కోసం అంబేద్కర్ విగ్రహాన్ని వాడుకోవటం హేయమైన చర్య**



తెలిసి కూడా, వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులే ఈ దారుణానికి పాల్పడ్డారని మోపే ప్రయత్నం చేశారని విమర్శించారు. దేశమంతా తలదించుకునేలా చేసిన ఈ దారుణమైన రాజకీయ కుట్రపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై నిందలు మోపేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు దేవలంపేట అంబేద్కర్ విగ్రహం ఘటనతో పరాకాష్టకు చేరింది. దళిత జాతి జనోద్ధారకుడు, భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని వైసీపీ నాయకులు స్వార్థ రాజకీయాలకు వాడుకోవాలని చూడటం హేయమైన చర్య అంటూ టీడీపీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శావల దేవదత్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ ఖండించారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపేటలో బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ప్రమాదవశత్తు నిప్పు అంటుకుంటే ఆ అంశాన్ని కూడా తమ నీచ రాజకీయాలకు వాడుకోవాలని చూసిన వైసీపీ రాజకీయ వైఖరికి నిరసనగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన గురువారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించటంతో పాటు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు అధ్యక్షులు నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... జగన్‌మోహన్ రెడ్డి పాలన ఐదేళ్లపాటు విధ్వంసకరంగా సాగింది. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా కూడా అదే కుట్రపూరిత రాజకీయాలు కొనసాగిస్తున్నాడు" అన్నారు. వాస్తవానికి, అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న పూరిపాకకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఆ మంటలు విగ్రహానికి వ్యాపించాయి. ఈ విషయం పూర్తిగా దళితులపై దౌర్జన్యాలు, తప్పుడు కేసులు, అవినీతి చర్యలు జగన్ పాలనలో విపరీతంగా జరిగాయని గుర్తుచేశారు. వైద్య కళాశాలల విషయంలో కూడా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, హైకోర్టు ఇప్పటికే పీపీపీ విధానంపై స్పష్టతనిచ్చిందని అన్నారు. ప్రజలు వైసీపీని సమాధికట్టారు. అయినా జగన్ ఇంకా మోసపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నాడు" అని రఘురామ్ మండిపడ్డారు.

రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ శ్యావల దేవదత్ మాట్లాడుతూ... వైసీపీ నేతల సంస్కృతి కోర్టులపైనా తప్పుడు ప్రచారం చేయడం వరకూ దారితీసిందని విమర్శించారు. సొంత బాబాయిని హత్య చేసి, దాన్ని రాజకీయ ఆయుధంగా వాడుకోవడం, లేని పింక్ డైమండ్ కథలు కల్పించడం, రోడ్డు ప్రమాదంలో మరణించిన పాస్టర్ ప్రవీణ్ మృతిని మతానికి ముడిపెట్టడం – ఇవన్నీ వైసీపీ నీచ రాజకీయాలే" అన్నారు.

ఎన్టీఆర్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సొంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ... ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగిందన్నారు విగ్రహాలు పగలగొట్టడం, తగలబెట్టడం వైసీపీ రాజకీయ పేటెంట్ అని అన్నారు. అంబేద్కర్‌ను నిజంగా గౌరవించాలంటే రాజ్యాంగాన్ని నిజాయితీగా అమలు చేయాలి. కానీ వైసీపీ మాత్రం రాజ్యాంగాన్నే రాజకీయాలకు వాడుకుంటోంది" అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు ఆధారంగా వైసీపీ సర్పంచ్ గోవిందయ్య పన్నిన కుట్ర బహిర్గతమైందని చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్ నుండే ఈ కుట్ర పుట్టిందని, అభివృద్ధిని అడ్డుకోవాలనే వైసీపీ ఉద్దేశం స్పష్టమైందని విమర్శించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు వైసీపీకి ఘోరీ కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ నాయకుల నివాళి



బాపట్ల (చైతన్యరథం): చిత్తూరు జిల్లాలో వైసీపీ నేతలు అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించి.. ఆ తప్పును టీడీపీపై నెట్టడంపై బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మండిపడ్డారు. జమ్ములపాలెం బ్రిడ్జి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎంపీ కృష్ణ ప్రసాద్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, తదితర టీడీపీ నాయకులు నిరసనలో పాల్గొన్నారు.

# వైసీపీ నేతల తీరును ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

మచిలీపట్నం (చైతన్యరథం) : రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు వైకాపా నేతలు ప్రయత్నిస్తున్నారని.. ఇందులో భాగంగానే అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి ప్రభుత్వం మీద బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ విమర్శించారు. కృష్ణా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచవరపు ఆదినారాయణ అధ్యక్షతన మచిలీపట్నం పట్టణంలోని లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి గురువారం పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, కృష్ణా జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకే వైకాపా నేతలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు.



# వైసీపీ డైరెక్షన్‌లోనే అంబేద్కర్ విగ్రహ ధ్వంసానికి కుట్ర

**●హనుమాన్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించిన టీడీపీ శ్రేణులు**

గన్నవరం (చైతన్యరథం): చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి శాంతిభద్రతలకు విఘాతం కల్పించేలా కుట్రలకు పాల్పడిన వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని గన్నవరం నియోజకవర్గ బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ జిల్లా, రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దవలంపేటలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అనుచరుడు వైసీపీ సర్పంచ్ గోవిందయ్య నిప్పుపెట్టి దానిని తెలుగుదేశం నేతలపైకి నెట్టాలని చేసిన కుట్రకు నిరసనగా ఈరోజు ఉదయం కృష్ణాజిల్లా, బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్జంక్షన్లో బాపులపాడు మండల పరిషత్ ఆవరణలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలదండలు వేసి వైసీపీ దళిత వ్యతిరేకపార్టీ అంటూ నినాదాలు చేసి అంబేద్కర్కు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ నేతలు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గుండపనేని ఉమావరప్రసాద్, మూల్పూరి సాయికళ్యాణి తదితరులు మాట్లాడుతూ... 2019-2024లో వైసీపీ ప్రభుత్వ హయాంలో 56వేల మంది దళితులపై దాడులు, 192 మందిని హత్య చేశారని స్వయంగా రాజ్యసభలో కేంద్రం వెల్లడించిందని, జగన్ రెడ్డి పాలనంతా దళితులపై దాడులు, విధ్వంసాలే జరిగాయని, కూటమి ప్రభుత్వంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం సాగిస్తుంటే అశాంతిని రేకెత్తించే విధంగా జగన్ కుట్రలు లేపుతున్నారని అన్నారు.



# ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిధి

**●లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. జీవితంలో అనుకోని పరిస్థితుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం చేయూతగా నిలుస్తోందని, ఆపదలో ఉన్న ప్రజల పక్కనే నిలబడటమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారిలు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పాలనలో ఎవ్వరూ నిరాశలో ఉండకూడదు. ప్రజల కష్టాలు తీరే వరకు ప్రభుత్వం తోడుగా ఉంటుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి రూపంలో నేరుగా చేయూత అందించడం ప్రభుత్వం మానవతా విలువలకు నిదర్శనం," అని ఎమ్మెల్యే గళ్ళా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, టీడీపీ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులకు రూ.9 కోట్ల కేటాయింపు

చిలకలూరిపేట (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమంతో పాటు.. ప్రజలకు అవసరమైన కనీస వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమం.. అభివృద్ధి కలగలసిన సుపరిపాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆర్థిక సమస్యలు వేధిస్తున్నా కూడా ప్రజలకు ఇబ్బంది కలగకూడదన్న సదుద్దేశంతోనే వర్షాలకు దెబ్బతిన్న ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌లకు ప్రభుత్వం సకాలంలో నిధులు కేటాయించిందన్నారు. నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌ల నిమిత్తం ప్రభుత్వం రూ.9 కోట్లు మంజూరు చేయడంపై ప్రత్తిపాటి పుల్లారావు హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతులకు బుధవారం ప్రభుత్వం రూ.వెయ్యికోట్లు విడుదల చేసిందని, దానిలో భాగంగా నియోజకవర్గంలోని మూడు ప్రధాన రోడ్ల మరమ్మతులకు రూ.9 కోట్లు కేటాయించారని ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దింతెనపాడు – సాతులూరు ఆర్ అండ్ బీ రోడ్డు మరమ్మతులకు రూ.5 కోట్లు, చిలకలూరిపేటలోని టిడ్కో గృహాల సమీపం నుంచి కమ్మవారిపాలెం, కట్టుబడివారిపాలెం మీదుగా యూటీ కూడలి వరకు ఉన్న రోడ్డు మరమ్మతులు, వీ.ఎన్.పీ రోడ్డు నుంచి గణపవరం మీదుగా వేలూరు వరకు ఉన్న రోడ్డు మరమ్మతులకు మరో రూ.4 కోట్లు కేటాయించినట్టు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల విజ్ఞప్తులపై స్పందించి రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు ఆయన చెప్పారు.



# నేడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశం

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా శుక్రవారం నాడు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాయలసీమ, తమిళనాడు మీదుగా సముద్రమట్టానికి సగటున 0.9 కి.మీ. ఎత్తులో కొనసాగుతోందని తెలిపింది. దీని ప్రభావంతో అల్లూరి దక్షిణ ఒడిశా నుంచి మన్నార్ గల్ఫ్ వరకు వ్యాపించిన ద్రోణి గురువారం దక్షిణ ఒడిశా నుంచి కొమోరిన్ ప్రాంతం వరకూ కోస్తాంధ్ర, సీతారామరాజు, రాయలసీమ జిల్లాల్లో శుక్రవారం నాడు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో వర్షాలు పడతాయని హెచ్చరించింది.

# నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరు రాక

**- శరవేగంగా జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్**



నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సర్వేపల్లిలో రూ.600 కోట్లతో నిర్మితమైన విశ్వ సముద్ర బయో ఇథనాల్ ఫ్యాక్టరీను సీఎం చంద్రబాబు నాయుడు నేడు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆయన నందగోకులం స్కూల్, గోశాలను కూడా సందర్శించను న్నారు. సీఎం పర్యటనను దృష్టిలో పెట్టుకుని అధికారులు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, సమన్వయకర్త వెంకటేష్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా సుమారు 1000 మంకి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయని సోమిరెడ్డి తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధి దిశగా సర్వేపల్లిలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.



## ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు అందాలి

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



కోవూరు, (చైతన్యరథం): పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం రాజుపాళెం గ్రామంలో ఆమె వ్యాపారులకు, ప్రజలకు జీఎస్టీ 2.0 ప్రయోజనాలపై అవగహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జీఎస్టీ సంస్కరణలకు సంబంధించిన వివరాలతో కూడిన ప్ల కార్డులు ప్రదర్శిస్తూ వ్యాపార కూడలిలో చిన్నపాటి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారు షాపుల వద్దకు వెళ్లి ఏ ఏ వినియోగ సరుకులపై ఎంత శాతం జి ఎస్ టి తగ్గింది అనే విషయాన్ని అటు వ్యాపారస్థులకు ఇటు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ధరలు తగ్గి ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని నేడు 2 స్లాబులకు తీసుకు రావడం పట్ల వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటికీ జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికెళ్లి ప్రజలకు విడమర్చి చెప్పాలన్నారు. సామాన్యులు ఉపయోగించే 83 రకాల వస్తువుల మీద జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయన్నారు. గతంలో వ్యవసాయ ట్రాక్టర్ల పై 12 శాతం, ఇప్పుడు 5 శాతానికి తగ్గించారని, ట్రాక్టర్ల టైర్లు, ఇతర స్పేర్ పార్ట్స్ పై 18 శాతాన్ని ప్రస్తుతం 5 శాతానికి తగ్గిందన్నారు. హార్వెస్టర్, రోటావేటర్ లాంటి వ్యవసాయ పరికరాలు, ఫర్టిలైజర్స్, పురుగు మందులు, డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించిన స్ప్రింక్లర్ల పై గతంలో 12 నుంచి 18 శాతం, యిప్పుడు 5 శాతానికి తగ్గించారన్నారు. గతంలో బియ్యం. ఉప్పు, పప్పు, పాలు, గుడ్లు తదితర ఆహార వస్తువులపై 5 శాతాన్ని పూర్తిగా మినహాయించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉపయోగించే నోట్ బుక్స్, పెన్స్ లాంటి స్టేషనరీ ఉత్పత్తులపై గతంలో 5 నుంచి 12 శాతాన్ని పూర్తిగా తొలగించి జీరో శాతం జాబితాలో చేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టీడీపీ నాయకులు మందపాటి రమణారెడ్డి, సిద్దార్థ, బాబ్జి, ఎల్లం దయాకర్ నాయుడు, టిడిపి ఉపాధ్యక్షులు కరకట్ట మల్లికార్జున, %uచీఖజ% నాయకులు ఆరె విల్సన్, మండల ఎస్సి సెల అధ్యక్షులు కరకట్ట సోమేశ్వరరావు, మహిళా నాయకురాలు మల్లి లక్ష్మి టీడీపీ క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## తాడేపల్లి ప్యాలెస్ నుంచే అంబేద్కర్ విగ్రహం ధ్వంసానికి కుట్రలు

**గొల్ల నరసింహయాదవ్ ఆరోపణ**



తిరుపతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ సంస్థ చైర్మన్, గొల్ల నరసింహయాదవ్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తిరుపతి పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌తోనే వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని పేర్కొన్నారు. ఈ ఘటనలో వైసీపీ సర్పంచ్ గోవిందయ్య సహా పలువురు పాత్రధారులుగా ఉన్నట్టు సీసీ కెమెరా, ఫోన్ లొకేషన్, కాల్ లిస్టుల ఆధారాలతో స్పష్టమైందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దళితులపై వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. ఇటువంటి కుట్రలకు పాల్పడిన జగన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీని రాష్ట్రం నుంచి బహిష్కరించాలన్నారు. వైసీపీ పాలనలో దళితులపై 56 వేల దాడులు, 192 హత్యలు జరిగాయని కేంద్రం రాజ్యసభలో వెల్లడించిందని గుర్తు చేశారు. అంబేద్కర్‌ను రాజకీయ ఆయుధంగా వాడటాన్ని తీవ్రంగా ఖండించారు. పింక్ డైమండ్ నుంచి ఉచిత బస్సు ప్రయాణం దాకా ప్రతి అంశంపైనా వైసీపీ తప్పుడు ప్రచారమే చేసినట్టు నరసింహయాదవ్ విమర్శించారు. ప్రజలు జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలను గమనించి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**చిన్నారులతో కలిసి కేక్ కట్ చేయించి తినిపించిన టీడీపీ నాయకులు**

గిద్దలూరు, (చైతన్యరథం): పట్టణంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణం, పాములపల్లె రొడ్డులోని అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి టీడీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్బంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కేక్ కట్ చేయించి తినిపించారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిడతల రవితేజ, గిద్దలూరు మద్దిలేటి, బొర్రా రాఘవేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## జగన్ ఉత్తరాంధ్ర పర్యటన సిగ్గుచేటు

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్**



అమరావతి, (చైతన్యరథం): చిత్తూరు జిల్లా వెదురు కుప్పం లో వైసీపీ నేతల డైరెక్షన్లోనే అంబేద్కర్ విగ్రహం ధ్వంసం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు విజయవాడలో గురువారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా పాతర్ల రమేష్ మాట్లాడుతూ అల్లర్లు సృష్టించేందుకే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి తమ ప్రభుత్వంపై బురద డానికే వైసిపి కుట్ర పన్నుతుందని ఇలాంటి వైసీపీ నీచ సంస్కృతిని ప్రజాసంఘాలు కుల సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు జగన్ వ్యక్తిగత ప్రయాణ కోసమే తమ ప్రభుత్వం పైన విష ప్రచారం చేస్తున్నారని ఆయన నవిమర్శించారు పిపిపి విధానము ప్రైవేటుకరణకు తేడా తెలుసుకోకుండా జగన్ వ్యక్తిగత ప్రజల కోసమే నిందలు వేయటం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. పీపీపీ నిర్ణయాలు జగన్‌కు బోధపడకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు రాష్ట్రంలో మెడికల్ కాలేజీలపై పై జగన్ విష ప్రచారం చేసేందుకే ఉత్తరాంధ్ర పర్యటన చేస్తున్నారన్నారు. జగన్ ఐదేళ్లు దుర్మార్గపాలన చేశాడన్నారు. జగన్ చేసిన పాపాలు ఆత్మ పరిశీలన చేసుకోని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు మెడికల్ కాలేజీ పైన అంత ప్రేమ ఉంటే దళితుడైన డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు పోలీసులతో నడిరోడ్డుపై కొట్టించే హింసించి చంపేంత వరకు ప్రయత్నించిన జగన్ మెడికల్ కాలేజీలపైన ఎంత ప్రేమ ఉందో ? అందరికీ తెలుసని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక చంద్రబాబు పై తమ ప్రభుత్వంపై జగన్ విషం కక్కుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు వర్మ దేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పరిశపోగు రాజేష్ రత్నాకర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో పేదలకు భారీ బహుమతి

## అనంతపురంలో ఆర్థికమంత్రి పయ్యావుల, ఎంపీ లక్ష్మీనారాయణ, కలెక్టర్ ఆనంద్ విస్తృత ప్రచారం



అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న శివశంకర్, రూప మెడికల్ షాపులలో గురువారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌లో భాగంగా ధరల తగ్గింపుపై రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. తగ్గిన ధరల ప్రకారం మందులను విక్రయిస్తున్నారా లేదా అనేది దుకాణాల యజమానులను, వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి, ఎంపీ, కలెక్టర్ స్వయంగా అటు వ్యాపారులతోనూ ఇటు వినియోగదారులతోనూ మాట్లాడారు. తగ్గించిన ధరల ప్రకారమే మందులను విక్రయిస్తున్నామని మంత్రికి మెడికల్ షాపుల యజమానులు వివరించారు. అనంతరం పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వమని పోస్టర్లను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ హేమ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ఈనెల 16వ తేదీన కర్నూల్‌లో జరుగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సూపర్ జీఎస్టి సూపర్ సక్సెస్ భారీ బహిరంగ సభ కార్యక్రమాల గురించి పార్కింగ్ సదుపాయాల గురించి ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్న జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

## విలాస భవనాలు దర్జాగా కట్టుకున్నారు... మెడికల్ కాలేజీలను గాలికొదిలేశారు!

# కిలాడీ జగన్ డైవర్షన్ పాలిటిక్స్

## వైసీపీ తీరుపై విరుచుకుపడిన మంత్రి సవిత




సోమందేపల్లి, (చైతన్యరథం): ప్రజా వేదిక కూల్చడం తెలిసిన జగన్, తనకోసం ప్యాలెస్‌పై ప్యాలెస్ కట్టుకొనే జగన్ మెడికల్ కాలేజీలు ఎందుకు పూర్తి చేయలేదని మంత్రి సవిత నిలదీశారు. శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక వైద్య భవనాన్ని గురువారం మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి డైవర్షన్ రాజకీయాలు మొదలు పెట్టారన్నారు. జగన్మోహన్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలను గమనించిన ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే దారిమళ్లించారన్నారు. జగన్ మెడికల్ కాలేజీలపై చేస్తున్న విష ప్రచారంపై మండిపడ్డారు. సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకోవడం తెలిసిన జగన్‌కు మెడికల్ కాలేజీలు నిర్మించడం తెలియదా అంటూ ప్రశ్నించారు. 2014 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ హాస్టల్ నిర్మాణాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే గాలికి వదిలేశారన్నారు. తాము కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన మెడికల్ కాలేజీలను వదిలివేయవచ్చు కానీ పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలని తిరిగి పీపీపీ పద్ధతిలో ప్రారంభించదలచామన్నారు. ఎన్ని బెదిరింపులకు పాల్పడిన మెడికల్ కాలేజీలో పూర్తి చేస్తామని మంత్రి సవిత అన్నారు. వైసీపీ వాళ్ళు ప్రారంభించిన డిజిటల్ బుక్‌లో ఎవరి పేర్లు ఉన్నాయో అందరికీ తెలిసిందేనని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు ఉదయం ఒంగోలు నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో 36 మంది లబ్ధిదారులకు 65 లక్షల 36 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

# దళిత ద్రోహి జగన్‌రెడ్డి

## విరుచుకుపడిన ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, శ్రావణిశ్రీ

అనంతపురం, (చైతన్యరథం): వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దళితులంటే అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ చిన్నచూపేనని మడకశిర ఎమ్మెల్యే రాజు అన్నారు. ఇటీవల చిత్తూరుజిల్లా, వెదురుకుప్పం మండలం, దేవళంపేట గ్రామంలో వైసీపీ సర్పంచ్ గోవిందయ్య ఉద్దేశపూర్వకంగా భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతపురంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణిశ్రీతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించే దుర్మార్గుడు జగన్ అన్నారు. విదేశీవిద్య పథకానికి అంబేద్కర్ పేరును చంద్రబాబు పెడితే ఆ పేరును తీసేసి, తన పేరు పెట్టుకున్న దళిత ద్రోహి జగన్ అన్నారు. కేంద్రం రూ.1400కోట్లు కేటాయిస్తే...వాటిని తీసుకునేందుకు, కాంట్రాక్టర్ల వద్ద వందశాతం కమీషన్లు తీసుకుని అరకొర పనులు చేసి నేడు ఏదో చేసేశానంటూ గొప్పలు చెప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. కాంట్రాక్టర్ల వద్ద కమీషన్లు దండుకున్న విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు కలరింగ్ ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రజలను జగన్మోహన్ రెడ్డి పర్యటనల పేరుతో ఇబ్బందిపెడుతున్నాడన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ, టీడీపీ క్రిస్టియన్స్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామిదాస్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మీనరసింహ, శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు శ్రీనివాసులు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల మురళి, ఎస్సీ సెల్ నాయకులు బంగినాగ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు, దళితులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకు మేలు

## ఎమ్మెల్యే పరిటాల సునీత అవగాహన, ప్రచారం, మాదాపురంలో పలువురు టీడీపీ నాయకుల కుటుంబాలకు పరామర్శ




రాప్తాడు, (చైతన్యరథం): ప్రభుత్వం తాజాగా తగ్గించిన జీఎస్టీ ధరల ప్రకారమే వస్తువులు కొనుగోలు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం పేరూరు గ్రామంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న వ్యాపారులు, రైతులు, దుకాణాల వద్ద వెళ్లి జీఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించారు. జీఎస్టీ ఎంత మేర తగ్గించారు.. మీరు కొంటున్న వాటిపై ప్రస్తుతం ఎంత జీఎస్టీ వేశారన్నది ఆరా తీశారు. ఎవరైనా పాత జీఎస్టీల ప్రకారం వసూళ్లు చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. గతంలో నాలుగు స్లాబుల ప్రకారం జీఎస్టీ ఉండేదని.. కానీ ఇప్పుడు రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీని వలన రైతాంగానికి ఎక్కువగా ప్రయోజనాలు ఉన్నాయన్నారు. రైతులు వాడే పనిముట్ల దగ్గర నుంచి యంత్రాల వరకు అన్నింటి మీద జీఎస్టీ తగ్గించారన్నారు. మరోవైపు మందులపై జీఎస్టీ భారీగా తగ్గించారన్నారు. ప్రతి దుకాణంలో తగ్గిన జీఎస్టీ ధరలు ఉంటాయని.. వీటిని గమనించి కొనుగోళ్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం మునుపు రామగిరి మండలం మాదాపురం గ్రామానికి ఎమ్మెల్యే సునీత వెళ్లారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ అధికారి ముత్తులూరి నాగభూషణ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన బోయ బ్రహ్మయ్య గత నెలలో అనారోగ్యంతో మరణించగా.. వారి నివాసానికి కూడా వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడద్దని మీకు అండగా ఉంటామని ఎమ్మెల్యే సునీత భరోసా ఇచ్చారు.

# బ్రిటన్ ప్రధానితో భారత్ ప్రధాని భేటీ

## - ముంబై రాజ్‌భవన్‌లో సమావేశం



రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలిసికట్టుగా అని రాసుకొచ్చారు. జూలైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' (ఎఫ్ టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారతకు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించనున్న భారత్ బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15 నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు.

# మరింత పకడ్బందీగా ఓటరు జాబితా సమగ్ర సవరణ

## - ఈసీకి సుప్రీం కోర్టు సూచన



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై సుప్రీం కోర్టులో గురువారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం కీలక వ్యాఖ్యలు చేసింది. కొన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు ఈసీ ప్రయత్నాలకు సహకరించకుండా తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలిపింది. బీహార్లో ఎస్బీఆర్‌పై దాఖలైన పలు పిటిషన్లపై గురువారం వాదనలు కొనసాగాయి. అంతకు ముందు ప్రతిపాదిత జాబితాలో పేరు ఉండి తుది జాబితాలో తొలగించిన 3.36 లక్షల ఓటర్ల వివరాలను అందజేయాలని సుప్రీం పేర్కొంది. వీటిని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీల ధర్మాసనం.. ఈ అంశం గందరగోళంగా ఉందని, వీరికి అప్పీలు చేసుకునే అవకాశం కల్పించాలని స్పష్టం చేసింది. ఇందుకోసం పారా లీగల్ వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని బిహార్ లీగల్ సర్వీసెస్ చైర్‌పర్సన్‌ను దేశించింది.బిహార్ ఎస్వీఆర్కు సంబంధించి పలువురు పిటిషనర్లు వాదనలు వినిపించారు. దాదాపు 10 శాతం ఓటర్లు తమ హక్కును కోల్పోయారని సామాజిక వేత్త యోగేంద్ర యాదవ్ తన పిటిషన్లో పేర్కొన్నారు. భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు చేరగా.. వారి నుంచి నిర్దేశిత ధ్రువీకరణ పత్రాల్లో ఒక్కటి కూడా తీసుకోలేదని ఆరోపించారు. వీటికితోడు లక్షలాది మహిళా ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని, లక్షల కుటుంబాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉంచటం కూడా పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం.. ఎన్నికల సంఘాన్ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. ఎస్ఐఆర్ను దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారని, బిహార్ అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారని, ఇప్పటికైనా మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేసింది. అధికారులకు వాళ్ళు ఏం చేస్తున్నారో అనే విషయం తెలుసునని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను అక్టోబర్ 16కు వాయిదా వేసింది.

# అఫ్ఘాన్ మంత్రి పర్యటనలో భారత్‌కు జెండా చిక్కు

## - అధికారుల నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి



తాలిబన్ ఆక్రమణలో ఉన్న అఫ్గానిస్థాన్ నుంచి విదేశాంగమంత్రి ఆమిర్ ఖాన్ ముత్తాఖీ తొలిసారి భారత్‌లో అడుగుపెట్టారు. వారం రోజులపాటు పలు భేటీల్లో పాల్గొంటారు. ఇక్కడే భారత్‌కు ఒక చిక్కొచ్చి పడింది. భారత్‌కు వచ్చిన అఫ్గాన్ మంత్రి భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ దోబాల్ చర్చలు జరపనున్నారు. 'దౌత్యపరమైన ప్రొటోకాల్ ప్రకారం, మన త్రివర్ణ పతాకంతో పాటు సందర్శనకు వచ్చిన నేత దేశానికి చెందిన జెండాను వారి వెనక లేక టేబుల్‌పై ఉంచాలి. ఇక్కడే అధికారులు డైలమాలో పడ్డారు. ఆ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించలేదు. అలాగే జెండాను కూడా, ఢిల్లీలోని అఫ్గాన్ రాయబార కార్యాలయంపై తమ జెండాను ఎగురవేయడానికి మన ప్రభుత్వం అనుమతించలేదు. ఇప్పటికీ ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్గానిస్థాన్ జెండానే అక్కడ ఎగురుతోంది. ఇటీవల ముత్తాఖీ, భారత అధికారుల మధ్య కాబుల్ సమావేశం జరిగింది. అప్పుడు వెనకవైపు తాలిబన్ జెండాను ఉపయోగించారు. మరోసారి దుబాయ్ విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్త్రీ, ముత్తా భేటీ అయ్యారు. అప్పుడు ఎవరి జెండా పెట్టకుండా చర్చలు జరిపారు. కానీ ఈసారి వేదిక భారత్ కావడంతో జెండా ఇక్కడి అధికారులకు దౌత్యపరమైన సవాల్‌గా మారింది. ఇప్పుడు అఫ్గాన్‌కు చెందిన పాత, కొత్త జెండాలలో దేనినైనా ఉపయోగిస్తారా? లేక అసలు జెండాలు లేకుండానే సమావేశాలు నిర్వహిస్తారా.? అన్నది తెలియాల్సి ఉంది. ఇదిలావుంటే.. భారత్, అఫ్గానిస్థాన్ మధ్య సుదీర్ఘకాల స్నేహబంధం ఉంది. అయితే 2021లో తాలిబన్ల ఆక్రమణ తర్వాత కాబూల్లో భారత్ తన ఎంబసీని మూసివేసింది. అయితే వైద్య, మానవతాసహాయం, వాణిజ్యం కోసం ఏడాది తర్వాత ఒక చిన్నపాటి దౌత్యమిషన్‌ను తెరిచింది. అక్కడి ప్రభుత్వాన్ని గుర్తించకపోయినా, అఫ్గాన్లో అధికారంలో ఉన్నవారితో దౌత్య సంబంధాల పునరుద్ధరణకు పలు చర్యలు తీసుకుంటోంది. అలాగే అఫ్గాన్ గడ్డను ఎలాంటి ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగించుకుండా చూడాలని ఐరాస వేదికగా పిలుపునిచ్చింది. ఇటీవల జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండించిన సంగతి తెలిసిందే. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు పాక్ చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్లో మాట్లాడిన సంగతి తెలిసిందే.

# ప్రాణాంతక దగ్గుమందు కంపెనీ యజమాని అరెస్టు

## కేసు విచారణకు స్వీకరించిన సుప్రీం

దగ్గు మందు తాగిన చిన్నారులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. 'కోల్డ్రిఫ్' దగ్గుమందు కారణంగా మధ్యప్రదేశ్ పలువురు పిల్లలు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి సీబీఐ విచారణ 'కోరుతూ సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. దాన్ని విచారించేందుకు తాజాగా న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటషన్‌పై తక్షణమే విచారణ జరపాల్సి ఉందని పిటీషనర్, న్యాయవాది విశాల్ తినేరి పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్జయ్ భూయాన్, జస్టిస్ కె వినోద చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం న్యాయవాది అభ్యర్ధనలను పరిగణలోకి తీసుకుంది. దీనిపై శుక్రవారం విచారణ జరిపేందుకు అంగీకరించింది.

***కోఫ్ యజమాని అరెస్టు***

ఈ దగ్గు మందు వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ శ్రేసన్ ఫార్మా యూనిట్ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. ఫార్మా యజమాని రంగనాథన్‌ను బుధవారం అర్ధరాత్రి చెన్నైలో అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఆనంతరం కాంచీపురంలోని అతని ఫ్యాక్టరీకి తీసుకెళ్లి విచారించారు. ఈ కేసుకు



సంబంధించి మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ మధ్యప్రదేశ్‌తో పాటు ఒడిశా, పుదుచ్చేరిలకు కూడా సరఫరా చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

# బిహార్‌లో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం

## - ఆర్జేడీ ఎన్నికల హామీ



బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైన నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల నేతలు హామీల వర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలో తాము (ఇండియా కూటమి) అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని అర్జేడీ నేత తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. పట్నాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 20 రోజుల్లోపే ఇందుకు సంబంధించి ప్రతిపాదిత చట్టాన్ని తీసుకువస్తామని అన్నారు.

"20 ఏళ్లలో రాష్ట్ర యువతకు ఎన్డీయే ఉద్యోగాలు కల్పించలేకపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే చట్టాన్ని తీసుకువస్తాం. 20 నెలల్లోనే దీన్ని అమలు చేసేలా చర్యలు తీసుకుంటాం.. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ప్రభుత్వ ఉద్యోగాలపై హామీ ఇచ్చాను. నేను అధికారంలో ఉన్న ఆ కొద్ది కాలంలోనే ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించా. నాకు ఐదేళ్ల సమయం ఉంటే ఎన్ని ఉద్యోగాలు ఇస్తానో మీరే ఊహించుకోవచ్చు" అని బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను కాపీక్యాట్ అంటూ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం కొన్ని నెలలుగా చేపడుతున్న కార్యక్రమాలు గత ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలను పోలిఉన్నాయని ఆరోపించారు.

# ఏఐను దుర్వినియోగం చేయొద్దు

## - బిహార్ రాజకీయ పక్షాలకు ఈసీ హెచ్చరిక




బిహార్ శాసనసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈసీ రాజకీయ పార్టీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నేపథ్యంలో డీప్ పేర్లను సృష్టించడానికి, తప్పుడు సమాచారం వ్యాప్తి చేసేందుకు కృత్రిమ మేధను దుర్వినియోగం చేయొద్దని హెచ్చరించింది. ఈ మేరకు గురువారం ఈసీ ఓ ప్రకటనను జారీ చేసింది. పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ సోషల్ మీడియా వేదికలో పంచుకునే విషయాలు ఏఐ జనరేటెడ్ లేదా కల్పితమైనవి. అయితే ఆ విషయాన్ని కచ్చితంగా స్పష్టంచేయాలని పేర్కొంది. పార్టీలు, స్టార్ క్యాంపెయినర్లు. అభ్యర్థులు ప్రముఖంగా ఈ విషయాన్ని గుర్తించాలని తెలిపింది. ఎన్నికల ప్రక్రియపై ప్రభావం పడకుండా ఉండేందుకు సామాజిక మాధ్యమాల్లోని పోస్టులపై నిఘా ఉంటుందని హెచ్చరించింది. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను నిలబెట్టుకోవాల్సిన అవసరం అన్ని పార్టీలకు ఉందని ఈ సందర్భంగా నొక్కి చెప్పింది. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో కూడా ఈసీ ఇలాంటి ఆదేశాలే జారీ చేసింది. ఇక, బీహార్లో నవంబరు 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# శ్రామిక మహిళలకు నెలసరి సెలవు

## కర్ణాటక క్యాబినెట్‌లో కీలక నిర్ణయం



మహిళా ఉద్యోగుల విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నెలకు ఒక రోజు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగినులతో పాటు వస్త్రపరిశ్రమ, బహుళజాతి సంస్థలు, ఐటీ కంపెనీలు, ఇతర ప్రైవేటు పరిశ్రమల్లో పనిచేసే వారికి ఈ సెలవు వర్తించనుందని ప్రభుత్వం వెల్లడించింది. "శ్రామిక మహిళల ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. నెలసరి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు మహిళలకు మానసిక, శారీరక సౌకర్యం అందించాలన్నదే మా ఉద్దేశం. ఈ నిర్ణయం ఉద్యోగినులకు ఎంతగానో ఉపకరించనుంది. ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు విజయవంతంగా అమలు చేస్తున్నాయి. అందుకే ఇక్కడా ఆ సెలవును ఇవ్వాలనుకున్నాం" అని క్యాబినెట్ సమావేశం అనంతరం న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని మహిళా హక్కుల కార్యకర్త బృందా అడిగే స్వాగతించారు. మహిళల భాగస్వామ్యాన్ని పెంచడానికి ఇలాంటి నిర్ణయాలు దోహదం చేస్తాయని హర్షం వ్యక్తం చేశారు. అయితే అసంఘటిత రంగంలో సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని గుర్తువేశారు. ఇప్పటికే బిహార్, ఒడిశా, కేరళ, సిక్కిం రాష్ట్రాలు ఈ నెలసరి సెలవును అమలు చేస్తున్నాయి. అలాగే జొమాటో, స్విగ్గీ, ఎల్ అండ్ టీ, గోజూప్ వంటి సంస్థలు వేతనంతో కూడిన ఈ సెలవును ఇస్తున్నాయి.

# శాంతి పరిరక్షకుల కుదింపు

**- ఐక్యరాజ్య సమితిపై ట్రంప్ నిర్ణయ ప్రభావం**



రెండోసారి అధికారం చేపట్టిన అనంతరం ట్రంప్ పలు సంస్థలకు ఇచ్చే నిధుల్లో కోత విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ట్రంప్ నిర్ణయం తాజాగా ఐక్యరాజ్యసమితిపైనా పడింది. పలు సంక్షోభ ప్రాంతాల్లో ఉన్న తమ శాంతి పరిరక్షకులను కుదించి తిరిగి వెనక్కి రప్పించాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఓ ప్రైవేటు సమావేశంలో చర్చ అనంతరం ఐరాస సీనియర్ అధికారి ఒకరు విలేకరులతో ఈ విషయాన్ని వెల్లడించారు. యూఎన్‌కు పెద్దమొత్తంలో నిధులు అందించే దేశం అమెరికా. అయితే, ట్రంప్ అమెరికా ఫస్ట్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాంతి పరిరక్షక దళాలనుంచి 25 శాతం తగ్గించాలని నిర్ణయించుకున్నట్టు ఆయన తెలిపారు. తొమ్మిది మిషన్లలో భాగంగా 50వేలకంటే ఎక్కువమంది శాంతి పరిరక్షకులను ఐరాస మోహరించింది. తాజా కోతల నేపథ్యంలో 13నుంచి 14వేల మంది సైనిక, పోలీసు సిబ్బందిని వెనక్కి రప్పించనుంది. సోమాలియాలోని యూఎన్ సహాయ కార్యాలయంపైనా దీని ప్రభావం పడనుంది. వచ్చే ఏడాది శాంతి పరిరక్షణ దళానికి అందించే 5.4 బిలియన్ డాలర్ల బడ్జెట్‌లో కూడా 15శాతం తగ్గించాలని యూఎన్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. కాంగో, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణ సూడాన్, లెబనాన్, సైప్రస్, కొసావోవంటి దేశాల్లో యూఎన్ శాంతి పరిరక్షక కార్యకలాపాలు సాగుతున్నాయి. యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్, అమెరికా రాయబారి మైక్వాల్ట్జ్ సహా మరికొంతమందితో ఇటీవల జరిగిన సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. శాంతి పరిరక్షక ప్రయత్నాలకు 680 మిలియన్ డాలర్లు యూఎన్‌కు ఇచ్చేందుకు అమెరికా అంగీకరించింది. గతంలో వాషింగ్టన్ అందించిన దానికంటే ఇది చాలా తక్కువని యూఎన్ అధికారి తెలిపారు.

# జైషే.. కొత్త పన్నాగం!

**- మహిళా బ్రిగేడ్ ఏర్పాటులో మసూద్ అజార్**

**- 'జమాత్ ఉల్ మామినాత్' పేరిట కొత్త సంస్థ**



పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్‌తో జైషే మహ్మద్ ఉగ్రమూకా కకావికలమైన సంగతి తెలిసిందే. ఈ ఊహించని దెబ్బనుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తోన్న మసూద్ అజార్ మూకా కొత్త పన్నాగాలు పన్నుతున్నట్టు తెలుస్తోంది. తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలిసారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసినట్టు సమాచారం. ఈ మేరకు నిఘావర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'జమాత్ ఉల్ మామినాత్' పేరుతో ఈ స్పెషల్ బ్రిగేడ్‌ను జైషే ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే బహావల్పూర్‌లోని జైషే కేంద్రంలో నియామకాలు ప్రారంభించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ కొత్త యూనిట్‌కు మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహించనుందట. ఆపరేషన్ సిందూర్ సమయంలో బహావల్పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో జైషే కేంద్రం దారుణంగా ధ్వంసమవడమే కాదు.. మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10మంది మృతి చెందారు. ఈ విషయాన్ని ఇటీవల జైషే కమాండర్ కూడా ధ్రువీకరించాడు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. ఇక, ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలను సభ్యులుగా తీసుకుంటున్నట్టు సమాచారం. వీరితోపాటు బహావల్పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్‌వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీనవర్గాలకు చెందిన మహిళలను నియమించుకోనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఐసిస్, బోకో హరామ్, హమాస్‌వంటి ఉగ్రమూకాలు మహిళలను నియమించుకొని వారిని ఆత్మాహుతి దాడులకు ఉపయోగించుకున్న ఘటనలున్నాయి. ఇప్పుడు జైషే కూడా ఆ పంథానే అనుసరించేందుకు సిద్ధమైనట్టు సమాచారం. ఈ కొత్త మహిళా బ్రిగేడ్ భారత్‌లో తన నెట్వర్క్ ఏర్పాటు చేసే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించినట్టు సదరు మీడియా కథనాలు పేర్కొన్నాయి. సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌తో జమ్మూకశ్మీర్, యూపీవంటి ప్రాంతాల్లో మహిళలను ఈ బ్రిగేడ్‌లో చేరేలా ఆకర్షించే ప్రమాదముందని నిఘా వర్గాలు హెచ్చరించాయట. దీంతో భారత అధికారులు అప్రమత్తమైనట్టు సమాచారం.

# ట్రంప్ వర్సెస్ పోప్!

**- వలసదారులకు లియో మద్దతు**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. వలసదారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలో వలసలకు మద్దతుగా పోప్ లియో గళం విప్పారు. ఈ సందర్భంగా వలసదారులకు అమెరికా బిషప్‌లు మద్దతుగా ఉండాలని పిలుపునిచ్చారు. బుధవారం లియో వాటికన్‌ను సందర్శించారు. ఈసంద ర్భంగా అమెరికన్ బిషప్‌లతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వలసదారులనుంచి వచ్చిన వందలాది లేఖలు, పలు వీడియోలను పోప్ చూశారని ఎల్ పాసో బిషప్ మార్క్ సీట్జ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వలసదారులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తున్న కేథలిక్ నాయకులకు లియో మద్దతు తెలిపారన్నారు. అమెరికాలోని కేథలిక్ నాయకులు ట్రంప్ అణచివేతలను ఖండించారు. ఇది కుటుంబాలను విభజించి, భయాలను రేకెత్తిస్తుందన్నారు. ఇలా కఠినంగా వ్యవహరించడంవల్ల వారి జీవితాలపై దీర్ఘకాలిక ప్రభావాలు చూపుతాయని సీట్జ్ తెలిపారు. లియో సొంత నగరం షికాగో, ఇటీవల ఇక్కడి వలసదారులపై ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విరుచుకుపడుతున్నారు. ఈక్రమంలో వలసదారులకు మద్దతు పలకాలని లియో పిలుపునివ్వడం గమనార్హం.

**హంగేరియన్ రచయితకు**

# సాహిత్య నోబెల్



సాహిత్యంలో విశేష కృషి చేసినందుకు హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నా హొర్కైకు ప్రతిష్ఠాత్మక నోబెల్ 2025 వరించింది. గతేడాది దక్షిణ కొరియా రచయిత్రి హన్ కాంగ్‌కు ఈ బహుమతి లభించిన విషయం తెలిసిందే. ఇక 1901నుంచి 2024 వరకు 117సార్లు సాహిత్యంలో నోబెల్ ప్రకటించగా.. ఇప్పటివరకు 18మంది మహిళలు ఈ పురస్కారం అందుకున్నారు. మరోవైపు సోమవారం (అక్టోబర్ 6న) వైద్యరంగంలో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన అక్టోబర్ 13 వరకు కొనసాగనుంది. మంగళవారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయనశాస్త్రంలో, నేడు సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లు వెల్లడించారు. శుక్రవారం శాంతి బహుమతి, అక్టోబర్ 13న అర్థశాస్త్రంలో ఈ పురస్కారం అందుకోనున్న వారి పేర్లను ప్రకటిస్తారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి డిసెంబర్ 10న గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

# అమెరికా దౌత్యవేత్తపై వేటు

**చైనా మహిళతో రొమాన్సే కారణం..**



చైనా మహిళతో నడిపిన ప్రేమ వ్యవహారాన్ని దాచిపెట్టిన కారణంగా అమెరికా దౌత్యవేత్తపై వేటుపడింది. ఆ మహిళపై గూఢచర్యం ఆరోపణల నేపథ్యంలో ఇది జరిగింది. ఈ విషయాన్ని యూఎస్ విదేశాంగశాఖ ప్రతినిధి టామీ పిగోట్ ఓ ప్రకటనలో వెల్లడించారు.

చైనీయులతో ఇలాంటి సంబంధాలు పెట్టుకోవడంపై యూఎస్ గతంలోనే నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దీన్ని ఉల్లంఘించిన కారణంగా దౌత్యవేత్త తొలగింపు జరిగినట్టు తెలుస్తోంది. పిగోట్ ప్రకటన ప్రకారం.. విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో సమీక్షించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న చైనా మహిళతో దౌత్యవేత్త ప్రేమ వ్యవహారం నడిపి, ఆ విషయం దాచిపెట్టారని నిర్ధరణ అయ్యిందన్నారు. అందుకే ఆయనపై చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు.

ఈసందర్భంగా కార్యదర్శి రూబియో నాయకత్వంలో తమ దేశ జాతీయభద్రతను దెబ్బతీసే ఏ ఉద్యోగినీ వదిలిపెట్టబోమన్నారు. అయితే, ఆ దౌత్యవేత్త పేరును అధికారులు బయటపెట్టకపోవడం గమనార్హం.

అమెరికా– చైనాలు ఒకరి రహస్యాలు మరొకరికి చేరకుండా అప్రమత్తత పాటిస్తుంటాయి.

అందులోభాగంగా ప్రభుత్వం తరపున చైనాలో పనిచేస్తోన్న సిబ్బందికి అమెరికా గతంలోనే కీలక హెచ్చరికలు చేసింది. ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు, సెక్యూరిటీ క్లియరెన్స్ కలిగిన కాంట్రాక్టర్లు చైనీయులతో శారీరక సంబంధాలు పెట్టుకోవద్దని స్పష్టంచేసింది.

గతంలో మాస్కోలో నావికాదళ ఉద్యోగి.. సోవియట్ గూఢచారి ప్రలోభానికి గురయ్యారు. దాంతో అప్పటి సోవియట్ కూటమి, చైనాలోవున్న సిబ్బంది స్థానికులతో స్నేహం చేయడం, డేటింగ్ చేయడం లేక లైంగిక సంబంధం పెట్టుకోకుండా 1987లో యూఎస్ ప్రభుత్వం నిషేధించింది.

## మహిళల వన్డే ప్రపంచ కప్‌లో

# భారత్‌కు తొలి ఓటమి

**- మూడు వికెట్లతో గెలిచిన సౌతాఫ్రికా**

**- రిచా ఘోష్ మెరుపులు వృథా**

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో భారల్‌కు తొలి ఓటమి ఎదురయింది. విశాఖపట్నంలో గురువారం సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత మహిళల జట్టు పరాజయం పాలయింది. భారత్ విధించిన 252 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా 48.5 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో నాడిన్ డిక్లర్క్ (84లి), కెప్టెన్ వొల్వార్ట్ (70), కో ట్రైయాన్ (49) రాణించారు. భారత బౌలర్లలో క్రాంతి 2, స్నేహ్ రాణా 2, అమన్ జ్యోత్, చరణి, దీప్తి ఒక్కో వికెట్ పడగొట్టారు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా 49.5 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు ప్రతీకా రావల్ (37), స్మృతి మంధాన (23) శుభారంభం అందించినా తర్వాత వచ్చిన బ్యాటర్లు నిరాశపర్చారు. ఎనిమిదో స్థానంలో వచ్చిన రిచా ఘోష్ (94: 77 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్ లు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకుంది. స్నేహ్ రాణా (33) పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్ (9), దీప్తి శర్మ (4), జెమీమా రోడ్రిగ్స్ (0) విఫలమయ్యారు.

### 19 పరుగులు.. 6 వికెట్లు

ఓపెనర్లు మంధాన, ప్రతీకా తొలి వికెట్‌కు 55 పరుగులు జోడించారు. మందానను ఎంలబా ఔట్ చేసిన తరువాత ప్రతీకా, హర్లీన్ డియోల్ (13) నిలకడగా ఆడటంతో 83/1తో ఉన్న భారత్ అనూహ్యంగా వికెట్లు కోల్పోయి 102/6తో నిలిచి ఇబ్బందుల్లో పడింది. ఎలంబా బౌలింగ్లో హర్లీన్ క్లీన్ బౌల్డ్ కాగా.. రావల్‌ను సెఖుఖునే ఔట్ చేసింది. దక్షిణాఫ్రికా స్పిన్నర్ క్లో ట్రైయాన్ స్వల్ప వ్యవధిలో జెమీమా, హర్మన్ ప్రీత్ ను పెవిలియన్‌కు పంపించింది. దీప్తి శర్మ కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయింది. మారిజేన్ కాప్ బౌలింగ్లో సినాలో జాఫ్తాకు క్యాచ్ ఇచ్చింది. దీంతో భారత్ 19 పరుగుల వ్యవధిలో ఆరు వికెట్లు కోల్పోయినట్లయింది.

### మెరిసిన రిచా ఘోష్

పాక్ తో జరిగిన పోరులో మెరిసిన రిచా ఘోష్.. ఈ మ్యాచ్‌లోనూ కీలక పరుగులు రాబట్టింది. అమన్ జ్యోత్ కౌర్ (13: 44 బంతుల్లో) సహకారంతో ఇన్నింగ్సును ముందుకు నడిపించింది. ఈ జోడీ ఏడో వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యం (84 బంతుల్లో) నెలకొల్పింది. అమన్ జ్యోత్ ఔటైనా తర్వాత స్నేహ్ రాణాతో కలిసి రిచా బ్యాటింగ్ కొనసాగించింది. 53 బంతుల్లో అర్ధ శతకం అందుకున్న రిచా.. తర్వాత చెలరేగింది. ఆయబొంగా వేసిన 47 ఓవర్లో వరుసగా 4, 4, 6 బాదేసింది. రాణా కూడా జోరు పెంచడంతో స్కోరు బోర్డు చకచకా పరుగులు పెట్టింది. మారిజేన్ వేసిన 49 ఓవర్లో స్నేహ్ రాణా ఔటైంది. ఆఖరి ఓవర్ ప్రారంభానికి ముందు 84 పరుగులతో ఉన్న రిచా.. మొదటి బంతికి రెండు రన్స్ చేసింది. తర్వాత వరుసగా రెండు ఫోర్లు బాదడంతో సెంచరీ చేసేలా కనిపించింది. కానీ, నాలుగో బంతికి భారీ షాట్ ఆడి లాంగాన్లో ట్రైయానుకు చిక్కింది. శ్రీ చరణి (0) ఆఖరి వికెట్‌గా వెనుదిరిగింది.




### మంధానా రికార్డ్

ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ స్మృతి మంధాన (23) తక్కువ స్కోరుకే వెనుదిరిగినా మంధాన ఓ రికార్డును నమోదు చేసింది. మహిళల వన్డే క్రికెట్లో ఒకే క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక పరుగులు (982 రన్స్, 17 ఇన్నింగ్స్ ) చేసిన బ్యాటర్‌గా నిలిచింది. 1997లో ఆసీస్ క్రికెటర్ బెలిండా 14 ఇన్నింగ్స్‌ల్లో 970 పరుగులు చేసింది. తాజాగా బెలిండాను స్మృతి అధిగమించింది. ఈ మ్యాచ్లో మంధాన మరో 18 పరుగులు చేస్తే ఒకే ఏడాదిలో 1000 రన్స్ చేసిన ఏకైక మహిళా క్రికెటర్‌గా నిలిచేది.

## ఆసియా క్రికెట్ చరిత్రలో రషీద్‌ఖాన్ రికార్డు




అఫ్గానిస్థాన్ స్టార్ బౌలర్ రషీద్ ఖాన్ అద్భుతమైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆసియా క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకూ ఎవరూ నమోదుచేయని ఓ ఘనతను రషీద్ సాధించాడు. వన్డేల్లో 200 పైచిలుకు, టీ20ల్లో 150కు పైగా వికెట్లు తీసిన ఏకైక బౌలర్‌గా రషీద్ ఖాన్ నిలిచాడు.

తాజాగా బంగ్లాదేశ్‌తో అఫ్గానిస్థాన్ వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి వన్డేలో అఫ్గాన్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో రషీద్ ఖాన్ మూడు వికెట్లు తీశాడు. దీంతో వన్డే ఫార్మాట్లో 200కు పైగా వికెట్లు తీసిన తొలి అఫ్గాన్ బౌలర్‌గా నిలిచాడు. కేవలం 115 మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. అతడి తర్వాత మహ్మద్ నబీ (174 మ్యాచుల్లో 176 వికెట్లు) ఉన్నాడు. రషీద్‌ఖాన్ ఇటు ఐపీఎల్‌లోనూ 150కి పైగా వికెట్లు పడగొట్టడం గమనార్హం. అంతర్జాతీయ టీ20ల్లో 179 వికెట్లు, ఐపీఎల్‌లో 158 వికెట్లు తీశాడు.

### బంగ్లాపై విజయం..

అబుదాబీ వేదికగా అఫ్గానిస్థాన్- బంగ్లాదేశ్ జట్ల మధ్య జరిగిన తొలి వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లా 48.5 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్ (60), తౌహిద్ హృదోయ్ (56) హాఫ్ సెంచరీలు చేశారు. రషీద్ 3, అజ్మతుల్లా 3, ఘజన్‌ఫర్ 2, ఖరోటె 1 వికెట్ తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఓపెనర్ రహ్మతుల్లా గుర్బాజ్ (50), రహ్మత్ షా (50) అర్ధశతకాలతోపాటు అజ్మతుల్లా ఒమర్జాయ్ (40), హష్మతుల్లా షాహిది (33లి) రాణించారు. దీంతో 47.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయిన అఫ్గాన్ 226 పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌లో అఫ్గాన్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## రోహిత్‌లా ప్రశాంతంగా ఉంటా..



టీమిండియా స్టార్ ప్లేయర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై యంగ్ ప్లేయర్, వన్డే కొత్త కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత క్రికెట్ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో రోహిత్ శర్మ ఫ్రెండ్లీ వాతావరణం సృష్టించాడని.. తానూ అదే కొనసాగిస్తానని శుభ్‌మన్ గిల్ చెప్పాడు. శుక్రవారం వెస్టిండీస్‌తో రెండో టెస్టు నేపథ్యంలో గిల్ గురువారం జరిగిన మీడియా సమావేశంలో గిల్ మాట్లాడుతూ..రోహిత్ శర్మ చాలా ప్రశాంతంగా ఉంటాడు. అతడు కెప్టెన్‌గా ఉంటూ జట్టులో నెలకొల్పిన స్నేహపూరిత వాతావరణాన్ని కెప్టెన్‌గా తానూ కొనసాగిస్తానన్నాడు. రోహిత్, విరాట్ ప్రస్తుతం వన్డేల్లోనే కొనసాగుతున్నారు. వారిద్దరి భవితవ్యంపై ఊహాగానాలు వస్తున్నాయి. చాలామంది బయట నుంచి అనేక రకాల కామెంట్స్ చేస్తున్నారు. అయితే వీరిద్దరూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన క్రికెటర్లు. వీరు అనేక మ్యాచుల్లో భారత్‌ను గెలిపించారు. జట్టుకు వారు చాలా అవసరం. వచ్చే వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా వారి సన్నద్ధత జరుగుతోందని గిల్ వెల్లడించాడు.

ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని గిల్ తెలిపాడు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేమని, తాను కూడా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నామని వ్యాఖ్యానించాడు. అయితే, తానెప్పుడూ వర్తమానంలో ఉండేందుకే ఇష్టపడతానని, అలాగే గతంలో ఏం సాధించాననేది అప్రస్తుతమని అన్నాడు. ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే లక్ష్యంతోనే ముందుకుసాగుతామని, రాబోయే కొన్ని నెలలు తమకు చాలా ముఖ్యమని గిల్ తెలిపాడు. కాగా అక్టోబర్ 19నుంచి ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ మొదలవనుంది.

## ఇదేమి పిటిషన్.. మీకు, మాకు సమయం వృథా!

భారత క్రికెట్ బోర్డుకు చెందిన జట్టును 'టీమ్ ఇండియా' అని ప్రసార భారతి సంబోధించడం సబబు కాదంటూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టేసింది. అంతేకాకుండా పిటిషనర్‌ను ఘాటుగా మందలించింది. ఇదంతా మీకు, మాకు సమయం వృథా అని పిటిషనర్‌తో వ్యాఖ్యానించింది. ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావుతో కూడిన డివిజన్ బెంచ్ ఈ మేరకు పిటిషన్‌ను తిరస్కరించింది.




బీసీసీఐ ప్రైవేటు సంస్థ అని.. భారత ప్రభుత్వంతో దానికి సంబంధం లేదని న్యాయవాది రీపక్ కన్సాల్ అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. భారత జాతీయ క్రికెట్ జట్టు అని బీసీసీఐ సంబోధించడం వల్ల తప్పుడు ప్రభావం పడుతుందని అందులో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రసార భారతి, రేడియో వంటి వాటిల్లోనూ బీసీసీఐ టీమును 'భారత జట్టు'గా పిలవడం సరైంది కాదని పిటిషనర్ పేర్కొన్నారు. దీనివల్ల ప్రైవేటు సంస్థకు ఆర్థికపరమైన లబ్ధి చేకూరుతోందని అందులో తెలిపారు. అయితే, ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రపంచవ్యాప్తంగా క్రీడలకు సంబంధించి పద్ధతి ఎలా ఉందో మీకు తెలుసా? అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ రూల్స్‌పై మీకు అవగాహన ఉందా? ఆ కమిటీలపై కేంద్రం లేదా రాష్ట్రాల జోక్యం ఉండకూడదనేది వారి పాలసీ. కానీ, మీరు (పిటిషనర్) మాత్రం ప్రభుత్వ అధికారులు ఎంపిక చేసిన జట్టే భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించాలని అంటున్నారు. అయితే, ఒలింపిక్ కమిటీ పాలసీపై మీకు అవగాహన ఉందా? గతంలో ఎప్పుడైనా క్రీడా సమాఖ్యల్లో ప్రభుత్వం కలుగజేసుకున్న సందర్భాలు ఉన్నాయా అని హైకోర్టు ఘాటుగా ప్రశ్నించింది. పిటిషన్‌ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది.

## రింకూ సింగ్‌కు అండర్ వరల్డ్ బెదిరింపులు



టీమిండియా యువ క్రికెటర్, టీ20ల్లో మ్యాచ్ ఫినిషర్‌గా పేరు తెచ్చుకున్న రింకూ సింగ్‌కు అండర్ వరల్డ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. ఈ విషయాన్ని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు వెల్లడించినట్లు ఓ ప్రముఖ వార్త సంస్థ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ మధ్యలో రింకూకు దావూద్ గ్యాంగ్ నుంచి మూడు బెదిరింపు కాల్స్ వచ్చాయి. గ్యాంగ్ సభ్యులు రింకూ ప్రమోషన్ టీమును రూ.5 కోట్లు డిమాండ్ చేశారు. ఈ కేసుకు సంబంధించి మొహమ్మద్ దిల్షద్, మొహమ్మద్ నవీద్ అనే ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని ఓ కరీబియన్ దీవి పోలీసులు అరెస్ట్ చేసి, ఆగస్ట్ 1న ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో వారు రింకూ సింగ్‌ను బెదిరించినట్లు ఒప్పుకున్నారు. రింకూ కేసుకు సంబంధించి పోలీసుల అదుపులో ఉన్న ఇద్దరు, ఇటీవల ముంబైలో హత్యకు గురైన ఎన్సీపీ నేత బాబా సిద్ధికీ కుమారుడు జీషన్ సిద్ధికీని రూ.10 కోట్ల రూపాయల కోసం బెదిరించిన కేసులో కూడా నిందితులు కావడం గమనార్హం.

## హర్మన్ అరుదైన ఘనత

భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించింది. మహిళల క్రికెట్లో అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రెండో ప్లేయర్‌గా హర్మన్ రికార్డు సృష్టించింది. హర్మన్ ఇప్పటివరకు మూడు ఫార్మాట్లో కలిపి 343 మ్యాచ్లు ఆడింది. ఐసీసీ మహిళల ప్రపంచకప్‌లో వైజాగ్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో హర్మన్ ఈ ఫీట్ సాధించింది. ఈ అరుదైన ఘనత సాధించిన జాబితాలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ సుజీ బేట్స్(350) అగ్రస్థానంలో ఉంది.బేట్స్ ఇటీవలే తన 350మ్యాచ్‌ను ఆడింది. కాగా 2009లో భారత తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన హర్మన్.. ప్లేయర్‌గా, కెప్టెన్‌గా విశేషంగా రాణిస్తోంది. ఇప్పటివరకు 155వన్డేలు, 182 టీ20లు, 6 టెస్టుల్లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించింది. మిథాలీ రాజ్ రిటైర్మెంట్ తర్వాత 2022 నుంచి భారత మహిళల జట్టు ఫుల్ టైమ్ కెప్టెన్‌గా హర్మన్ కొనసాగు తోంది. 100కి పైగా టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన తొలి భారత మహిళా క్రికెటర్ కూడా హర్మన్ ప్రీత్ కావడం విశేషం. అదేవిధంగా టీ20ల్లో 3000కి పైగా పరుగులు చేసిన ఏకైక భారత మహిళా క్రికెటర్‌గా కూడా హర్మన్ రికార్డు సాధించింది. వన్డేల్లో ఏడు సెంచరీలు, ఓ టీ20 సెంచరీ ఆమె పేరిట ఉంది.

# కష్టం లేకుండా రాణింపు కష్టం



సినీ నేపథ్యం ఉన్న కుటుంబంనుంచి వచ్చినా తనకంటూ ప్రత్యేక, వ్యక్తిగత గుర్తింపు తెచ్చుకోకపోతే సినిమా ఇండస్ట్రీలో విజయం సాధించడం కుదిరే పనికాదని బాలీవుడ్ నటుడు రణబీర్ కపూర్ అన్నారు. కపూర్ ఫ్యామిలీనుంచి నాలుగోతరం నటుడిగా రణబీర్ ప్రేక్షకులకు పరిచయమైనా తనదైన నటనతో మెప్పిస్తూ వచ్చారు. తాజాగా ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. “నేను సినీ వారసత్వానికి చెందిన వాడినే. అవకాశాలను చాలా సులభంగానే పొందాను. కానీ, నేనెప్పుడూ కష్టపడుతూనే ఉన్నాను. ఎందుకంటే, ఇలా సినీ నేపథ్యమున్న కుటుంబం నుంచి వచ్చినప్పుడు ఓ వ్యక్తిత్వం లేకపోతే, ఒక గుర్తింపు తెచ్చుకోకపోతే, నేను ఇండస్ట్రీలో విజయం సాధించి ఉండేవాడిని కాదు. నా కుటుంబం సాధించిన ఎన్నో విజయాలను మీరు కూడా ఆనందంగా జరుపుకొని ఉంటారు. కానీ, అదే సమయంలో అపజయాలను చూశాం. విజయాలనుంచి ఎంత నేర్చుకుంటామో, ఓటముల నుంచి అంతే నేర్చుకోవాలి” అన్నారు. “నేను కపూర్ ఫ్యామిలీలో పుట్టినా, నాకు అది ఒక సాధారణ కుటుంబంలానే అనిపిస్తుంది. ఇంట్లో సినిమాకు సంబంధించి కుటుంబ సభ్యుల మధ్య చాలా చర్చలు జరిగేవి. ఒక సన్నివేశం, ఒక పాట ఇలా చాలా విషయాలను చర్చించేవారు. ‘ఫిల్మ్ మేకింగ్ పెళ్లిలాంటిది. నటీనటులందరూ కలిసి పాల్గొనేది. అది ఒక నమ్మకం, ప్రజల్లో విశ్వాసాన్ని కల్పించడం’ అని ముత్తాత పృథ్వీరాజ్ కపూర్ చెప్పేవారని మా ఇంట్లో వాళ్లు చెబుతుంటారు. మీరు ఏది చేసినా, తర్వాతి తరాల్లో స్ఫూర్తినింపాలి. అంతకుమించిన గొప్ప పని మరొకటి లేదు” అని రణ్‌బీర్ కపూర్ అన్నారు. దర్శకుడి ఆలోచనలు, అభిరుచుల మేరకు తన నటన ఉంటుందన్నారు. సంజయ్ లీలా భన్సాలీ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసినప్పుడు ఎన్నో విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు.

## ‘తెలుసుకదా..’ ట్రైలర్ రెడీ



సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా తెరకెక్కుతున్న రొమాంటిక్ డ్రామా ‘తెలుసు కదా’. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. రాశీ ఖన్నా,శ్రీనిధి శెట్టి కథానాయికలు. నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టిజి విశ్వప్రసాద్, టిజి కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇద్దరిని ప్రేమించిన ఓ యువకుడి కథతో ఈ చిత్రం రూపొందుతున్నట్టు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవు తోంది. ఈ క్రమంలో అక్టోబరు 12న ‘తెలుసు కదా’ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం ప్రకటించింది.

## ట్రైలర్‌తో ఆకట్టుకున్న డ్యూడ్



రీసెంట్‌గా కోలీవుడ్ సినిమా దగ్గర తన సత్తా చాటి తెలుగులోనూ మంచి మార్కెట్‌ని అందుకున్న యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ప్రదీప్ రంగనాథన్. ముఖ్యంగా యూత్‌కి కనెక్టయ్యే సబ్జెక్టులతో వస్తున్న తాను ఇప్పుడు మరోసారి అలాంటి సినిమాతో రాబోతున్నాడు. ఆ చిత్రమే “డ్యూడ్”. దర్శకుడు కీర్తీశ్వరన్ తెరకెక్కించిన సినిమా దీపావళి కానుకగా రాబోతుండగా.. దీని తాలూకా ట్రైలర్‌ని తాజాగా మేకర్స్ రిలీజ్ చేశారు. మరి ఈ ట్రైలర్ చూసాక మరోసారి టాలీవుడ్ కోలీవుడ్ యువతకి ఓ సాలిడ్ ఎంటర్టైనర్‌ని అందించేలా ఉన్నాడని చెప్పొచ్చు. ఈ యువ బక్కపల్చని పర్సనాలిటీని వాడుకొని ఎలాంటి మ్యాజిక్ చేయొచ్చో ఇది వరకు కొందరు దర్శకులు చూపించారు.

ఇక ఇప్పుడు కీర్తీశ్వరన్ వంతు వచ్చింది అని చెప్పాలి. ప్రదీప్‌కి డిజైన్ చేసిన స్టైలిష్ మ్యానరిజంలు కానీ.. యాక్షన్ పార్ట్‌గాని ఈ ట్రైలర్‌లో సూపర్బ్‌గా కనిపిస్తున్నాయి. ఓ పక్క ఎంటర్టైన్మెంట్, ఇంకోపక్క యాక్షన్, మరోపక్క లవ్ అండ్ రొమాంటిక్ ట్రాక్‌లు సాలిడ్‌గా కనిపిస్తున్నాయి. మమిత బైజుతో కానీ నేహాశెట్టితో సెపరేట్ ట్రాక్‌లు ఇంప్రెసివ్‌గా కనిపిస్తుండగా.. కమెడియన్ సత్య, శరత్‌కుమార్ ఇలా చాలామంది నటులనుంచి ఎంటర్టైన్మెంట్ దొరికేలా కనిపిస్తుంది. ఓవరాల్‌గా దీపావళికి డ్యూడ్ బాగానే క్లిక్కయ్యేలా కనిపిస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం సమకూర్చగా.. మైత్రి మూవీ మేకర్స్ ప్రాజెక్టు నిర్మిస్తోంది.

## ఫస్ట్ సింగిల్‌కు పెద్ది సన్నద్ధం



రామ్‌చరణ్, జాన్వీకపూర్ లీడ్‌రోల్స్‌లో దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న చిత్రం “పెద్ది”. రంగస్థలం తర్వాత చరణ్‌నుంచి రాబోతున్న విలేజ్ డ్రామా. సినిమాని ఎక్కడా తగ్గకుండా మేకర్స్ ప్లాన్ చేస్తుండగా.. లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ పాటలు, స్కోర్‌పై మంచి అంచనాలున్నాయి. సినిమా తాలూకా మ్యూజికల్ బ్లాస్ట్‌కి రంగం సిద్ధమవుతున్నట్టుగా తెలుస్తుంది. మేకర్స్ త్వరలోనే సినిమా తాలూకా ఫస్ట్ సింగిల్‌ని వదిలే సన్నాహాలు చేస్తున్నారట. అలాగే ఈ సాంగ్ రామ్‌చరణ్, జాన్వీకపూర్‌లపై ఉండొచ్చని టాక్. మరి రెహమాన్ ఈ సాలిడ్ కాంబినేషన్ కోసం ఎలాంటి ట్యూన్ అందించారో వేచి చూడాల్సిందే. క్లిక్ అయితే మాత్రం పాన్ ఇండియా లెవెల్లో జాతరే అనుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి వృద్ధి సినిమాస్ నిర్మాణం వహించగా, వచ్చే ఏడాది మార్చ్ 27న రిలీజ్‌కి తీసుకొస్తున్నారు.

## జటాధర నుంచి
## రెండో సింగిల్



సుధీర్‌బాబు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ పాన్ ఇండియా చిత్రం ‘జటాధర’. ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. సినిమాను వెంకట్ కళ్యాణ్ డైరెక్ట్ చేస్తుండగా పూర్తి మిస్టిక్ థ్రిల్లర్ చిత్రంగా రూపొందిస్తున్నారు. ఇక ఈ మూవీ పోస్టర్స్, సాంగ్ ఇప్పటికే మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. అయితే, ఇప్పుడు సినిమా నుండి మరో ట్రీట్ రెడీ చేస్తున్నారు మేకర్స్. ఈ మూవీలోని రెండో సింగిల్ సాంగ్ ‘పల్లో లట్కే’ను అక్టోబర్ 10న రిలీజ్ చేస్తున్నట్టు చిత్ర యూనిట్ వెల్లడించింది. ఇక ఈ సాంగ్‌లో సుధీర్‌బాబు, శ్రేయా శర్మ డ్యాన్స్ మూవ్స్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. సినిమాలో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా టాలీవుడ్ డెబ్యూ చేస్తోంది. ఇక ఈ సినిమాను ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింఘల్, నిఖిల్ నంద ప్రొడ్యూస్ చేస్తుండగా నవంబర్ 7న ఈ చిత్రాన్ని వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

## దాడి జరిగితే.. డ్రామా అన్నారు!

ఈ ఏడాది జనవరిలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ఓ దుండగుడి దాడిలో గాయపడిన విషయం తెలిసిందే. వారంపాటు చికిత్స అనంతరం కోలుకున్నారు. తాజాగా ఆ ఘటన గురించి ‘టూ మచ్’ టాక్ షోలో గుర్తుచేసుకున్నారు. ఆ దాడిని కూడా కొందరు నాటకమని రాశారన్నారు. ఇలాంటి సమాజంలో జీవిస్తున్నామంటూ అసహనం వ్యక్తంచేశారు. “డిశ్చార్జ్ అనంతరం ఆసుపత్రి నుంచి నేను నడుచుకుంటూ ఇంటికి వెళ్లడం పెద్ద సంచలనమైంది. ఆసుపత్రిలో రూమ్‌నుంచి బయటకు రాగానే ఎదురుగా మీడియా వాళ్లంతా నాకోసం ఎదురుచూస్తున్నారు. ఆ సమయంలో అంబులెన్స్, వీల్ చైర్లోనే బయటకు వస్తే నాకు తీవ్రంగా గాయాలయ్యాయని అందరూ ఆందోళన చెందుతారు. అలా అనుకోకూడదని నొప్పిగా ఉన్నప్పటికీ నడుచుకుంటూ వచ్చాను. బాగానే ఉన్నానని అభిమానులకు చెప్పడానికి నాకు అంతకంటే మార్గం తెలియలేదు. అందుకే నడుచుకుంటూ వచ్చి కారు ఎక్కాను. కానీ, దాన్ని కూడా కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. నాపై దాడి జరగలేదని.. అది అంతా నాటకమన్నారు. ఇలాంటి సమాజంలో మనం జీవిస్తున్నాం” అంటూ సైఫ్ అసహనం వ్యక్తంచేశారు. సైఫ్ అలీఖాన్‌పై ఈ ఏడాది జనవరి 16న గుర్తుతెలియని దుండగుడు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. దీనిపై కేసు నమోదు చేసుకున్న ముంబయి పోలీసులు బంగ్లాదేశకు చెందిన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌ను అరెస్ట్ చేసి విచారించారు. రూ. 30 వేలు కోసం అతడు సైఫ్‌పై దాడి చేసినట్టు వెల్లడించాడు.



## హ.రా.తో పూరి!

ప్రస్తుతం దక్షిణాదినుంచి ఉన్న పలు ఇంట్రెస్టింగ్ కాంబినేషన్‌లలో మాస్ అండ్ డాషింగ్ దర్శకుడు పూరి జగన్నాథ్, హీరో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతిల కాంబినేషన్ ఒకటి. ఆల్రెడీ షూటింగ్ చాలావరకు పూర్తి చేసుకుంటున్న సినిమా నుంచి మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూర్చినట్టు అనౌన్స్ చేశారు. అనిమల్‌కి అందించిన సంగీతంకి గాను ఇటీవల జాతీయ అవార్డు అందుకున్న ఈ టాలెంటెడ్ దర్శకుడు పూరి జగన్నాథ్ తాలూకా ఫ్రీక్వెన్సీ ఎలా క్యాచ్ చేస్తాడో చూడాలి. ఇంకో పక్క మాటల మాంత్రికుడు త్రివిక్రమ్, విక్టరీ వెంకటేష్ ప్రాజెక్ట్ కి కూడా ఈ యంగ్ సంగీత దర్శకుడే అనే టాక్ కూడా ఉంది. ఇక ఇంకోపక్క సెన్సేషనల్ ప్రాజెక్ట్ “స్పిరిట్” కూడా ఆల్రెడీ తన చేతిలో ఉంది. మొత్తానికి మాత్రం ఈ టాలెంటెడ్ సంగీత దర్శకుడు ఫుల్ బిజీగా ఉన్నాడని చెప్పాలి.

